*Issued on 31-1-61*

**Volume. V**

**No. 2**

**15th March, 1960**
**(Tuesday)**
**25th Phalguna 1881 S.E.**

# Andhra Pradesh Legislative Assembly Debates

## OFFICIAL REPORT

### Part II — Proceedings other than Questions and Answers

CONTENTS

| | Pages |
|---|---|
| Point of Information .. | |
| re: Vaccination arrangements in the Assembly premises ... | 116-117 |
| Business of the House ... | 117-118 |
| Calling attention to matters of urgent Public importance | |
| re: Strike notice by Village Officers ... | 118-120 |
| Budget for the year 1960-61—Voting of Demands for Grants | |
| Demand No. II — Excise Department —Rs. 68,80,000<br>Demand No. XXIV — Industries —Rs. 1,98,15,900<br>Demand No. XLII — Capital outlay on Industrial Development — Rs. 3,39,63,400<br>—Discussion not concluded | 120-186 |
| Election of the Deputy Speaker ... | 187-201 |

NOTE: *at the commencement of the speech denotes confirmation not received in time from the Member.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A. P.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

*[Part II–Proceedings other than Questions and Answers*

## OFFICIAL REPORT

---

*Fifty-fifth day of the Ninth Session of the*
*Andhra Pradesh Legislative Assembly*

---

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Tuesday, the 15th March, 1960*

The House met at Half Past Eight of the Clock

*[ Mr. Speaker in the Chair ]*

QUESTIONS AND ANSWERS

( SEE PART I )

### POINT OF INFORMATION

*re : Vaccination arrangements in the Assemly premises*

**The Minister for Health and Medicine (Sri P.V.G. Raju) :* Sir, if the questions are over, I have to take the liberty of informing you that today is the day when we are starting vaccination campaign in Hyderabad and Secunderabad cities. You had agreed, sir, to give the lead necessary. A provision has been made in the Assembly premises so that the hon. Members may set an example for the whole State. Therefore, I would request you Sir, to take the lead and come and spend a couple of minutes and take the vaccination. I appeal to the hon. Chief Minister and all the hon. members here Sir, to do like wise.

*శ్రీ పి. నరసింహారావు (పాలకొండ) : అధ్యక్షా, Vaccination వేసుకోడానికి అభ్యంతరం లేదుగాని, ఇప్పుడే అంటే Budget session మధ్యలో వేస్తే, మాకు జ్వరమేమైన వస్తే మమ్ములనెవరు చూచేవారు ఉండరు. కాబట్టి ఆఖరు రోజున వేసుకొంటే బాగుంటుంది.

*శ్రీ జి. సూర్యనారాయణ (గజపతినగరం-రిజర్వుడు) : ఆఖరు రోజులలో train journeys ఉంటాయి. కాబట్టి ఆ journey కు ఇబ్బంది లేకుండా ఇప్పుడే వేయాలని కోరుతున్నాను.

*శ్రీ టి జియ్యర్ దాస్ (ఒంగోలు - రిజర్వ్‌డ్) : సిద్ధాంత రీత్యా దానిని అంగీకరించనివాళ్ళకుకూడా ఇది నిర్బంధం చేస్తారా ?

మిస్టర్ స్పీకర్ : అది వేరే విషయం. కాని జ్వరమేమైనా వస్తుందా ?

శ్రీ పి. వి. జి. రాజు : జ్వరమేమీ రాదండి. చిన్న పుండేదైనా లేస్తే లేవచ్చు అది లేస్తేనే మంచిది. లేకపోతే మందు అంటినట్లుగా భావించడానికి వీలులేదు. జ్వరంమాత్రం దీనికి రాదండి. ఇంకా కలరా inoculations కు వస్తే రావచ్చు.

మిస్టర్ స్పీకర్ : ఎన్ని గంటలనుంచి వేస్తున్నారు ?

శ్రీ పి. వి. జి. రాజు : ఇపుడేనండి. అంతా రెడీగా ఉన్నది. తాము వస్తే అయిపోతుంది.

మిస్టర్ స్పీకర్ : నేను రావడానికి కాదు. ఈ House ను ఒక దోవలో పెట్టి రావాలి.

*Sri P. V. G. Raju:* Somebody will sit in your place. You can just come for one minute, sir.

*Mr. Speaker:* I have to arrange everything and come. Till then you have to wait.

*Sri P. V. G. Raju:* All right, sir, whenever you are ready, you can come, in half an hour or forty five minutes. But in the mean time, other Members may come one by one.

శ్రీ బసవ మానయ్య (అందోల్) : ఇది compulsory నా అండి.

మిస్టర్ స్పీకర్ : Compulsory నే.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : మేము కూడా దీనిని వేసుకొంటామండి.

ఒక గౌరవసభ్యుడు : అయితే జ్వరం వస్తుందేమో కనుక last day ఈ పని పెట్టుకుంటె బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : వారి జవాబుదారీపైన నేను వేసుకొంటున్నాను.

## BUSINESS OF THE HOUSE

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Mr. Spaker, I want to raise a question of privilege. 58 వ ప్రశ్న లో B. D. O. రాజపాలెంగురించి ఉన్నది. ...... అక్కడ కలెక్టరు రిపోర్టు ఇచ్చాడు.

మిష్టర్ స్పీకర్: Privilege motion ఉంటే వ్రాతమూలకంగా యివ్వాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: సరేనండి.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

### *re: Strike notice by Village officers*

*మిష్టర్ స్పీకర్: నరసింహప్పారావుగారు రూలు 74 క్రింద గ్రామోద్యోగుల విషయంలో ఒక నోటీసు యిచ్చారు.

శ్రీ పి. నరసింహప్పారావు (పాలకొండ): అధ్యక్షా, గ్రామోద్యోగులు, కరణాలు, మున్సబులు ఉన్నారు. వారికి అనంతరామన్ కమిటీచేసిన సిఫార్సులు అమలుపరచలేదు. వారికియిచ్చే జీతం, ఇక్కడ ఆఫీసులలో ఒక ప్యూనుకు ఇచ్చే జీతంకన్న తక్కువగా ఉన్నది. పూర్వమువలె వారు శిస్తువసూలు చేయడమే గాక, ఇప్పుడు అనేకరకాల పనులు చేయవలసివస్తుంది. వారికి జీతం చాల తక్కువ ఉండి ఎన్నో బాధలు పడుతున్నారు. వారికి ఉచిత వైద్యసౌకర్యాలు, వారిపిల్లలకు స్కూల్‌ఫైనల్‌వరకు ఉచిత విద్యాసౌకర్యములు కలుగజేస్తే చాల బాగుంటుంది. వారు గ్రామాలలో ప్రభుత్వం తరపున ఎన్నో పనులు చేయవలసి వస్తోంది. ప్రతిపనికి ముందు విఘ్నేశ్వరపూజ ఏవిధంగా అవసరమో, ఆవిధంగా ప్రభుత్వంతరపున గ్రామాలలో మున్సబుకరణాలుఅవసరం. ముఖ్యంగా ప్రభుత్వం వారికి సహాయం చేసి, వారివల్ల గ్రామాలలో అన్నివిధాల సహకారం పొందాలి. వారికి ప్రభుత్వం తప్పక సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్ ఇది రూలు 74 క్రిందకు రాకూడదు. దానిక్రింద రావాలంటే ఏదైనా specific case ఉండాలి. అది urgent matter అయి ఉండాలి. ఇప్పుడు యిందులో urgency లేదు కనుక అనుమతించుట లేదు.

శ్రీ పి. నరసింహప్పారావు. అధ్యక్షా, గ్రామోద్యోగులు సమ్మె చేయబోతున్నారు. వారు 6 వ తేదీన మీటింగ్ పెట్టుకొని strike చేయుటకు తయారయి నారు. అనంతరామన్ కమిటీ సిఫార్సులు అమలుపరచలేదని అవి అమలుపరచాలని కోరుతున్నాను. వారు strike notice యిచ్చారు.

మిష్టర్ స్పీకర్: అదిచెప్పండి. Strike విషయం ఉంటే allow చేస్తాను. ఇప్పుడు డిప్యూటీ చీఫ్ మినిష్టరుగారు చెబుతారు.

*ఉపముఖ్యమంత్రి (శ్రీ కె. వి. రంగారెడ్డి): అధ్యక్షా, ఇదివరకు రెండు సార్లు చెప్పినాను. మళ్ళీ మూడవసారి మనవిచేస్తున్నాను. 1957 సంవత్సరంలో

గ్రామ అధికార్లు తమ జీతము హెచ్చింపుకొరకు, మరికొన్ని ఇతర సదుపాయ ములకొరకు సమ్మెచేసిన సందర్భములో ప్రభుత్వమువారు ఒక కమిటీవేసి ఉండిరి. ఈ కమిటీ, గ్రామాధికారుల కష్టసుఖాలను విచారించి ఈ క్రింది సిఫార్సులు చేసిరి.

గ్రామ ఉద్యోగుల పిల్లలకు S. S. L. C. వరకు ఉచిత విద్యాసౌకర్యములు కల్పించవలెనని, గ్రామోద్యోగుల జీతాలు ఈ క్రిందివిధముగా హెచ్చించవలెనని సిఫార్సు చేసిరి: కరణమునకు 5 రూపాయలు, మున్సబునకు 3 రూపాయలు, నౌకరుకు 2 రూపాయలు.

గ్రామాధికారులకు కావలసిన ఫారములు, తెల్లకాగితములు, పెన్సిల్సు మరియు ఇతర వస్తువులు జమాబంది అధికారుల ఎదుట ఇవ్వవలెను. జిల్లా కలెక్టర్సుకు ఫారములు అచ్చువేయించుటకు అధికారము ఇవ్వవలెను. సర్కారు పనుల నిమిత్తం గ్రామాధికారులను పిలిపించినపుడు వారికి ప్రయాణముకొరకు, భోజనముకొరకు సొమ్ము ఇవ్వవలెను. ప్రస్తుతము ఇస్తున్న భోజనఖర్చుకు సొమ్ము ఈ క్రిందివిధముగా హెచ్చింపవలెను. గ్రామాధికారులకు రోజు 1 కి రు. 2 లు చొప్పున, నౌకర్లకు రోజు 1 కి రు. 1-8-0 చొప్పున యివ్వవలెను. గ్రామోద్యోగులకు, వారి పిల్లలకు ఉచిత వైద్యసౌకర్యములు కల్పించవలెనని పైన ఉదహరించబడిన సిఫార్సులు ప్రభుత్వమువారు జాగ్రత్తగా పరిశీలించి ఈ క్రింది ఉత్తర్వులను జారీచేసిరి. ప్రస్తుతము నాన్-గజిటెడ్ ఉద్యోగుల పిల్లలకు విద్యాసౌకర్యములు ఈ క్రిందివిధముగా ఉన్నవి: 1 వ తరగతినుంచి 8 వ తరగతి వరకు బడిజీతము ఏమియూ ఇవ్వనవసరము లేదు. 9 వ తరగతినుంచి 11 వ తరగతి వరకు సగము జీతము ఇవ్వవలెను. కమిటీవారు చేసిన ఈ సిఫార్సుల ప్రకారము 1 నుండి 11 వ తరగతివరకు గ్రామ ఉద్యోగుల పిల్లలకు ఉచిత విద్యాసౌకర్యములు కల్పించవలెనని ఉన్నది కాని, గ్రామోద్యోగుల పిల్లలకు, నాన్-గజెటెడ్ ఉద్యోగుల పిల్లలకు, ఈ విషయములో ఏవిధమైన తారతమ్యము ఉంచుట సమంజసము కాదని రెవిన్యూబోర్డువారు సిఫార్సు చేసిరి. అందువల్ల ప్రభుత్వమువారు రెవిన్యూబోర్డువారి సిఫార్సును అంగీకరించి, నాన్-గజెటెడ్ ఉద్యోగుల పిల్లలకు ఏ విద్యాసౌకర్యములు ఉన్నవో, ఆ సౌకర్యములు గ్రామోద్యోగుల పిల్లలకు యివ్వవలెనని అంగీకరించిరి. కమిటీ సిఫార్సు ప్రకారము జీతముల హెచ్చింపు ప్రభుత్వమువారు అంగీకరించిరి. ఈ హెచ్చింపు 1-1-1958 నుంచి అమలులోకి వచ్చినది. గౌరవసభ్యులు చెప్పుచున్నప్రకారం రు. 6 లు కరువుభత్యము ఇవ్వవలెనని సిఫార్సుచేసి ఉండలేదు. కమిటీ సిఫార్సులను అంగీకరించి సర్కారువారు ఆ విధముగా జిల్లాకలెక్టర్సుకు ఉత్తర్వులు పంపిరి. ఈ విషయములోకూడ ప్రభుత్వమువారు కమిటీసిఫార్సును అంగీకరించి ఉత్తర్వులు

ఇచ్చినారు. మరియు నెలకు రెండుసార్లు, 5 రోజులకు ఒకసారి జిల్లాకలెక్టర్సు నుంచి రిపోర్ట్సు తెప్పించుకొనుచూ అవసరమైన ఉత్తర్వులు అప్పుడప్పుడు ఇచ్చుచున్నారు. వైద్యసౌకర్యములు కూడ నాన్-గజెటెడ్ ఉద్యోగులకు ఏ విధముగా ఉన్నవో, ఆ విధముగా ఇవ్వవలెనని సర్కారువారు ఉత్తర్వులు ఇచ్చిరి. కమిటీ చేసిన సిఫార్సులు, వాటిమీద ప్రభుత్వమువారు ఇచ్చిన ఉత్తర్వులను విశదీకరించుచూ ఒక ఆర్డరు G. O. M. S. 293 రెవిన్యూ, 10-2-1959 తేదీ గలది గతసంవత్సరం జరిగిన అసెంబ్లీ బడ్జెటు సమావేశములో బల్లపై ఉంచినాము. పై పరిస్థితులలో ఈ విషయంమీద ఏవిధమైన చర్చ అనవసరం.

మిస్టర్ స్పీకర్ . అందువల్ల వారు strike చేస్తే suffer అవుతారు.

## BUDGET FOR 1960-61—VOTING OF DEMANDS FOR GRANTS

### *DEMAND No. II—Excise Department Rs. 68,80,000*

### *DEMAND No. XXIV—Industries Rs. 1,98,15,900*

### *DEMAND No. XLII—Capital Outlay on Industrial Development Rs. 3,39,63,400*

*Sri Baswa Maniah :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 68,80,000 for Excise by Re. 1

(Non-removing of Tadi shop from inside the Jogipet village, Andole taluq, which is newly established.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Re. 1

(For non-implementing of prohibition in Telangana region.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(For not reducing the Tadi shops in Telangana area.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Re. 1

(Non-allotting the contracts to tapper associations.)

*Mr. Speaker :* Motions moved.

*Sri P. Rajagopala Naidu* : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(To criticise the Government for not having started a public scheme to manufacture sugar from neera in Kasiralla in Chittoor taluk to provide employment to the unemployed ex-tappers.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(To criticise the Department in having stock witness to give false witness in prohibition cases.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(For discussing the failure of the Government in implementing prohibition in the State.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(To criticise the Government regarding its failure to eradicate corruption in the Excise Department.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(To criticise the Government for harassing the poor people and filing false cases upon them.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(To criticise the Government for collecting tree tax at the rate of Rs. 3 per tree from the tappers.)

*Mr. Speaker* : Motions moved.

*Sri P. Chokka Rao* : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(తెలంగాణాలో ఆబ్కారీ మామిలాను వేరుగా గీత పారిశ్రామికులకు ఇవ్వక బజారున వేలం పెట్టి గీత పారిశ్రామికులను దోచుకునే మధ్య దళారిలకు ఇచ్చే ప్రభుత్వ విధానం గురించి.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(ఆబ్కారి సొసైటీలను కొన్ని గ్రామాలను కలిపి చేసినందులకు వేరుగా గీత పారిశ్రామికులకు లాభము కాకుండ మధ్య దళారీలకు అవకాశం కలిగించే ప్రభుత్వ పద్ధతి గురించి చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(కరీంనగరం గీత పారిశ్రామిక సొసైటీ గత సంవత్సరం ఎలాంటి లెక్కలు సక్రమమైన పద్ధతిలో చూపించనప్పటికి దానిపై యింతవరకు ఏలాటి చర్య తీసుకోనందులకు.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(అబ్కారి హక్రాజులను బహిరంగ వేలముగా పెట్టి, గీత పారిశ్రామికులకు వేరుగా యివ్వకుండా వారిని దోచుకునే మధ్య దళారీలకు ఇచ్చే ప్రభుత్వ విధానాన్ని చర్చించుటకుగాను.)

*Mr. Speaker :* Motions moved.

*Sri Vavilala Gopalakrishnayya:* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(To impress upon the Government to expedite the collection of the arrears of excise in Telangana and caution the Government in not drastically taking steps to eliminate corruption in the Excise Department in the whole of the State.

*Mr. Speaker:* Motion moved.

*Srimati A. Kamala Devi*: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(తెలంగాణాలో కల్లుగీత వృత్తియేగల బీద కుటుంబాలకు ఆబ్కారి మాములాలను ఇవ్వక పోవుటగురించి పెద్ద ఆబ్కారి ముస్తాజర్లకె సహకార సంఘముల పేరుతో వారికి ఇచ్చుట గురించి చర్చించుటకు.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(తెలంగాణాలోగల చిన్నచిన్న అబ్కారి ముస్తాజర్లు బాకిపడియున్న అబ్కారి బకాయిలను ఇండ్లు, పశువులను స్వాధీనపరచుకొని నిర్బంధ వసూళ్లకు ప్రభుత్వం పూనుకొనుటగురించి చర్చించుటకు.)

*Mr. Speaker :* Motions moved.

*Sri B. Dharma Bhiksham :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(ఎక్సైజు బకాయిలు లక్షలుగ, వేలుగ రూపాయలు చెల్లించని పెద్ద కంట్రాక్టర్సుకు తిరిగి మామలాలివ్వటం, బకాయలు వసూళ్ళకు పూనుకోక వెనుక వేసుకొను ప్రభుత్వ విధానమును చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘముల నెలకొల్పుటకు గాను ఇప్పుడున్న గ్రూపులను రద్దుపరచి గ్రామాలను యూనిటుగ సహకార సంఘాలు నెలకొల్పుటకు బదులు, గ్రూపులకు సహకార సంఘాలనిచ్చి పెద్ద కంట్రాక్టర్సుకు సహాయపరుస్తున్న ప్రభుత్వ విధానమును చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs, 68,80,000 for Excise Department by Rs. 100

(1946 నుండి 1951 వరకు అనగా మొదట జరిగిన జనరల్ ఎన్నికలనాటి వరకున్న అబ్కారి బకాయలన్ని రద్దుపరచకుండా గత హైదరాబాదు ప్రభుత్వ నిర్ణయం ప్రకారంగా 1956-57 సంవత్సరాల అబ్కారి బకాయదారుల బకాయలను రద్దుపరచి వారి డిపాజిట్లు వడ్డీతో యుక్తంగా వారికి అప్పజెప్పనందులకు చర్చించుటకుగాను.)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Departmene by Rs. 100

(సహకార కల్లుగీత పారిశ్రామిక సంఘాలు, ఇపుడున్న గ్రూపులను రద్దుపరచి, గ్రామ సహకార సంఘాలకు మామిలా ఇవ్వాలన్న సుత్రాన్ని అమలు పెట్టకపోవటంగురించి చర్చించుటకుగాము.)

*Mr. Speaker :* Motions moved.

*Sri J. Ananda Rao* : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(ఆబ్కారి బకాయీల వసూళ్ళ సందర్భంలో చిన్నబకాయిదార్ల విషయములో వివక్షత చూపడం – పెద్దలు అధికారపార్టీలోనే చేరటమో, వారి అండతోనో తమ బకాయిలను చాలావరకు మాఫీ చేయించుకోవటంకు నిరసన తెలుపుతూ)

To reduce the allotment of Rs. 68,80,000 for Excise Department by Rs. 100

(ఆబ్కారీ కంట్రాక్టర్ల పద్ధతినే పూర్తిగ త్వరలో రద్దుపరచి సర్వత్రాగత సహకార సంఘాలను అన్నిపార్టీల సహకారంతో ఏర్పాటుచేసే పద్ధతిని అమలు పరచనందుకు విచారం తెలుపుతూ.)

*Mr. Speaker* : Motions moved.

*DEMAND No. XXIV - Industries Rs. 1,98,15,900.*

*Sri G. Yallamanda Reddy:* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(రాష్ట్రములో రెండవ ప్రణాళికా కాలములో చెప్పుకోదగిన పరిశ్రమాభివృద్ధి జరుగలేదు. ఈ విషయములో రాష్ట్రప్రభుత్వము కేంద్రమునుంచి సహాయము పొందుటకు, తగువిధంగా వొత్తిడి తేసుకురానందుకు, కేంద్రము యొక్క నిర్లక్ష్యవైఖరిని గురించి చర్చించుటకుగాను )

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(రాష్ట్రములో మైకా పరిశ్రమాభివృద్ధికిగాను, సరయిన ఎగుమతులు సాధించుటకుగాను, ప్రభుత్వము తగిన చర్యతీసుకోనందుకు.)

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(రెండవ పంచవర్ష ప్రణాళికా కాలములో రాష్ట్రములో చెప్పుకోదగిన ఒక్క పెద్ద పరిశ్రమనుకూడా స్థాపించలేకపోయినందుకుగాను.)

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(రాష్ట్రములో కోఆపరేటివ్ చక్కెర ఫాక్టరీలకు షేరుధనము వసూలు చేసికూడా, ఫారిన్ ఎక్చేంజి లేదని వాటి నిర్మాణములు వాయిదా వేసినందులకు, తగిన ఫారిన్ ఎక్చేంజి కేంద్రమునుంచి సంపాదించలేకపోయినందుకుగాను.)

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(రాష్ట్రములో మూడవ ప్రణాళికలో ఒక్క ఉక్కు ఫ్యాక్టరీనైనా ఏర్పాటు చేయుటకుగాను రాష్ట్రప్రభుత్వము తగు చర్య తీసుకొనుటకుగాను.)

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(రాష్ట్రములో ప్రభుత్వము క్రిందనున్న పరిశ్రమలను లిమిటెడ్ కంపెనీలుగా లేదా కార్పొరేషన్‌గా మార్చి, అసెంబ్లీయొక్క అధిపత్యము ఏమీ లేకుండా చేసినందుకు, చేయుచున్నందుకుగాను.)

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(సిరిపూరు పేపరు మిల్స్ సంబంధించి ప్రభుత్వమునకు శ్రీ బిర్లా సోదరులు యివ్వవలసిన బాకీ మొత్తము రాబట్టుటలో ప్రభుత్వము అవలంబించుచున్న నిర్లక్ష్య పక్షపాత వైఖరిని గురించి చర్చించుటకు.)

*Mr. Speaker :* Motions moved.

*Sri Vavilala Gopalakrishnayya :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(To criticise the Government policy of trying to convert the Rajahmundry Paper Mills into a Joint Stock Company.

*Mr. Speaker :* Motion moved.

*Sri Pillalamarri Venkateswarlu :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(To disapprove the policy of the Government in handing over the Industries in which the State had more than 50 per cent of the shares by selling away some of the shares to private companies or individuals.)

*Mr. Speaker :* Motion moved.

*Sri Rajagopal Naidu :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(For the failure of the Government in not impressing upon the Central Government to allocate more funds to develop industries in our State.)

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(For not starting any industry of worth the name in Chitoor district.)

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(To criticise the Government for their inefficiency in managing the Industries.)

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(To criticise the Government for not having completed the techno-economic survey in our State.)

*Mr. Speaker :* Motions moved.

*Sri P. Satyanarayana :* Sir, I beg to move :

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(To discuss the Industrial Policy of the Government.)

*Mr. Speaker :* Motion moved.

*Sri B. Dharmabhiksham :* Sir, I beg to move:

To reduce the allotment of Rs. 1,98,15,900 for Industries by Rs. 100

(గ్రామీణ ప్రాంతంలో వున్న చేతి, గృహపరిశ్రమల నెలకొల్పుటకై గల అవకాశాలు రాష్ట్రవ్యాపిత పరిశీలన చేయకపోవటం, ఉన్న పరిశ్రమలను సక్రమ పద్ధతుల్లో అభివృద్ధిచేయుటకై ఖచ్చితమైన ప్లాను వేయకపోవటం గురించి చర్చించుటకుగాను.)

*Mr. Speaker :* Motion moved.

*శ్రీ పి. సత్యనారాయణ (సామర్లకోట) : అధ్యక్షా, నేను కేవలం **Industries Demand** కు పరిమితమయ్యే మాట్లాడుతున్నాను. పరిశ్రమలు అనేవి సమాజంలో అన్ని శాఖలకు పునాది ప్రదమైనవి. అయినప్పటికీ మన ప్రభుత్వం దీనిని గుర్తించి దానికి అనుకూలంగా పనిచేస్తున్నట్లుగా మాత్రం కన్పించడంలేదు. భారత దేశంలో ఉన్న పారిశ్రామిక అవకాశాలన్నీ ఇంగ్లండుకు ఉపయోగపడుతున్నాయి, మనం ఉపయోగించుకోలేక పోతున్నాం అనేదృష్టితో 1947 వ సంవత్సరంలో ఇంగ్లీషువాళ్ళను తొలగించుకున్నాము. ఆ పీడవదలి యిప్పటికి 13 సంవత్సరాలు దాటిపోయినప్పటికి యింకా పరిశ్రమలు సరియైన పతన్‌లో పడలేదు. ముఖ్యంగా ఆంధ్రదేశంలో అసలే పడలేదు. బహుశః బ్రిటిష్ పీడ వదలినప్పటికి యింకా అనేక పీడలు మన నెత్తిమీద ఉండడమే దీనికి కారణమై ఉండవచ్చు. ఆ విషయాలన్నీ తెలుసుకొని వాటి నివారణకు తగిన కృషి చేయవలసి ఉంటుంది. భారతదేశంలో 1952 వ సంవత్సరంలో **planning** ప్రారంభం అయింది. భారతదేశంయొక్క ఆర్థికాభివృద్ధికి ప్రాతిపదిక **industrialisation** సుమా అనే అవగాహనతో మనం **planning** ను ప్రారంభించాము. చరిత్రలో ఏదైన ఒకదశలో భారతదేశానికి విప్లవం అనేది ఉంటే - అది పారిశ్రామిక విప్లవం అనే పేరుతో ఈ దశలోనే ఉన్నది అనే విషయాన్ని మనం గమనించవలసి ఉన్నది. దీనినికొంతవరకు కేంద్రప్రభుత్వము, ప్లానింగ్ కమిషన్ గుర్తించినప్పటికీ రాష్ట్రప్రభుత్వాలు మాత్రం భారతదేశానికి యిది పారిశ్రామిక విప్లవదశ అని గుర్తించినట్లు నిదర్శనాలు ఎక్కడా కన్పించడంలేదు. ఇప్పటికీ ఒక స్వతంత్రదేశానికి ఉండే స్వభావం కాకుండా సామంతదేశానికి ఉండేటటువంటి స్వభావం మనరాష్ట్రానికి ఉన్నది. జాతీయాదాయంలో మనరాష్ట్రానికి కేటాయించిన మొత్తం చూచినట్లయితే వచ్చే ఆదాయంలో 100 కి 11 పాళ్ళు మాత్రమే పరిశ్రమలనుంచి వస్తుంది. ఇప్పటికీ ఆంధ్రరాష్ట్రం ఆర్థికవిధానాల విషయంలో సామంతరాష్ట్రంగానే ఉన్నది తప్ప మరొక విధంగా లేదు అని రుజువు చేయడానికి యింతకంటె పెద్ద తార్కాణం అక్కరలేదు. ఈ మంత్రివర్గంలో గాని, ఇకముందువచ్చే మంత్రివర్గాలలోగాని ఏ మంత్రివర్గంలో నైన **industries** కు ప్రత్యేకంగా ఒకమంత్రి ఉండడమేకాకుండా ఆ మంత్రికి యింకే విధమైన **Portfolios** యొక్క బాధ్యత ఉండకూడదు. ఆ రకమైన శ్రద్ధతీసుకుంటేనే పునాదివిషయమైన **industries** లో ఆయా **ministers** తీసుకున్నటువంటి కోటాప్రకారం, వేసుకున్నటువంటి **plan** ప్రకారం ఉజ్వలంగా ఆంధ్రదేశం ముందుకు పోవడానికి అవకాశాలు ఉంటాయి. మరొక విషయంకూడ ప్రభుత్వ దృష్టికి తేవలసి ఉంటుంది. మనం నగరాలను అభివృద్ధి చేసుకోడానికి **master plans** వేసుకుంటున్నాం. 15 ఏళ్ళల్లో స్వర్గప్రాయంగా హైదరాబాద్ తయారు కావాలని **plan** వేసుకుంటున్నాము. **Irrigation** కు **master plan** వేసుకుం

టున్నాం. ఆంధ్రదేశంలో ఉన్న నదీజలాశయాల అవకాశాల నన్నిటినీ వినియోగించుకొని ఆంధ్రరాష్ట్రం అంతా సస్యశ్యామలం చేసుకోవాలని అనుకుంటున్నాం. అలాగే పరిశ్రమల విషయంలోకూడ ఒక perfect plan, ఒక master plan లేకపోయినట్లయితే మనం ఏదో గుడ్డిగా వెళ్ళిపోతూ ఉండడమే జరుగుతుంది. ఒక నిర్దిష్టమైన గమ్యస్థానాన్ని దృష్టిలో పెట్టుకుని సరైన మార్గంలో సాధ్యమైనంత తక్కువ time లో చేరడానికి ఒక policy నిర్ణయించుకోడానికి వీలు ఉండదు. దీని విషయంలో 13 సంవత్సరాలు ఆలస్యం జరిగినా యిప్పటికైన కొంచెం కళ్ళుతెరచి techno economic survey అనేది చేయబోతున్నారు. అది చాలదు. Techno economic survey లో "ఇక్కడ ఈ నిధులు ఉన్నాయి. అక్కడ ఒక గోడ కట్టుకోవచ్చు, ఇక్కడఒక స్తంభం పెట్టుకోవచ్చు"అని మాత్రమే చెపుతారు ఏ pattern of development మనం చేసుకోవలసి ఉంటుంది, ఏది ముందు, ఏది వెనుక, దేనికి priority యిస్తే బాగుంటుంది, ఈ రాష్ట్ర పరిమితులలో ఏది economic గా ఉంటుంది, యిలాంటి విషయాలలో కూడా మనం ఆ experts యొక్క సలహా తీసుకోవలసి ఉంటుంది. Techno-economic survey లో ఈ విషయాలు యిదివరకులేవు. కనుక వీటినికూడ దానికి జతపరచి ఆ రకమైన survey చేయించి వచ్చే సంవత్సరంనుంచి దాని యొక్క సూచనల ననుసరించి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని అమలు జరుపవలసిందని నేను మనవి చేస్తున్నాను. ఈ విషయములో ఒక చిన్న information ప్రభుత్వం ఇచ్చి వుంటే బాగుండేది. East Germany Delegation ఒకటి Hyderabad City కి వచ్చి ఇక్కడ కొన్ని small scale industries, medium scale industries గురించి ప్రభుత్వముతో చర్చించినప్పుడు కొన్నికొన్ని రంగాలకు సంబంధించి ఒక report ప్రభుత్వం కోరడం, వాళ్ళు ఇస్తామని చెప్పడం ఏదో జరిగింది అని 'Hindu' లో చూచాను. తరువాత జరిగిన developments ఏమిటో ప్రభుత్వం చెప్పివుంటే బాగుండేది.

ప్రతి Budget సమావేశంలోను పరిశ్రమలమంత్రి ఒకేరకమైన రాగాన్ని ఆలాపిస్తూ ఉండడం మనం గమనిస్తున్నాం. 1954 నుంచీ, పూర్వపు ఆంధ్ర రాష్ట్రంలోను, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో కూడ మొదటి ఆరు సంవత్సరాల వరకు మూడు కారణాలు చెప్పారు. తరువాత నాలుగవ కారణాన్ని కలిపారు. మొత్తంమీద 4 కారణాలకు పరిమితమై వాటి వెనకాల తాము చేయవలసినటువంటి కృషి వాళ్ళు చేయకపోవడంలో వాళ్ళ inertia కొంతవరకు దాచుకుంటున్నారు. ఆ నాలుగు కారణాలలో మొదటిది కేంద్రప్రభుత్వం ప్రాంతీయ న్యాయం కలుగచేయకుండా ఉన్నది. దానివల్ల ఆంధ్రరాష్ట్రము పరిశ్రమలలో దెబ్బతింటూ ఉన్నది అని. పెద్దపరిశ్రమల మంత్రి. చిన్నపరిశ్రమల

మంత్రి యిద్దరూకూడ సాధారణంగా ఇదే చెప్పుతూ ఉంటారు. ఇది ఒక వంత పాట అయిపోయింది. ఇందులో ఎంతవరకు నిజం ఉన్నదీ గమనిద్దాము. రెండవది- పరిశ్రమల్ల అభివృద్ధిః Industrial Development Financing Corporation అనే ఒక Agency ని కేంద్రంలో ఏర్పాటుచేశారు. ఇదికూడ ప్రాంతీయన్యాయం కలుగ జయడానికి ముందుకు రావడంలేదు. West Bengal, Bombay కి 20 కోట్లు, 30 కోట్లు, 70 కోట్లు ఇస్తున్నది. మనం అడిగితే 2 కోట్లు, 3 కోట్లు ఇస్తున్నది. ఇది Politics కు అతీతంగా ఉండే సంస్థ. అకూడిడ న్యాయం కలుగ జేయడం లేదని దాని వెనకాల దాక్కోడానిఁ మన రాష్ట్రప్రభుత్వం ప్రయత్ని స్తున్నది. మూడవది, ప్రత్యేకంగా మన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి ఒక ప్రతిబంధకం ఉన్నది, ఆ ప్రతిబంధకం ఇతర రాష్ట్రాలకు లేదు, మనకుమాత్రమే ఉన్నది, మమ్మల్ని ఏమి చేయమంటారు? అనే సాకుచెప్పి తప్పించుకో బోతు న్నారు. 120 కోట్ల రూపాయల ఖర్చుతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు అనే ఒక రాక్షసిని నెత్తిమీద పెట్టుకున్నాం. దీనిని మనం వదలించుకునేవరకు పరిశ్రమల విషయంలో తగినంతగా ముందు వెళ్ళలేమనే సాకుచెపుతూ ఉన్నారు. నాలుగ వది, మనకు industrial endowment లేదు అని చెపుతున్నారు. బొంబాయి, కలకత్తాలలో, చారిత్రకంగా కూడ 200 సంవత్సరాలనుంచి కొద్దో, గొప్పో పరిశ్రమలు పెరుగుతున్నాయి, పారిశ్రామిక విప్లవం అక్కడ జరుగుతూ ఉన్నది, అది వాళ్ళకు inherited endowment, మనకు ఆ endowment లేదు కనుక మనం ముందుకు వెళ్ళలేకపోతున్నాము అనే సాకుచెప్పి తప్పించుకో డానికి ప్రయత్నిస్తున్నారు. ఈ నాలుగుకూడ bogus అని నేను మనవి చేస్తు న్నాను. ఇందులో ఒక్కదానిలోకూడ సత్యం లేదు. ఏమైన కొద్దిగా సత్యం ఉంటే 4 నయాపైసలు, 5 నయాపైసలు, 10 నయాపైసలు లోపుగా ఒక్కొక్క point లో ఉంటుందేమో తప్ప సమగ్రంగా చూసినట్లయితే నాలుగుకూడ bogus కారణాలు అని నేను మనవిచేస్తున్నాను.

కేంద్రప్రభుత్వం మనకు తగినంత ప్రాంతీయ న్యాయం కలుగజేయడం లేదని చెబుతున్నారు. అయితే దీని విషయంలో, కేంద్ర ప్రభుత్వం యొక్క ఇండస్ట్రియల్ పాలసీ (1948–52) నేను మూడుసార్లు చదివాను. Constitution లో ముఖ్యంగా Industries కు సంబంధించి వున్న రెండు క్లాజులు, దానికి సంబంధించిన మూడు షెడ్యూల్సు, మూడు lists వాటిలోనున్న ఎంట్రీస్ వీటన్నింటిని మూడుసార్లు నేను చదివినప్పటికికూడా ఏ విధమైన ప్రతిబంధకము రాష్ట్రప్రభుత్వంపై లేదు. సరికదా, పారిశ్రామికాభివృద్ధికి సర్వవిధాల సహాయ కారిగా వున్నవి క్లాజులు. పాలసీలు అన్నికూడ. ఏదైనా ఒక Industrial Project ను మీరు తలపెట్టి, సర్వేచేయించి, దానిమీద ఒక స్కీము తయారు

చేసి దానికి కావలసిన మెషినరీ, **foreign exchange** విషయములు, **arrange** చేసి యింకను కావలసిన ఆర్థికావసరములు రిజర్వు బ్యాంకుతో ఏర్పాటు చేసుకుని, సెంటర్ దగ్గరకు వెడితే ఏ స్కీమును వారు కాదన్నారు? అదనంగా ప్రభుత్వం చేస్తింది ఏమి వుంది? ఏమీచేయలేదు. ప్రతి పెద్ద స్కీములను 'మీరు పెట్టండి, మీరుపెట్టండి' అని ప్రాధేయపడ్డామే గాని, మనంతటమనం పెట్టింది ఏమీ లేదు. ఆవిధంగా ఏర్పాటు చేసుకొనడానికి **constitution** అడ్డురాదు. 500 కోట్ల విలువగల ఒకగొప్ప **atomic industry** ని మీరు పెట్టుకున్నా **constitution** అడ్డురాదు. దానిపై ఒక **administrative control** ను మాత్రమే కేంద్రమునకు **constitution** యిచ్చింది గాని, యితర ప్రతిబాధకాలేమీ పెట్టలేదు. **Industrial Policy** లో ఫలానావి **Public sector** లో వుండాలి, ఫలానావి **private sector** లో వుండాలి, **Defence, Public sector** లో వుండాలి, మిగతావి **private sector** లో వుండాలి, **key Industries public sector** లో వుండాలి, మిగతావి **private sector** లో వుండాలి, అని పాలసీలో యీవిధంగా కొన్ని వివరాలు వున్నవి తప్పితే మీకు మీరుగా ఒక పెద్ద పరిశ్రమను, యీ పద్ధతిలో గనుక **approach** అయి, ప్రారంభించడానికి దీక్షవహించితే **constitution** అడ్డురాదు; **Industrial Policy** అడ్డురాదు; భారత ప్రభుత్వం అడ్డురాదు. కేవలం మనపైపున వున్న అలసత్వాన్ని కేంద్రం మీద రుద్దుతూ దానిపై అక్షింతలు వేస్తున్నాము తప్పితే వేరొకటిలేదు

రెండవది: **Industrial Financial Corporation** యిదికూడా ప్రాంతీయ న్యాయం కలుగజేయడం లేదని చెబుతున్నారు. గత ఆరేళ్లలోను మనకు 3 కోట్ల రూపాయలు యిచ్చింది. బొంబాయికి 20 కోట్లు యిచ్చింది. కలకత్తాకు చాలా యిచ్చింది. ఆఖరికి మనకంటే చిన్నదయిన మైసూరుకు 6 కోట్లు యిచ్చింది. ఎందుకు యీవిధంగా జరిగింది? ఈమధ్య ప్రభుత్వ సంబంధమైన అధికారులు, మంత్రులు వ్రాసిన కొన్ని వ్యాసాలు, ప్రకటనలు నేను చూడడం జరిగింది. నేను వాటిని పురస్కరించుకుని కాగితాలు వెదికితే కనిపించిన విషయాలేమిటో చెబుతాను — రూపాయల మాట అటుంచండి. వారు బొంబాయికి 20 కోట్లు యిచ్చినమాట వాస్తవమే. మీకు 3 కోట్లు ఇచ్చినమాట వాస్తవమే. అయితే మీరు పంపించిన దరఖాస్తులుఎన్ని, బొంబాయి ప్రభుత్వం పంపిన దరఖాస్తులు ఎన్ని? ఈ ప్రభుత్వం పంపిన స్కీమ్సుఎన్ని? బొంబాయి ప్రభుత్వం పంపిన స్కీమ్సు ఎన్ని? యీ ప్రభుత్వం 10 దరఖాస్తులు పంపితే మంజూరు చేశారు. వాళ్లు 60 దరఖాస్తులుపంపితే మంజూరుచేశారు. ఈ ప్రభుత్వానికి 3 కోట్లువచ్చింది. ఆ ప్రభుత్వానికి 60 కోట్లువచ్చింది. దామాషాకూడా సరిపోయింది. ఆ రేటున ఈ ప్రభుత్వం **submit** చేసిన **schemes** ఏమీలేవు. తప్పు

వాళ్ళదికాదు. పనిచేయలేని అలసత్వం మనపైనేవుంది. ఈ సందర్భంలో నేను కొంచెం కష్టదాయకం అయినప్పటికీ చెప్పక తప్పనివిషయ మొకటున్నది. కాస్త industrial mind కర్నూలునుండి యిక్కడకువచ్చిన ప్రభుత్వానికిగాక, అదివరకు వున్న హైదరాబాదు ప్రభుత్వానికి వుండేదేమో ననిపిస్తుంది. నూటికి నూరుపాళ్లు - ఒకటి, రెండు పాళ్లు మినహాయించినా మొత్తమీద మనం కేవలం **landlord mind** తోనే వ్యవహరిస్తున్నాం. అది అగ్రికల్చర్ వైపు కేంద్రీకరించడం. అసలు అగ్రికల్చర్ అభివృద్ధికి కూడ **Industrial development** పునాది అనే సత్యాన్ని గమనించడం లేదు. అందువలన వారుచెప్పే ఈ రెండవ కారణం కూడా బోగస్ కారణంతప్ప మరొకటికాదని చెబుతున్నాను.

*(Smt. T. Lakshmikanthamma in the Chair)*

నాగార్జునసాగర్ అనే పెద్ద రాక్షసిని 120 కోట్ల రూపాయలతో నెత్తిని పెట్టుకున్నాం. ఇదివున్నంతకాలం పారిశ్రామికంగా ఒక్క అడుగుకూడా ముందుకు వెయ్యలేము అనేవాదన తీసుకొస్తున్నారు. ఎంతఖర్చు పెట్టారండి రెండవప్రణాళికలో ? మొదటిప్రణాళికలో ఒకకోటి 80 లక్షల రూపాయలు ఖర్చుపెట్టారు. దానికి రెండవప్రణాళికయొక్క యిండస్ట్రియల్ స్వభావానికీ సంబంధం లేదుగదా ! ఈ నాలుగేళ్ళలోను, రెండవప్రణాళికలో మనం ఖర్చు పెట్టింది ఎంత ? అంతాకలిపితే 37 కోట్లకంటే ఎక్కువలేదు. ఇవ్వాళ మా కాంక్షను కోరుతున్న 9 కోట్లు కూడా కలిపితే, మూడుకోట్ల యిరవై లక్షల జనాభా గల ఆంధ్రులయొక్క పారిశ్రామికాభివృద్ధి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకొరకు - 5 ఏళ్లలో 37 కోట్లు ఖర్చుపెడుతున్నారు గనుక ఆగిపోవాలా? అసలుయీభావన ఏమిటి ? ఒకవేళ కేంద్రం చెప్పినా మనం గమనించడం ఏమిటి ! గమనించినా మనం చేయవలసిన కృషిలో వెనకబడడమేమిటి ? దీనినిబట్టి మనకు **industrial mind** లేదనేది ముఖ్యకారణంగాని, నాగార్జునసాగర్ కారణం కాదని తెలుస్తుంది.

తరువాత, **Industrial endowment** లేదనేది మరొక కారణంగా చెబుతున్నారు. దీనిని బాగాచదువుకున్న వారు, పెద్దపెద్దఅధికార్లు చెబుతున్నారు. దీనినిగురించి పైనుండి క్రిందిదాకా ఒకే సంగీతం వినిపిస్తున్నది. ఇది పూర్తిగా పొరబాటు. వీళ్లు చాలా వెనకబడి వున్నారు. ఒక **century** వెనుబడివున్నారు. ప్రపంచచరిత్రలో కొన్ని దేశాలు 200 సంవత్సరాలకుగాని అభివృద్ధికానివివున్నవి. అలాంటి దేశాలను '60 ఏళ్ళలో దాటిపోతాను, చూడు' అని ఛాలెంజిచేసి ముందుకువచ్చేస్తున్న దేశాలుకూడావున్నాయి ప్రపంచచరిత్రలో. ఈ సూత్రాన్ని మనం గమనించి, మనరాష్ట్రానికి అన్వయింప జేసుకుంటే బెంగాల్‌కంటె, బొంబాయి కంటె 5 ఏళ్లు ముందుగా మనం ముందుకుపోయే అవకాశా

లున్నాయి. అందుకు మనం భారతరిపబ్లిక్ రాజ్యాంగాన్ని ధిక్కరించ నక్కర లేదు. కాకపోతే చిక్కు ఏమిటంటే, వ్యవసాయంలో ఒక **traditional method** వుంది. భూమిని యింతలోతు దున్నాలి, ఎరువువేస్తే కొంపమునుగు తుంది. మరల వచ్చేసంవత్సరం పంటపండదు. ఎరువువేస్తే అరటిపండు యింత లావు అవుతుంది. అదితింటే కుష్ఠురోగం వస్తుంది. ఈ విధంగా ఆలోచిస్తారు. ఈ ఊబిలోంచి బయటకురాలేరు. అమానసికతత్వం మార్చడం కష్టం. సైన్సు మనముందు ఏమి వుంచినదో దానిని వినియోగించుకొనే సామర్థ్యం లేదు. అలాగే ఎకనామిక్స్‌లో కూడా కొన్ని డిస్కవరీస్ జరిగినవి. వాటిని గమనిం చాలి. బొంబాయి, కలకత్తా యీ రెంటిని ఉదాహరణకుతీసుకోండి. బొంబాయి టెక్స్‌టైల్స్‌తో ముందుకు వెళ్ళింది. కలకత్తా, **jute** తో ముందుకు వెళ్ళింది. మనంమాత్రం వెనకనే ఉండిపోయాం. కాని వీరిద్దరినీ కూడా దాటి ముందుకు వెళ్లే **level** వుంది. దానినిముందు గ్రహించాలి. **Textile growth potential** కాదు. **Self generating** కాదు. **Jute** కూడా **self generating** కాదు. ఎకనమిక్సులో కొంత పెట్టుబడి పెట్టండి. 5, 10 ఏళ్ళలో వాళ్ళనుదాటి వెళ్ళి పోతాం. ఆ విషయాన్ని ముందు, ముందువివరిస్తాను.

మొత్తమ్మీద రాష్ట్రప్రభుత్వం యొక్క అలసత్వాన్ని యీ నాలుగు కారణాలతో ఒక **escapist** పంథాను 1952వ సంవత్సరంనుండి నేటివరకు ఆంధ్రప్రభుత్వం అనుసరిస్తున్నది. అది మా మొదటి చార్జి.

రెండవది. సరే—వున్న పరిమితిలో బహుకొద్దిగా, నూటికి నాలుగు నయాపైసలవంతున రాష్ట్రాన్ని 'పారిశ్రామికం'గా చేస్తున్నారు. అయితే దానికొక దారి, ఒక తెన్ను, ఒక క్రమం, ఒక **reason**, ఒక దృక్పథం ఉందా? అంటే ఏమీలేదు. అభివృద్ధి చెందిన పరిశ్రమలన్ని యీనాడు నష్టంవైపు మొగ్గు తున్నాయి. ఒక **Financial Corporation** కు పెట్టారు. అది యిచ్చిన డబ్బు ఎంత? నేను నిన్న లైబ్రరీలో కూర్చుని లెక్కలు పరిశీలిస్తే దాదాపు 18 కోట్ల రూపాయిలవరకు గత నాలుగైదు సంవత్సరాల నుంచి ఆంధ్రలో పెట్టిన **Financial Corporation textiles** కు యిచ్చింది. ఇంజనీరింగ్‌కు 10 లక్షలు యిచ్చింది, ఇంత తక్కువ మొత్తం **comparative** గా యింజనీరింగ్‌కు యిచ్చా రంటే—యిది వారికొక **policy** వున్నదని అనుకొనడానికి నిదర్శనమా, లేని దానికి నిదర్శనమా, ఒక దృక్పథం ఉన్నదానికి నిదర్శనమా? వాస్తవ పరిస్థి తులు గమనించనిదానికి నిదర్శనమా? ఇంజనీరింగుకు సంబంధించిన పరిశ్రమలకు 20 కోట్లరూపాయిలు యిచ్చి **textiles** కు 10 లక్షలు యిచ్చివుంటే ఈ 1960 వ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ యొక్క చిత్రం మరొక రకముగా

వుండేది. ఈ ప్రభుత్వపు తప్పుడు పాలసీలు ఆంధ్ర పారిశ్రామిక రంగమునంతటిని వక్రంగా తయారు చేయడానికి కారణమని నేను మనవి చేస్తున్నాను.

ఆంధ్రవంటి రాష్ట్రంలో **textiles** మీద 20 కోట్ల రూపాయలు తగలేశారంటే, అవి ఆంధ్రరాష్ట్ర పరిస్థితిని ఏవిధంగా దెబ్బతీస్తుందో ఏమైనా గమనించారా అనేది సందేహంగా ఉన్నది. మొత్తం భారతదేశంలో మద్రాసు, ఆంధ్ర ఈ రెండు రాష్ట్రములే చేనేతపరిశ్రమకు ప్రధానమైనవి. వీటికి పోటీ ఉన్నది. **Growth potential** లేదు. పైగా మొత్తం పంచవర్ష ప్రణాళికకు దెబ్బతీసింది. ఎట్లాగంటే, రెండవ పంచవర్షప్రణాళిక మొదటి సంవత్సరములో చేసిన పని తప్పని భావించి, 3 వ సంవత్సరములో దిద్దుకొనేటట్లు చేశారు. తాతాచార్యులుగారు ఏమి చేస్తున్నారయ్యా అంటే తప్పులు చేసి దిద్దుకొంటున్నారు అనే పద్ధతిలో **Finance Corporation** మున్నగునవి **work** చేస్తున్నాయి. ఇండియా గవర్నమెంటు కూడ ఆ విధంగా చేస్తాం దనుకోండి. మన ప్రభుత్వంకూడ ఆ విధంగానే పోతున్నది. మొట్టమొదట రెండవ ప్రణాళికలో భారతదేశంలో మనిషి ఒక్కంటికి 18½ గజాల గుడ్డ వాడతారని లెక్కలు వేశారు. దానికి 60 కోట్ల రూపాయలు కేటాయించారు. డబ్బు ఖర్చుచేశారు. **Automatic looms** తెప్పించారు. ఇది ప్రణాళిక మొదటి సంవత్సరంలో జరిగింది. 3వ సంవత్సరం వచ్చేసరికి తప్పు జరిగింది, డబ్బు **waste** చేశాము, ఇంతబట్ట నుపయోగించే శక్తి, అవకాశం ప్రజలకు లేదు, కొనుగోలు శక్తి పెరగలేదు కనుక 17 గజాలకే కుదించాలన్నారు. దేశంలోని 3వ వంతు **automatic looms, compound** లో పడి **rust** పట్టిపోతున్నాయి. ఈ పాలసీకోసం మొత్తం భారతదేశంలో 20 కోట్ల రూపాయలు తగలేశారు. అందువల్ల ప్రభుత్వానికి ఒక పాలసీ అనేది లేదని మేము ఆరోపించుతున్నాము. మన ప్రభుత్వానికి రాష్ట్ర స్థాయిలో పరిశ్రమల విషయంలో శక్తి సామర్థ్యాలు గాని, చిత్తశుద్ధి గాని ఉన్నదా, లేదా అనే విషయంకూడ గమనించాలి. చిత్తశుద్ధి అన్నది ప్రధానాంశము కాకపోయినా శక్తి సామర్థ్యాలు చాల ప్రధానం. ఉదాహరణకు రాష్ట్రాన్ని బాగుచేయాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని నిధులు సమకూడాలి. నిధులు సేకరించే వనరులలో ప్రథమస్థానం రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలి. ఇది ఎంతవరకు అంటే **take off stage** వచ్చేవరకు. ఆ తరువాత మిగతావారికి విడిచిపెట్టినా ఫరవాలేదు. గుంతకల్లులో వున్న **Spinning mill** లో 12,000 కదుళ్లు అదనంగా చేర్చాలంటే 8 ఏండ్లుపట్టింది. దీనికి అనేకతంటాలు పడినారు. అయితే, నిజంగా 8 ఏండ్లు కావాలా? 12 వేల కదుళ్లు సంపాదించడానికి ప్రభుత్వస్థాయిలో కృషి చేసినా 8 ఏండ్లు పడుతుందా? ఇంకొక ఉదాహరణ ఇస్తాను, దానిప్రక్కనే పెట్టి చూడమని కోరుతున్నాను. కాకినాడలో సర్వా

రాయ టెక్స్‌టైల్స్ కట్టారు. వారు మంత్రిగారే. అనుకున్నారు. 2 పండ్లలో మయుడు సభ కట్టినట్లు, కట్టేశారు. ప్రయివేటు రంగంయొక్క సామర్థ్యం, పబ్లిక్ రంగం యొక్క అసమర్థత చూపడానికి నేను చెబుతున్నాను. ఇదిమంత్రి గారిమీద **aspersion** కాదు. రెండూ **textile mills.** రెండింటికీ **bottle-neck** ఫారిన్ ఎక్స్ఛేంజి, **investment.** మరి దానికి లేనిది దీనికి ఎందుకు వచ్చింది ?

ఇక, **sugar factories** విషయం తీసుకుందాము. ఆంధ్రరాష్ట్రంలో 5, 6 **Co-operative Sugar Factories** పెట్టాలని శ్రీ కళా వెంకటరావుగారు బ్రతికివుండగా, వారు కర్నూలులో **Second Plan draft** ను ప్రవేశపెట్టి నప్పటినుంచీ చెబుతున్నారు. నోరు తెరుచుకొని కూర్చుంటున్నారు. ఇంతవరకు **production** లోనికి వచ్చినది ఒక్కటైనా ఉన్నదా అనేది అనుమానం. దాకికి 5, 6 సంవత్సరాలు పట్టింది. కాని అనుకున్న **sugar factory** ప్రయివేటు రంగంలో $1\frac{1}{2}$ సంవత్సరములలో వచ్చింది. అదికూడ మంత్రి శ్రీ పట్టాభి రామారావుగారు సర్వారాయ పంచదార మిల్లే అనుకోడము, **factory** తయారవ్వడము జరిగింది. ప్రయివేటు రంగానికున్న సామర్థ్యం, పబ్లికు రంగానికి ఎందుకు లేదు? దానికి **foreign exchange** కొరత వుంటే ఆయనకెందుకు లేకపోవాలి ? ఇది సెక్రటేరియట్‌లో వున్న అసమర్ధతకో, లేక చిత్తశుద్ధి లేకపోవడానికో నిదర్శనము. ఆత్మవిమర్శ చేసుకొంటే, వారికి తెలియాలి. ఆంధ్ర దేశములో ఒక **medium size steel factory** కట్టబోతున్నామని, అసెంబ్లీ లోని 300 మంది సభ్యులు బాధపడకుండా కంటినీటి తుడుపు ప్రాయముగా సైక్లోస్టయిల్ తీసి పంచిపెట్టిన ఉపన్యాసంలో ఒక **sentence** ఉన్నది. అసలు మొదట గమనించవలసిన దేమంటే - **steel** అనేటటువంటిది ఒక **growth potential. Steel** విషయము మొదటనే దృష్టిలో పెట్టుకుంటే 10 పండ్లలో ఆంధ్రరాష్ట్రం యొక్క **economy** ఎంతో మారిపోయేది. 1956 సంవత్సరము నుంచీ ఇంతవరకు 350 కోట్ల రూపాయలు ఖర్చుచేసినా, రుణాలు అయితేనేమి, **capital** అయితేనేమి 50 కోట్ల రూపాయలు సిద్ధం చేసుకొని, మరొక 50 కోట్లు అప్పు తెచ్చుకున్నా ఒక **steel factory** కట్టుకుంటే యీ పాటికి **take off stage** వచ్చేసేది మన ఆంధ్రరాష్ట్రానికి. బొంబాయిలో ఉన్న శ్రీ చావన్, కలకత్తాలోని శ్రీ బి. సి. రాయ్ ఎంతో అసూయపడి వుండేవారు మన రాష్ట్రమును చూచి. ఈవేళ **medium scale factory** ఒకటి పెడతామన్నారు. పెట్టవచ్చును. కాని **medium scale** లోనే ఎందుకు పెట్టాలి ? మనకు **iron ore** లో ఉండే **content** 37% మాత్రమే. అందువల్ల అంతకంటె సాధ్యము కాలేదని **technical** గా వాదన తేవచ్చు కాని యీ నాడు ఆ **techincal** వాదమునకు కూడ కాలదోషము పట్టింది. **Latest literature** చూస్తే

తెలుస్తుంది. 37% ఉన్నప్పటికీ కూడ ఒక large scale unit పెట్టుకో డానికి సాధ్యమవు తుందని laboratory scale లోనే కాదు; industrial scale లో రుజువు చేసిన దేశాలు చాల వున్నాయి. మన ప్రభుత్వము వారు latest literature చూచి, ఒక పెద్ద steel factory కి aim చేయవలసి యున్నది. దానిని private sector లో గాక, public sector లోనే స్థాపిం చాలి. State sector లోనే ఉంచాలి కాని, centre కు విడిచిపెట్టవద్దు. భారత దేశంలో యీ federal structure చాలకాలం ఉండబోతున్నది. Growth potential అయిన projects చాల కావాలి. లేకపోతే, బొంబాయి, కల కత్తా లను అందుకోలేము. ఇలాంటి ఫ్యాక్టరీ ఉన్నట్లయితే, అందుకుంటాము, ఇంకా ముందుకు పోతాము. Alphabetical list లో 'Andhra pradesh' ప్రథమ స్థానాన్ని ఆక్రమించి యున్నది. 16 రాష్ట్రాలలోను, ఆర్థికంగా పారి శ్రామికంగా ప్రథమస్థానాన్ని ఆక్రమించడానికి మనకు 10 ఏండ్ల time చాలు. ఈ నాడు ప్రత్యేకంగా దానికి ఒక కమిటీని వేసి, వెంటనే 100 రూపాయలో 1000 రూపాయలో token grant చూపించమని కోరుతున్నాను. సర్వే చేయించి, ఒక scheme తయారు చేయించవలసి యున్నది. ముందుగా Reserve Bank తోనూ, ఫైనాన్సు కార్పొరేషన్ తోనూ మాట్లాడాలి. Foreign exchange arrangements direct గా చేయాలి. ఆ తరువాత Central Government దగ్గరకు వెళ్ళాలి అప్పుడు తప్పకుండా ఇది సాధ్యమవు తుంది. ఇప్పుడు పెట్టబోయే medium steel plant కు నేను వ్యతిరేకినిగాను. నా అభిప్రాయం ప్రకారం ఇటువంటివి నాలుగు స్థాపించాలి. రోజుకు 100 టన్నులుత్పత్తిచేసే ఫ్యాక్టరీ ఏమిటి? బొగ్గు, మాంగనీసు, ఇనుము — వీటి బ్రహ్మాండమైన నిధులు కలిగిన ఆంధ్రదేశంలో రోజుకు 100 టన్నులు ఉత్పత్తి చేసే plant ఏమిటి? ఇటువంటి ఫ్యాక్టరీలు నాలుగు స్థాపించాలి. ఒకవిధంగా చూస్తే ఇప్పుడు మన ప్రభుత్వం ఏర్పాటుచేయబోయే గట్టి ఉక్కు-ఫ్యాక్టరీవల్ల ఇంకా ఎక్కువలాభం వస్తుంది. దీనిని కేవలం precision instruments కు మాత్రమే ఉపయోగిస్తారు. నేను మొట్టమొదట మనవిచేసిన, రోజుకు 100 కోట్ల టన్నులు ఉత్పత్తిచేసే పెద్ద స్టీలుఫ్యాక్టరీ ద్వారా mild steel వస్తుంది కనుక అది structures కు పనికివస్తుంది. Tariff Board report లో ఐరన్, స్టీలు విషయంలో net profit 20% ఉండేటట్లు చేయాలని సిఫార్సు చేశారు. దొంగలెక్కలను అవతలపెట్టి నిజమైన లెక్కలను జాగ్రతగా చూస్తే జంషెడ్ పూర్ లోని తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీవారికి Tariff Board నిర్ణ యించిన 20% కు పైగానే లాభంవచ్చి వుంటుంది. అదేమీ తప్పుకాదు. చైనాలో ఈ నాడు steel విషయంలో 33% profit వుంటున్నది. పెద్ద యూనిట్లు 10 పెట్టినా 3 ఏండ్లలో డబ్బు తిరిగిరావాలనే ప్రాతిపదిక మీద

పెరుగుతున్నారు. 100 కోట్ల రూపాయలు పెట్టుబడిపెట్టి, **medium scale plants** కొరకు బడ్జటులో కనీసం 10 కోట్ల రూపాయలిచ్చినా కావలసినంత **elbow - room** ఉంటుంది. అనేకవిధాల వికసించడానికి అవకాశాలుంటాయి.

కేంద్రప్రభుత్వంయొక్క **industrial resources** 1950 కంటె ఈనాడు అంటే 10 సంవత్సరాలలో 8 రెట్లు పెరిగింది. **Industries** నుంచి **net dividend** రూపంగా **re-invest** చేయడానికి ఎంత ఆదాయం వస్తోంది అంటే- 1950 లో కంటె 1960 లో 8 రెట్లు పెరిగాయి. ఆవిధంగా మనకు లేవు. న్యాయంగా మనకు కూడా ఎక్కువ కావాలి. అందువల్ల మీడియం ప్లాంట్సు పెట్టండి. ఒకటి మాత్రమే కాకుండా నాలుగు **aim** చేయండి. కేంద్రం పెట్టాలని కేవలం వారి మీదనే విడిచిపెట్టేకంటే మీరు పెట్టండి. క్రొత్త **plants** కు కృషిచేసి రెండు సంవత్సరాలలో పని ప్రారంభించేటట్లు చేయడం పెద్ద కష్టం ఏమీకాదు. ఈ సందర్భంలో చాలా ప్రధానమైన విషయాన్ని తమ దృష్టికి తెచ్చి మరొక పాయింటుకు పోతున్నాను. క్రొత్తగా వచ్చిన పరిశ్రమల మంత్రిని చూస్తే, పాపం ఇదివరకు ఉంటూవచ్చిన పారిశ్రామిక మంత్రులు చాలా అసూయపడతారు. ఈయనకు అంతర్జాతీయ పరిస్థితులన్నీ అనుకూలంగా వున్నాయి. పరిశ్రమలన్నీ విస్తరించడానికి తగిన వాతావరణం ప్రపంచంలోని వెనుకబడిన దేశాలలోను, ముఖ్యంగా భారతదేశంలోను ఉంది. మూడవ పంచవర్ష ప్రణాళిక గర్భంలో ఉంది: మనం ప్రారంభించబోతున్నాము. అందువల్ల ఈరోజున మనకు ఎన్నో వనరులున్నాయి. అవి ఇదివరకు లేవు. రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభించినపుడు **foreign exchange** పరిస్థితి ఏమి అవుతుందో అని నానా అవస్థలు పడ్డారు. ఈరోజున ఇండియాకు ఏమి సహాయం చేయాలనే విషయం మీద ప్రపంచంలోని రెండు పెద్ద ఏనుగులు— అమెరికా ఒకటి, రష్యా ఒకటి- వారిద్దరి మధ్య పోటీ జరుగుతోంది. 'మేము సహాయం చేస్తాం' అంటే, 'మేము సహాయం చేస్తాం' అంటున్నారు. చివరకు ఎంతవరకు వెళ్లారంటే— మొన్న వోరోషిలోవ్ వచ్చినపుడు ప్లానింగ్‌లో **expert** అయిన కోజ్లోవ్ కూడా వచ్చి ప్లానింగ్ కమిషన్‌తో ప్రత్యేకంగా **out of the programme**— ఒక కార్యక్రమం వేసుకుని, చర్చ చేసుకుని మూడవ పంచవర్ష ప్రణాళిక రచనలో 1967 నాటికి **self-sustaining economy stage** కి చేరుకోవాలని ప్లానింగ్ కమిషన్ చెబితే, 'కాదు, **self - supporting stage** కి మీరు వెళ్లడానికి తగిన ప్లాన్ వేసుకుని, మీకు ఏమి కావాలో అడగండి ; మేము ఇస్తా'మని అన్నారు. అమెరికావాళ్లు కమిటీల మీద కమిటీలు, మెంబర్ల మీద మెంబర్లు ఇండియాకు ఇంకా ధారాళంగా ఉదారంగా సహాయం చేయాలని కోరుతున్నారు. ఒకటే తేడా—అమెరికా

వాళ్ళు 6% వడ్డీ తీసుకుంటున్నారు , 2½% వడ్డీ మాత్రమే రష్యావారు తీసుకుంటారు. 10 కోట్లు లాభంవస్తే 5 కోట్లు అమెరికావాడు పంచుకుపోతాడు. పార్టనర్ షిప్ పద్ధతిలో వాడు ఉంటాడు. 10 కోట్లు లాభంవస్తే 10 కోట్లు మనకు విడిచిపెట్టే పద్ధతిలో రష్యావాడు బేరం చేసుకుంటున్నాడు. దేశాన్ని పారిశ్రామికవంతం చేయడంలో చొరవ తీసుకుని పని చేయడం ఎట్లాగూ తప్పదు. ఆవిధంగా చేసేటప్పుడు మొదట సోవియట్ కాంపును tap చేయండి అది సాధ్యం కాకపోతేనే అమెరికన్ కాంపును tap చేయండి. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టులకై 'మీ అంతట మీరుగా' ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. రూర్కెలా స్థాపించినపుడు దాదాపు 70% వరకు foreign exchange కావలసి వచ్చేది. ఈ ఐదు సంవత్సరాలలోను భారతదేశంలో machinery making అభివృద్ధి చెందిన తరువాత బహుశా 50% లోపలనే foreign exchange సరిపోతుంది. పూర్వపు పారిశ్రామిక మంత్రులకు లేని ఈ అవకాశం ఈ పారిశ్రామిక మంత్రికి వచ్చింది కనుక దానినికూడా ఉపయోగించు కోవాలని కోరుతున్నాను. నాగార్జునసాగర్ వల్ల మనకు 40 లక్షల ఎకరాలకు సహాయం జరిగినప్పటికి, సమగ్రంగా చూచినట్లయితే ఆర్థిక విధానాన్ని self-generating stage కి తీసుకువెళ్ళలేదు. ఈ లోపాన్ని మంత్రిగారు తమ హయాంలో తొలగించినట్లయితే తప్పకుండా ఆంధ్రరాష్ట్రం self-generating stage కి వెడుతుందని మనవిచేస్తున్నాను. ఎరువుల ఫ్యాక్టరీని ఒకటి పెడుతున్నారు, చాలా సంతోషం—చాలా ఆలస్యంగా పెడుతున్నప్పటికి చాలా సంతోషం. అగ్రికల్చర్ విషయంలో అది self-generating అయినప్పటికి steel వలె మొత్తం economy నే self-generating చేసే స్వభావం అందులో లేదనే విషయం గమనించి దానికి కూడా కనీసం ఆపాటి శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. మరొక వాదన ఉంది—ఇప్పటికే steel ఎక్కువైపోయింది; మనం ఉపయోగించుకొనకపోతే ఎవరైనా కొంటారో లేదో అని, అటువంటి భయం ఏమీ లేదు. ప్రయివేటు రంగానికి అమ్మకుండా రాష్ట్రప్రభుత్వం నిర్వహించే ప్రాజెక్టులనే feed చేయాలంటే దానికే ఒక పెద్ద steel ప్రాజెక్టు అవసరమవుతుంది. కావాలంటే అంకెలను కూడా ఇవ్వగలను; అధ్యక్షులు బెల్లుకొట్టారు కాని, రాష్ట్రప్రభుత్వం సెక్టరులోనే steel consumption లెక్క వేసుకోండి. దానికే ఒక steel plant కావాలి. కాస్టిక్ సోడా అనేది కెమికల్సులో చాలా ప్రధానమైనది. దానిని ఆంధ్రరాష్ట్రంలో చాలా వాడుతున్నాము. వాడడానికి అవకాశం ఉంది. అంతకుమించి ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంది. ప్రభుత్వానికి సరియైన దృష్టి లేకపోవడంవల్ల ఎన్నో బస్సులను miss అయినట్లే ఈబస్సు miss అయినది, రాజమండ్రిలో పేపర్ మిల్లు ప్రాజెక్టును పెంచడానికి ఒకకోటి రూపా

యలు శాన్క్షన్ చేసారు. దానికి కాస్టిక్‌సోడా కావాలి. వెంటనే కొవ్వూరులో ఒకటి ప్రయివేటు రంగంలో తయారవుతున్నది. దానికే పరిమితమై చిన్న స్థాయిలో అది తయారవుతున్నది. దానితో తృప్తిపడకండి. 'మీరు' శ్రీకాకుళం జిల్లాకు పొండి; తూర్పు గోదావరిజిల్లాకు రండి; బోలెడంత ఉప్పు ఉత్పత్తికి అవకాశాలున్నాయి. కాస్టిక్ సోడాను భారతదేశంలో ఇప్పటికే అనేకకోట్ల రూపాయలకు దిగుమతి చేసుకుని foreign exchange నష్టపోతున్నాము, కనుక కాస్టిక్‌సోడా ప్లాంటును పెట్టినట్టయితే ఎంతో foreign exchange ని save చేసినవారు అవుతారు. ఆంధ్రరాష్ట్రంలో వనస్పతి, పేపరు, సోపులు మొదలైన పరిశ్రమలు పెరుగుతున్నాయి. *వాటికి అన్నింటికి అది కావలసి ఉంటుంది. మరొకవిషయం; చిన్న పరిశ్రమల విషయమై మంత్రిగారు చాలా విషయాలు చెప్పారు. ఒక్క మల్బరీవిషయం నేను మనవి చేస్తున్నాను. అరకు వాలీలో మల్బరీనిపెంచి సిల్కును ఉత్పత్తిచేసే అవకాశాలు అపారంగా ఉన్నాయని వారు మనవిచేసారు. ఈ విషయాన్ని 50 సంవత్సరాల క్రిందటనే గమనించాము. మనకు స్వరాజ్యంవచ్చిన 13 సంవత్సరాలలో చేసిన కృషివల్ల 3 అంగుళాలైనా ముందుకు పోయామో లేదో నమ్మకంలేదు. అక్కడ ఉండే వారంతా tribes. వారికి ఎకరానికి రు 50 లు ఇస్తాము అన్నంతమాత్రాన వారు ముందుకువచ్చి మల్బరీతో సస్యశ్యామలం చేస్తారని అనుకోవడం పొరపాటు, కనుక ఈ విషయంలో రెండు సూచనలు నేను చేస్తున్నాను. రెండింటిలో ప్రధానమైనది state farm ఒకటి పెట్టండి 250 ఎకరాలో 500 ఎకరాలో తీసుకుని; అందులో మల్బరీని పెంచి సిల్కును తయారుచేయడానికి ఫిలేచర్ మిల్లునుకూడా పెట్టినట్టయితే foreign exchange ఎంతో save అవుతుంది. అపారంగా foreign exchange దీనికై ఖర్చు అవుతోంది. రెండవసూచన— అక్కడ చుట్టూవుండే ప్రజలకు ఆకర్షణ లేకపోయినా, సిల్కు ఉపయోగించి సిల్కు నేసే ప్రాంతాలు మనరాష్ట్రంలో తూర్పు గోదావరి జిల్లాలోను అనంతపురం జిల్లాలోను తెలంగాణాలోని రెండుమూడు జిల్లాలలోను వున్నాయి. అక్కడవుండే వీవర్సుకు టి. ఏలు, డి. ఏలు free గా grant చేసి అక్కడకు వెళ్ళిన తరువాత వారికి ఒకటి, రెండు ఎకరాలు free గా grant చేస్తే తప్పకుండా పరిశ్రమలో 50 సంవత్సరాలలోను చుట్టుప్రక్కల tribes సాధించలేనిది ఇక్కడనుంచి వెళ్ళినవారు సాధిస్తారు. దీనిని మనస్సులో పెట్టుకోవాలని కోరుతున్నాను. ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

*డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి (వికారాబాద్-జనరల్) : అధ్యక్షా, పరిశ్రమలకు సంబంధించిన విషయాలను గురించి ఒక సుదీర్ఘమైన ఉపన్యాసం మనం ఇంత సేపూ విన్నాం. మన దేశంలోని ఆర్థికపరిస్థితిని, వ్యవస్థను బాగు చేయాలనే

ఆకాంక్షగల వారందరు ప్రత్యేకంగా మన రాష్ట్రానికి వ్యవసాయాభివృద్ధితో సరిపోదు, పరిశ్రమల అభివృద్ధి ప్రత్యేకంగా కావలిసిన అవసరం ఎంతైనా ఉందనే సంగతి గుర్తించినదే, మంత్రిగారు మన కందజేసిన ఉపన్యాసంలో ఈ విషయమై స్పష్టంగా చెప్పారు. నిజానికి ఈ ప్రభుత్వం కాని మరొక ప్రభుత్వం కాని ఈ విషయం గుర్తించకుండా నిర్లక్ష్యంచేసి **feudal** విధానంతో ఈ వ్యవహారాలు చేస్తున్నదా, లేక వారికి ఏమైనా సాధకబాధకాలుంటే వాటిని సడలింపు చేయడానికి అవకాశాలు ఏమైనా ఉన్నాయా అనే ఆలోచనతో ఇక్కడ మనం సలహాలు చెబితే ఈ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి ఉపయోగపడుతుందేమో అనే ఆలోచనతోనే నేను కొన్ని సూచనలను సలహాలను ఈ సందర్భంలో మనవిచేయ దలచుకున్నాను.

ఏ రాష్ట్రంలో అత్యధిక జనసంఖ్య వ్యవసాయం పైన ఆధారపడి ఉంటుందో తప్పనిసరిగా అక్కడఉండే ప్రభుత్వం అయితేనేం, ప్రజా నాయకులైతేనేం, వారు బియ్యంధర, రైసుమిల్లుల కోటాలతోనే చస్తూ సతమతం అవుతూ అవస్థపడుతూ ఉంటారు. అందుకని మంత్రిగారు చెప్పినట్లు మన రాష్ట్రంలో యీనాడు పరిశ్రమలు చాలాకొద్దిగా ఉన్నప్పటికీ 80% కి మించి రైసుమిల్లులు, హాల్లర్లు ఉండవచ్చు. నాకు తెలిసినంతవరకు మొత్తం భారత దేశంలో ఇంతకన్న అధ్వాన్నస్థితిలో లేనంత అధ్వాన్నస్థితిలో ఏరాష్ట్రమైనా ఉన్నదా అంటే బహుశా మన ప్రక్కన ఉన్న ఒరిస్సా ఒకటి ఉందనిపిస్తున్నది. చివరకు అస్సాంలో కూడా, మిగతా అన్ని రాష్ట్రములకంటె ఏమీ లేకుండా కష్టపడుతున్నామనుకునే కేరళరాష్ట్రంలో కూడా కావలసినన్ని అవకాశాలున్నాయి. పరిశ్రమల అభివృద్ధికి అవకాశాలు కల్పిస్తున్నారు. ఈనాడు అట్టి అవకాశాలు ఎందుకు కల్పించడంలేదని కేంద్ర ప్రభుత్వానికి మనం చెప్పడంలో ఇది ఒకరకంగా ప్రాంతీయతత్వంతో, చిన్నచూపుతో, **narrow-mindedness** గాచెబుతున్నాం అని ఎవరైనా చెప్పడానికి పూనుకుంటే అది వారి సాహసం అవుతుందని నేను చెప్పడానికి పూనుకుంటున్నాను. నిజానికి ఈనాడు మన మొత్తం రాష్ట్రంలో వ్యవహారాలు సరియైన పద్ధతిని జరగాలి, **regional imbalance** ఉండకూడదు అనే సంగతి ఈనాడు ప్లానింగు కమిషనువారికి, కేంద్ర ప్రభుత్వంవారికి చెప్పడం, అపార్థంగా చెప్పే అధికారం వారికి ఏముందని నేను వారికి సవాలుచేస్తున్నాను. **Southern Regional Development Council** పరిశ్రమల అభివృద్ధి గురించి ఆలోచనచేసేటప్పుడు 1958 అక్టోబరులో స్పష్టంగా చెప్పారు. కేంద్రప్రభుత్వమువారు కూడా "ఈ విషయంలో మేము గుర్తిస్తున్నాం, మూడవ ప్రణాళిక తయారుచేసేటప్పుడు జాగ్రత్త వహిస్తాం" అని వారు హామీఇచ్చారు. మూడవ పంచవర్ష ప్రణాళికకు ఒక రకమైన తుది

స్వరూపం కలిగించబడినది. అప్పటికే అంకెలు తయారుచేయబడ్డాయి. ఇక్కడ రాష్ట్రింలో, అక్కడ కేంద్రంలో working groups గా ఏర్పడి కొన్ని వివరాలు సేకరించారు. ఈ విధముగా అంగీకరించకపోతే మాత్రం regional imbalance పోగొట్టే ప్రయత్నం కేంద్రప్రభుత్వము, ప్లానింగ్ కమీషనువారు చేసినారనే పేరు వారికి దక్కించుకోలేరని యీ పూట ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యునిగా కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికగా నేను మనవిచేయదలచుకున్నాను. ఇది వారి దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. అందుకని Southern Regional Development Council వారు 1958 అక్టోబరు మాసములో చేసిన తీర్మానం నేను సభ ఎదుట, మనవిచేస్తున్నాను.

Committee has submitted their report. If that report is available with the Government, I am sure the rate will be there, the required quantity will be there; and when rate and quantity are there, steel plants will come, heavy industries will come and the synthetic drug plant will also come. As you have rightly said, Sir, foreign exchange position also will improve. But why is it that Andhra Pradesh has not got them? We lag behind because the private sector is not able to establish its industries. Coal is inferior in quality and is costly. Unless you create conditions favourable for the location of industries, there is no good of only thinking and planning to have heavy industries. We must create these conditions. When we create these conditions, I am sure, the industries are at our hand—at our command. If these conditions are created, and if Rs. 120 crores are allotted as the Government envisaged, I think Andhra Pradesh will be too glad to receive it and too fortunate to spend it in the Third Five Year Plan.

Sir, I have no doubt that the energetic Government of Andhra Pradesh will not lag behind in establishing factories. I do not feel that I should take the time of the House in saying what factories they should establish. Enough material is there, all data and statistics are there and they can select and give priorities to such industries as they choose. Now, Sir, as I said, it depends upon the conditions that you create for the growth of industries. For the growth of big industries, the condition mainly is the supply of electricity. But, for small scale industries, I say Sir, the conditions are finance, training of men, supply of material, strengthening the department with experts in different fields, establishment of industrial cooperative banks, establishment of marketing corporation with chain stores, etc. Under the State aid to industries, they are giving only Rs. 25 lakhs. They must raise it to Rs. 40 lakhs in the Third Five Year Plan.

Now, Sir, they have got some industrial estates, But the private sector takes time to obtain licence to establish industries in such estates. Therefore, I would suggest that the Government should establish the industries themselves, run them for some time and then hand them over to private industrialists, to avoid delay

and to avoid difficulties which a private man has to face. So, under the State aid to industries if this policy is adopted, I think it will help us very much.

I could say that there are enough handicrafts here My hon. friend Sri Dawar Hussain has justly said that we have several funds from several Boards. If they are all pooled together and channeled from one centre, you would be not only avoiding duplicacy, you would be not only avoiding waste of time, but I think you will be helping the needy man at the needy hour.

There is one more thing about unemployment and under employment. This can be overcome to a large extent by cottage and small scale industries. Enough has been produced and enough money has been spent under the Khadi and Village Industries Board. They have been able to spend Rs. 50 lakhs last year and Rs. 125 lakhs are at their disposal. They should be given a greater help. But one thing is that there are institutions here, there are trusts here, there are certain industries here under both limited concerns and co-operative stores, and Government is trying to encourage them. I am very glad that they encourage them by receiving their material, just as they receive handloom cloth. But one thing is that they ask for tenders. Khadi industry is such that I know my own trust is giving them Rs. 30 lakhs worth of cloth per year for Andhra Pradesh and I am giving employment to so many people on this Amber Charkha and other Charkas. But yet we are asked by Government to quote tenders as if we are profit making concerns, and try to make each of us to compete or to contest among courselves. The Government should, I think revise that policy. Instead, they should call for the rate of production, cost price and its break-up and then try to settle as to what quantity should be indented from one and what quantity should be indented from another institution.

In the end, Sir, if the Government wants to have all the Rs. 210 crores, they cannot get it by taxation. Taxation has reached the saturation point and we cannot get any thing from it. They cannot get much from agriculture, because we have got limited land. But industry is such which will give them easy returns, industry is such which will give them quick returns

and therefore, as you yourself have said, Sir, much importance and responsibility must here and now be laid on establishing the small scale industries and also the heavy industries.

Thank you, sir,

*శ్రీ ఎన్. వెంకయ్య (అద్దంకి) : అధ్యక్షా, మనరాష్ట్రంలో పరిశ్రమలు ఎంతో వెనుకబడి వున్నవి. చేయవలసిన ప్రయత్నాలు వున్నవని చెప్పారు కాబట్టి పరిశ్రమల ఆవశ్యకతను గురించి నేను ప్రత్యేకంగా యిప్పుడు చెప్ప వలసిన అవసరం లేదనుకుంటాను.

పరిశ్రమలు ఏవిధంగా పెంచవలయునను విషయమును జాగ్రత్తగా ఆలోచించినప్పుడు విరివిగా మనరాష్ట్రంలో పరిశ్రమలను నెలకొల్పుకోవ డానికి ఆటంకాలు ఏమీ లేవని నేను అనుకుంటున్నాను. ఈ రాష్ట్రంలో రెండు పరిశ్రమలు బాగుగా అభివృద్ధిచెంది వున్నవి. మొదటిది బియ్యంమిల్లులు — రెండవది సిమెంటు పరిశ్రమ. ఇవి యీవిధముగా అభివృద్ధిచెందడానికి కారణం ప్రభుత్వం పెట్టుబడివలనకాదు. ప్రభుత్వంయొక్క జోక్యంవలనకాదు. ప్రైవేటు పారిశ్రామిక శక్తివలననే అవి అంతగా పెరిగాయి. బియ్యంమిల్లుల విష యంలో, అది చిన్నపరిశ్రమగా ఎన్నోచోట్ల అభివృద్ధి చెందింది.

రెండవది — సిమెంటు. ఈరోజున గవర్నమెంటు కంట్రోలు, నిబంధ నలు యివి అడ్డంరాకపోయినచో 2-8-0 రూపాయలు తాము పొందుతూ బస్తా ఒకటికి 3-8-0 రూపాయలు విరివిగా సరఫరా కావటానికి అవకాశ మున్నది. ఈరోజున గవర్నమెంటు నిర్ణయించిన రేటుకన్న రు. 0-4-0, 0-8-0 లు తక్కువగా పోటాపోటీలుపడి సిమెంటును అందచేస్తున్నారు. పైగా ఆ పరిశ్రమలో వుత్పత్తి అధికమై వినియోగం తక్కువ అవుతుందనే భయంతో వుత్పత్తిని తగ్గించడానికి మిల్లు యజమానులు ప్రయత్నిస్తున్నారు. అలాగే యితర పరిశ్రమలుకూడా వర్ధిల్లకపోవడానికి కారణములు కనిపించడంలేదు. అయితే ప్రభుత్వం కల్పిస్తున్న ఆటంకాలుమాత్రం వీటి వీటి అభివృద్ధికి నిరో ధాలు అవుతున్నవి. ఈరోజున చక్కెర ఫ్యాక్టరీలకు యింకా మరికొన్ని లైసె న్సులు మంజూరు చేయగలిగితే చక్కెరకూడ విరివిగా వుత్పత్తి కావడడానికి అవకాశముంది. అలాగే బట్టల పరిశ్రమకూడ కొన్ని అవకాశాలు కల్పిస్తే అదికూడా ఎంతో అభివృద్ధి చెందుతుంది. చక్కెర పరిశ్రమ గురించి శ్రీ సత్య నారాయణగారు (ప్రస్తుతం అధ్యక్ష స్థానములో నున్నవారు) స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వం అనుకున్నపనులకు ఎంతో ఆలస్యమవుతున్నపని, ప్రైవేటు వ్యక్తి తలచుకుని సంవత్సరం, సంవత్సంనరలో నిర్మింపగలిగినాడు అన్నారు. అలాగే చక్కెర ఫ్యాక్టరీల వ్యవహారంలో కూడ జరుగుతున్నది. ఈరోజున

ప్రైవేటు వ్యక్తులకు అవకాశాలు విరివిగా యివ్వగలిగితే త్వరలోనే మనకు కావలసిన దానికంటె చక్కెర వుత్పత్తి పెరుగుతుందని మనవిచేస్తున్నాను. అలాగే బట్టల పరిశ్రమకూడా.

ఖాదీబోర్డు వుంది. ఒకకోటి 25 లక్షలు యిస్తున్నారని అన్నారు. అయితే దానిపై తగు అజమాయిషీని తీసుకోనక పోవడం, ప్రభుత్వ అక్కౌంటెంట్ ద్వారా అభివృద్ధిని ఎప్పటికప్పుడు పరిశీలన చేయించక పోవడం చాలా లోటుగా వుంది, ఈ రోజున దేశములో నూలు విరివిగా వుత్పత్తి కాగలిగితే, చౌకగా, లాభకరంగా వుత్పత్తి కాగలిగితే బట్టల పరిశ్రమ విపరీతంగా అభివృద్ధి చెందుతుందనడంలో ఆశ్చర్యంలేదు. లక్ష రూపాయల రాట్నం కావాలని వెనక ఒక సారి ప్రకటించారు. సాంకేతికవిజ్ఞానం ఎంతో పెరిగిన యీరోజుల్లో ప్రయత్నం చేస్తే తగిన రాట్నం రాకపోదు. ఇప్పుడు అంబర్ చరఖాతో వడకడంలో సులభతవున్నా, ఏకడంలో వచ్చే యిబ్బందిమాత్రం విపరీతం, చాలా ఆలస్యం. అందువలన అది గిట్టుబాటుకాని స్థితిలోవున్నది. ఆలాగే మామూలు రాట్నము కూడ గిట్టుబాటులో లేని స్థితిలో వున్నది. అది గిట్టుబాటు అయ్యేట్లుగా కావలయునంటే యింకా సాంకేతికమైన మార్పు అవసరం. దానితోబాటు నూలు విరివిగా వుత్పత్తి అయినట్లయితే తక్కువ శ్రమతో ఎక్కువ ఆర్జించడానికి, ధరకూడా తగ్గడానికి అవకాశం వుంటుంది. ప్రభుత్వం కూడా ఎక్కువ భారం వహించవలసిన అవసరం ముందుముందు పోతుంది. ప్రభుత్వం యీ రాట్నము యొక్క మార్పుకొరకు ప్రయత్నించక పోవడం దురదృష్టకరం. ఇంత డిపార్టుమెంటు యొక్క పెరుగుదల అనవసరమని నా అభిప్రాయం. అలాగే యితర పరికరాల విషయంలో కూడా ప్రభుత్వం డబ్బుపెట్టడానికి అవకాశాలు లేవని అనుకోనడం జరుగుతున్నది. కాని ప్రైవేటు వ్యక్తులే గాక, ప్రభుత్వము కూడా కొంత జాగ్రత్త వహిస్తే తమ డబ్బును పరిశ్రమల పెట్టుబడికి వినియోగించుకోనడానికి, ఎన్నో అవకాశాలున్నవి. ఈ రోజున ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా అభివృద్ధి చెందిన మోటార్ ట్రాన్స్‌పోర్టును తాము తీసుకోనడానికి ప్రయత్నించడమేమిటి ? అది స్వయంపోషకం కాదా ? దానికి కొంత పెట్టుబడి పెట్టారు. పైగా లాభాలు రావడం లేదని, రావని భయంతో అదనంగా 5 న. పైసలు పెంచడము ద్వారా ప్రయాణీకులను బాధపెడుతున్నారు. దానిని అలాగే వుంచి, ఆ పెట్టుబడిని యింకోక పరిశ్రమపైపు కేంద్రీకరించి వుంటే ఎంతో బాగుండేది. పోనీ ప్రైవేటు పారిశ్రామికులుకంటే యిప్పుడు ఎక్కువ ఆర్జించ గలుగుతున్నారా ? అంటే లేదు. ఒకవేళ ప్రైవేటు వ్యక్తులు కార్మికులను సరిగా చూడరనే భావం వుండినట్లయితే ప్రభుత్వము అటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు జోక్యం కలిగించుకోనవచ్చును గదా ! అలాగే సిరిపూర్ పేపర్

మిల్ విషయము, యితర పరిశ్రమల గురించి యింతకముందు వుపన్యాసాలు చెప్పారు.

నాకుయిచ్చిన సమయిములో మరల వాటిగురించి చెప్పడానికి సమయం సరిపోదనుకుంటాను. అయిదు సంవత్సరాలలో ప్రభుత్వం 40 కోట్లనుండి 82 కోట్లకు తన ఆదాయాన్ని పెంచుతున్నప్పుడు ఎందువలన యింకా పరిశ్రమలను రెండింతలు, మూడింతలు పెంచుకోలేక పోయింది? ఎందువలన పరిశ్రమలకు చాలా స్వల్పమొత్తం వినియోగించారు! ఏ పరిశ్రమకైతే ప్రైవేటువ్యక్తులు ముందుకురారో వాటిని ప్రభుత్వమే చేబట్టి వుత్పత్తి చేయవలయును. ఆవిధంగా మనదేశమునకు కావలసిన అనేకమైన వాడకం వస్తువులు తయారు చేసుకొన వచ్చు. నూనెలలో వేరుసెనగనుండి అన్నిరకాలైన నూనెలు వుత్పత్తి అవుతవి. పొగాకు వుత్పత్తి అవుతుంది. దానిద్వారా సిగరెట్టు ఫ్యాక్టరీలు ఏర్పాటుచేయ డానికి అవకాశముంది. తమశక్తిని పెంచుకోలేనప్పుడు ప్రైవేటు పారిశ్రామిక శక్తినయినా పెంచడానికి తీవ్రంగా కృషిచేయడం అవసరం.

ప్రయివేటు వ్యక్తు లెందరెందరో ముందుకు రావడానికి తయారుగా ఉన్నారని తెలుస్తున్నది. ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తేకదా! పైగా తగిన పెట్టుబడి, శక్తిలేనపుడు షేరు కాపిటల్ వసూలు చేసినతరువాత 40 వంతులో 50 వంతులో తరుగు అయినప్పుడు ప్రభుత్వం వారిని ఆదుకోగలిగితే ఇంకా పరిశ్రమలు పెరగడానికి అవకాశాలుంటాయి కదా! మాపార్టీకి సంబంధించి నేను ఒకన్నే మాట్లాడుతున్నాను. మాప్రత్యేక సిద్ధాంతాలను తెలియచేయడానికి ఈ కొద్దిపాటి time ఇస్తే ఎట్లా? ఇందులోనే మా అభిప్రాయాలను ఎట్లా వివరించగలనో అర్థం కావడంలేదు.

**టెంపొరరీ చేర్మెన్ (శ్రీ పి. సత్యనారాయణ) :** నేను ఈ విషయంలో అస్వతంత్రుణ్ణి, స్పీకరుగారు time కేటాయించి నాకు లిస్టు ఇచ్చారు.

**శ్రీ ఎన్. వెంకయ్య :** థాంక్సు.

***శ్రీ జి. రామలింగం (జనగాం-రిజర్వ్‌డ్) :** అధ్యక్షా, ఈవేళ కుటీర పరిశ్రమల విషయంలోను భారీ పరిశ్రమల విషయంలోను ఎక్సైజ్ విషయంలోను డిమాండ్లు move అయినాయి. కుటీర పరిశ్రమల విషయంలో మన రాష్ట్రం చాలా ముందంజ వేసినది. అందుకై లక్ష్మణ్ గారు తదితరమంత్రులు 10 సంవత్సరాలనుంచి చాలా సేవచేసారు. కుటీర పరిశ్రమల విషయంలో చాలా పని చేసినవారే మంత్రిగా వచ్చారు కాబట్టి మాకు చాలాఆశ ఉంది. చేనేత విషయంలో- హరిజనులు కూడా నేత వృత్తిని చేసుకుంటున్నారు. ఎక్కువగా నల్గొండజిల్లాలో- అక్కడ దాదాపు 5 వేల మగ్గాలున్నాయి. ముఖ్యమంత్రి

గారితో మాట్లాడినపుడు ఆంధ్రలో కూడా హరిజనులు నేత వృత్తిని అవలంబించి తంత్రులనుంచి మంచిగుడ్డలు నేయడాన్ని నేర్చుకుంటారని చెప్పారు. తెలంగాణాలోమాత్రం హరిజనులు ముతకగుడ్డనే నేస్తూ మంచిగుడ్డలను నేయకుండా ఉండినందువల్ల పనిచేసినదానికి తగినట్లుగా లాభంలేకుండా పోతున్నది. కాబట్టి ఒక ట్రయినింగ్ క్లాసును ఏర్పరచి హరిజనులు మంచిగుడ్డలను నేయడాన్ని నేర్పించడానికి సదుపాయం కల్పిస్తారని ఆశిస్తున్నాను. ఈ విషయంలో చేనేతవారికి ఏ సౌకర్యాలు కల్పిస్తున్నారో అదేవిధంగా సౌకర్యాలు కల్పిస్తారని ఆశిస్తున్నాను. తెలంగాణాలో హరిజనులకు సంబంధించి నల్గొండజిల్లాకు చాలా ప్రాముఖ్యతఉంది. అక్కడ **weavers' colonies** కు సంబంధించి ఒక **centrally sponsered scheme** ను పెడితే బాగుంటుంది. 470 వేల రూపాయిలు ఇండియా గవర్నమెంటు వారు ఇస్తున్నారు కాబట్టి దానిని నల్గొండ జిల్లాలో పెట్టినట్లయితే బాగుంటుంది. ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. జనగాంలో ఒక కాలనీ కట్టించాము. ఇపుడు మూడులక్షలు వ్యయం చేసాము. 120 వేల రూపాయిలు సబ్సిడీగా రావలసిఉంది. ఇంతవరకు 40 వేల రూపాయిలే వచ్చాయి. ఇంకా 80 వేల రూపాయిల సబ్సిడీ రావలసి ఉంది. ప్రభుత్వం ఏమంటారు అంటే- ఇది ఇండియా గవర్నమెంటువాళ్లు ఇవ్వవలసింది; మేము పూచీ తీసుకోడానికి లేదు అంటారు. అంతా పూర్తి అయినది; కంట్రాక్టర్లకు డబ్బు ఇవ్వవలసి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని తప్పకుండా సబ్సిడీ ఇస్తారని ఆశిస్తున్నాను.

**శ్రీమతి శాంతాబాయి (కల్వకుర్తి - జనరల్)** : కోరం లేదు.

*(Quorum bell was rung)*

**శ్రీ జి. రామలింగం:** సబ్సిడీ ఇవ్వటంలో జాప్యం జరుగకుండా ప్రభుత్వోద్యోగులు శ్రద్ధ తీసుకుంటారని మనవి చేస్తున్నాను. కో-ఆపరేషన్ డిపార్టుమెంటు నుంచి రిజిస్ట్రేషన్ జరగాలని కొంతమంది మిత్రులు చెప్పారు. ఇపుడు రిజిస్ట్రేషన్ ఇన్‌డస్ట్రీ డిపార్టుమెంటునుంచి జరుగుతోంది కాబట్టి త్వరగా జరుగుతోంది. కోఆపరేటివ్ డిపార్టుమెంటులో రిజిస్ట్రేషన్ జరగాలంటే ఆరు నెలలు కాదు, సంవత్సరమైనా చాలడంలేదు. అందుచేత ఈ విషయంలో ఏమీ **change** లేకుండా ఇప్పుడున్నట్లే ఉంచితే బాగుంటుంది. మరొకవిషయం, మన రాష్ట్రంలో జనగాంలోను వరంగల్‌లోను **castor oil crushers** ఉన్నాయి. వాటిపై నలుగురు పనిచేస్తారు; 8 మంది ఆడవాళ్లు పనిచేస్తారు. ఒక్కొక్క గ్రామంలో 20, 30 **crushers** వున్నాయి. ఖాదీ, విలేజ్ ఇన్‌డస్ట్రీస్ బోర్డువారు ఏమంటారంటే—ఇది మా స్కీముల్లోనికి రాదు: వారికి గ్రాంటు ఇవ్వడానికి లేదు; అప్పు ఇవ్వడానికి లేదు అంటారు. ఇక్కడ ఇన్‌డస్ట్రీస్

డిపార్టుమెంటువారు 'మేము ఇవ్వడానికి లేదు' అంటారు. దీనిపై శ్రద్ధ తీసుకుని ఖాదీ, విలేజి ఇన్‌డస్ట్రీస్ బోర్డువారితో 'షామిల్' చేస్తే బాగుంటుంది. వేల మంది వీటివల్ల బ్రతుకుతున్నారు. వెయ్యిరూపాయలు గ్రాంటుగానో, అప్పుగానో ఇస్తే 10, 15 కుటుంబాలు బ్రతుకుతాయి. ఇటువంటివి ఆలేరు, భువనగిరి జనగాంలో వున్నాయి. వారిమీద ఎంతో వత్తిడి తెస్తున్నారు—సహకార సంఘాలుగా పెట్టకపోతే మీనుంచి సేల్సుటాక్సు తీసుకుంటామని అంటున్నారు. ఖాదీ, విలేజి ఇన్‌డస్ట్రీస్‌బోర్డు తరఫున అయినట్లయితే సహకారసంఘాలు **exempt** అవుతాయి. ఈ విషయమై మంత్రిగారు శ్రద్ధ తీసుకుంటారనే నమ్మకం నాకు ఉంది. కుమ్మరి, కమ్మరి, వండ్రంగం మొదలైన చిన్నవృత్తులవారున్నారు. వారికికూడా కో-ఆపరేటివ్ సంఘాలను పెడితే బాగుంటుంది. ఆ విధంగా సొసైటీలను పెట్టి ఎక్కువ డబ్బును స్మాల్‌స్కేలు ఇన్‌డస్ట్రీస్ క్రింద ఖర్చు పెడతారని ఆశిస్తున్నాను. తెలంగాణాలోని ఎక్సైజ్ వ్యవహారం ఒకటి ఉంది. ఆంధ్రప్రాంతంలో ప్రొహిబిషన్ పెట్టారు. కాని తెలంగాణాలో ఇంతవరకు పెట్టలేదు. పెట్టనందువల్ల బీదవారందరు ఇక్కడ కల్లు త్రాగుతున్నారు. ఆ విధంగా 5 కోట్ల రూపాయిలు కప్పం కడుతున్నారు. 5 కోట్ల రూపాయిలు ఈ విధంగా వస్తూంటే బీదవారికి ఒక కోటియో, అరకోటియో ఖర్చుచేసి ఎంతో సహాయం చేస్తామని అంటున్నారు. హరిజనులు, బీదవారు త్రాగి 5 కోట్లు రూపాయిలను ఇస్తూంటే వారికి ఏమి తిరిగి ఇస్తున్నారు అని సవాలు చేస్తున్నాను. బీదవారు త్రాగి 5 కోట్ల రూపాయిలను ఇస్తూంటే ఆ డబ్బును సద్వినియోగ పరుస్తున్నారా అని అడుగుతున్నాను. ఈ వ్యవహారంలో శ్రద్ధ తీసుకుని పూర్తిగా ఎక్సైజ్ **exempt** అయినా చేయండి: ఏదోవిధంగా వస్తున్నదికదా అంటే 5 కోట్ల రూపాయలు తెలంగాణాలోనే ఖర్చుపెట్టాలని మనవిచేస్తున్నాను. 500, 1000, 2000 రూపాయిలు ఎక్సైజ్ బాకీలు ఉండి పోయిన వాళ్లున్నారు, వారందరు బీద గమళ్ళవారు. అన్యాయంగా వారి ఆస్తిని వేలం వేస్తున్నారు. ఎన్నో రిప్రజెంటేషన్లు వస్తున్నాయి. ఇంతవరకు దీనిపై ఏమీ శ్రద్ధ తీసుకోలేదు. ఇంతకుముందు ఎక్సైజ్‌మంత్రిగా వున్న రంగారెడ్డిగారు 7 వ సర్క్యులర్ అని ఒకటి జారీచేసి వెయ్యి, రెండువేలు అప్పు ఉన్నవాళ్ళ విషయంలో వారికేమీ ఆస్తి లేనప్పుడు భుక్తికిలేదు కాబట్టి వారిని విడిచిపెట్టి పెద్దవాళ్ళనుంచే వేలంవేసి తీసుకోవాలని అన్నారు. అటువంటి దేమీ జరుగలేదు. ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞత తెలియజేస్తున్నాను.

***శ్రీ బి. జి. ఎం. ఎ. నరసింహారావు (కనిగిరి)**: అధ్యక్షా, పరిశ్రమల పద్దును సపోర్టుచేస్తూ మాటలాడుతున్నాను. మన ప్రభుత్వం చిన్న పరిశ్రమల విషయమై ఇతోధిక కృషి చేస్తున్నది. ఈమధ్యనే ఇండస్ట్రియల్

ఎస్టేట్సు స్థాపించారు. ఒక్కొక్కటి మూడు లక్షల రూపాయల ఖర్చుతో స్థాపించారు. పెద్ద భవనాలను చక్కగా ఆధునిక పద్ధతులలో నిర్మించారు. చాల ఖర్చులో కట్టారు. అన్నీ ఖాళీగా ఉన్నాయి. అంత ఖర్చుతో కట్టిన "ఏ" యూనిట్‌కి 750 రూపాయలు, "బి" యూనిట్‌కి 350 రూపాయలు, "సి" యూనిట్‌కి 150 రూపాయల చొప్పున విపరీతంగా అద్దె నిర్ణయించేశారు. హెచ్చు ఖరీదుతో కట్టడం ఎందుకు? అంత హెచ్చు అద్దె నిర్ణయం చేయడం ఎందుకు? అంత హెచ్చు అద్దె ఇచ్చుకుని చిన్న పరిశ్రమలను ఎవరు పెట్టుకోగలుగుతారు? అది ఎవరైనా పరిశీలించారా? 30 లక్షల రూపాయలు ఒక్క భవనాలమీద వెచ్చించడమా? ఎం. బి. షెడ్సు జింకు రేకులతో కట్టి కేరళలో ఇండస్ట్రియల్ ఎస్టేట్సు పెట్టుకొన్నారు, తక్కువ అద్దెకు అనగా ఇక్కడ "సి" యూనిట్‌కు ఎంత పుచ్చుకుంటున్నారో అక్కడ డబుల్ "ఏ" యూనిట్‌కి అంత పుచ్చుకుంటున్నారు. అక్కడ పరిస్థితికి పూర్తిగా విపరీతంగా ఇక్కడ పరిస్థితి ఉంది. అందుకని ఇక్కడ చిన్న పరిశ్రమలు పెట్టడానికి అనుకూలంగా లేదు. రెండవది, ఇండస్ట్రియల్ యూనిట్లకు వచ్చేవారిని బిల్డింగు ఇన్సూరెన్సు చేయించమంటున్నారు, మెషీనరీకి ఇన్సూరెన్సు చేయించమంటున్నారు. ఇవన్నీ కలిపి మొత్తంమీద చూస్తే హెచ్చు ఖరీదు అవుతుంది. అందుచేత ఎవరూ కూడ దీనిలో చిన్న పరిశ్రమలు పెట్టడానికి ఏ విధముగానూ సావకాశం లేదు. ఈ పరిస్థితి గురించి మొదటనే జాగ్రత్తపడి ఉంటే ఈ విధముగా రాకపోను. అయితే ఆఖరుకి జరిగింది యేమిటి? అన్నీ ఖాళీగా ఉన్నాయి. ఇన్ని లక్షలు రూపాయలు ఖర్చుపెట్టి కట్టిన అన్ని ఎస్టేటులు ఖాళీగా ఉన్నాయి. సనత్‌నగర్ చూద్దాం. అక్కడ ఇండస్ట్రియల్ ఎస్టేటు కట్టారు. కొంతమంది దిగారు దిగిన తరువాత నెలసరి **raw material** లేదు. యూనిట్లు కట్టారు, మెషీనరీ తెప్పించారు. ఇండస్ట్రియల్ ఫినాన్సు కార్పొరేషను దగ్గరకు వెళ్ళి పడవలసినపాట్లు పడి అప్పుతెచ్చి కట్టారు. కాని **raw material** లేదన్నారు. పనివాళ్ళను పెట్టుకున్నారు, వారికి జీతాలు ఇస్తున్నారు. **Raw material** దొరకదు. ఏమిటి యీ పాలసీ? ఏమిటి యీ ప్రోగ్రెస్సు? మొట్టమొదట **raw material** ను గ్యారంటీ చేయనిదే వారు ఎందుకు లైసెన్సు ఇవ్వాలి? మన ప్రభుత్వం ఇండస్ట్రియల్ ఎస్టేటులలో పెట్టిన యూనిట్లకే **raw material** గ్యారంటీ చేయకపోతే ఎందుకు యీ పాలసీ, యీ స్కీములు అని అడుగుతున్నాను. అందుచేత మొట్టమొదట కనీసం ఇండస్ట్రియల్ ఎస్టేటులో పెట్టిన యూనిట్లకైనా **raw material** ఒక సంవత్సరకాలమైనా సరే గ్యారంటీ యిచ్చేటట్లు ఉండగలిగితేనే లైసెన్సులను ఇవ్వమనండి. ఆ విధముగా చేస్తే అవకతవకలు రాకుండా ఉండటానికి అవకాశం ఉంటుంది. డబ్బు, కాలం, వృథాగా ఖర్చు కాకుండా ఉంటుందని నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. తరువాత,

ఎక్కడ చూసినా మిస్అప్లికేషన్. ఒక దగ్గరపెట్టిన యూనిట్‌నే రెండవదగ్గర పెడుతున్నారు, కొత్తవి ఏవీ ప్రారంభించడంలేదు. ప్రభుత్వసహాయం కూడా అంతగాలేదు. మెషినరీకి అప్పులు ఇవ్వడంలో చాలా జాప్యం జరుగుతున్నది. ఎవరైనా **Enterprisers** వస్తే వారి ప్రాణం విసిగిపోయి ఒకనమస్కారం పెట్టి "ఈ స్కీము వద్దు, ఏదో చిన్నదుకాణం పెట్టుకుంటే బాగుంటుంది" అంటున్నారు. ప్రతివారు తయారవుతున్నారు. డబ్బు ఉన్నకూడా **Small industries** పెట్టడానికి ఎవరూ సాహసించి రావడంలేదు. మొట్టమొదట **raw material** దొరకదు. రెండవది మార్కెట్టు ఉంటుందో లేదో తెలియదు. మూడవది **capital** పెట్టుకుని రావాలి. ఇవన్నీచూస్తే చాల విసుగుదల, నిరాశకలిగి ఆ కాస్తడబ్బు దేనిమీదపెట్టుకున్నా బాగుంటుందని భావిస్తున్నారు. తరువాత, కావలసిన మెషినరీ కొంత సప్లయి అవుతున్నది, కొంత సప్లయి కావడంలేదు. దానిలో జాప్యం జరుగుతున్నది. ఇందులో పెట్టుకున్నడబ్బు **block** అయిపోయి వడ్డీలు పెరిగి వారికి నష్టం వస్తున్నది. ఇవన్నీ ఉన్నాయి. వీటిని **streamline** చేసి సాఫీగా పరిశ్రమలు పెట్టడానికి సావకాశం కల్పించే ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం ప్రణాళికలువేసి లక్షల, లక్షల డబ్బు అనవసరంగా ఖర్చుపెట్టడం అంత మంచిపనిగా తోచడంలేదు. ఇప్పటికైనా మించినది లేదు. ఇకముందు పెట్టబోయే ఇండస్ట్రియలు ఎస్టేట్సు చౌకలో కట్టి చౌకగా అద్దెకు ఇస్తే పరిశ్రమలు పెట్టడానికి సావకాశం ఉంటుందని మనవి చేస్తున్నాను. ఇది ముఖ్యమైన సలహా దీనినిగురించి ఆలోచన చేయాలి. చిన్న పరిశ్రమలు అనేకం పెట్టవలసినవి ఉన్నాయి. గీసుకోడానికి మాంచి క్వాలిటీ బ్లేడులు లేవు. ఎన్నో చెబుతున్నాం. క్వాలిటీ బ్లేడులు తయారుచేయలేక పోతున్నాం. ప్రతివారికి రోజూ కావలసినవి. ఇది **consumer article.** ఏమో, ఎవరిదృష్టి దానిమీదికి పోలేదు. ఇక, గొడుగుల పరిశ్రమ కేరళలో ఉంది. ఇక్కడలేదు. ఏం? ప్రభుత్వానికి ఇన్ని అడవులు ఉన్నాయే. నమూనాకు ప్రభుత్వ ఆధ్వర్యంక్రింద ఒకటి ఎందుకు పెట్టకూడదు? గొడుగులు అందరికీ కావాలి. వారిదగ్గర అడవులున్నాయి. చిన్నచిన్న వెదురు **shoots** తో వారు వేయిగలరు. కాని వారిదృష్టి దానిమీద పోలేదు. ఇది **consumer article** ఎక్కువ లాభసాటిగా ఉంటుంది. మార్కెట్టు ఉంది. అన్నీ ఉన్నాయి. ప్రభుత్వ కృషి ఉంటేనేతప్ప చేయలేని పరిశ్రమ ఇదికూడా ఆలోచనచేయాలి అని నేను మనవి చేస్తున్నాను. వీటికి **Finance Corporation** డబ్బుఇచ్చి ఏర్పాట్లు అన్నికూడా పూర్తిగా **streamline** చేసి ఇబ్బంది లేకుండా వెంటవెంటనే ఇచ్చే ఏర్పాటు చేస్తేతప్ప ఎవరూ ముందుకురారని సాహసించి చెప్పగలుగుతున్నాను. నాలుగవది ఉప్పు పరిశ్రమ. మనకు చాల పెద్ద **coastal tract** ఉంది. కెమికల్ ఇండస్ట్రీ అని చెప్పతగినది లేనేలేదు. ప్రతివారు **insecticides DDT,**

గ్రెమాక్సిన్, క్లోరిన్ ఉపయోగిస్తున్నారు. నాగరికత అభివృద్ధి చెందుతున్నకొద్దీ ప్రతివారు, రైతాంగంకూడా వాడడం నేర్చుకుంటున్నారు. ఉప్పు ఉంది. కెమికల్ ఇండస్ట్రీ ఎందుకు పెట్టడంలేదో తెలియడంలేదు. కాస్టిక్కుసోడా సోడా యాష్, ఇవన్నీ **basic products** క్రింద తీసుకుని రావచ్చు. ప్రభుత్వం యీ "కీ" ఇండస్ట్రీపెడితే అనేక పరిశ్రమలను దీనిమీద ఆధారపడిన వాటిని అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంది. ఇది విశాఖపట్టణం ప్రాంతములో పెడితే చాలా బాగుంటుంది, ఉప్పు ఎక్కువగా దొరుకుతుందని ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను. ఇంతేకాకుండా మనం తయారుచేసిన ఉప్పుకి మార్కెట్టులేకుంటే మార్కెట్టు కలిగించడం అవుతుంది. అందుచేత కాస్టిక్కుసోడా పరిశ్రమ కెమికల్ ఇండస్ట్రీ పెట్టినట్లయితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. స్టీల్ రోలింగుమిల్లులు విశాఖపట్టణంలో పెడుతున్నాం అన్నారు. అది ఎక్కడుందో దానిస్వరూపం ఏమిటో దానికి పునాదులు ఉన్నాయో లేదో తెలియదు. చెప్పి రెండేళ్ళయినది. ఇప్పటివరకు ఎవరికిచ్చారో, ఏమి చేస్తున్నారో. వారికి చేయగల స్థోమతు ఉందో లేదో తెలియదు. వారు రాష్ట్రేతరులో, రాష్ట్రంలోని వారో వారికి ఆర్థికస్థోమతు ఉందో లేదో ఆలోచించకుండా ప్రభుత్వం లైసెన్సు ఇవ్వడం బాగులేదు. ఇచ్చినతరువాత వారు కడుతున్నారో లేదో ఎంతలో నిర్మాణం పూర్తి అవుతుందో చూడకుండా చేయడం అనేది బాగులేదు. ప్రభుత్వం దీనివిషయంలో తగినచర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

ఐరన్, స్టీల్‌కు సంబంధించి పరిస్థితి మరీ దుర్భరంగా వుంది. కావలసిన వారికి దొరకటంలేదు. తెచ్చుకోనేవారు తెచ్చుకొంటున్నారు. పర్మిట్లువున్న వారు మార్కెటుకుపోయి అడిగితె లేదని అంటున్నారు. మరి పర్మిట్సు ఎలా ఇచ్చారో, ఎందుకు ఇచ్చారో తెలియదు. దొరికేవారికి దొరుకుతోంది. తెచ్చుకోనేవారు తెచ్చుకొంటున్నారు. ఈ రహస్యాన్ని మంత్రిగారు పర్సనల్‌గా చూస్తే తప్ప పరిస్థితి బాగుపడదు. వాటిని కనిపెట్టగలిగిన చర్యలు తీసుకొనకపోతే పరిశ్రమల డిపార్టుమెంటు అనేది బాగా పనిచేయటం కష్టం. పరిశ్రమలు అభివృద్ధికి రావటం కష్టం. వాటిని సరైన పద్ధతిలో నడిపిస్తేనే మనం ఎంతో పురోభివృద్ధి చెందగలమని చెబుతూ నేను ఈ పరిశ్రమల డిమాండును బలపరుస్తూ సెలవు తీసికొంటున్నాను.

*شری امرت لال شکلا (سرسله عام) ــ جناب صدر ــ اب تک کئی معزز اراکین نے هاوس کے سامنے اپنے جن خیالات کا اظہار کیا هے ان سے یہہ صاف ظاهر هوتا هے کہ آندهرا پردیش کی حکومت اور مرکزی حکومت همارے صنعتی ترقی کی طرف اور اس صوبہ کی ترقی کی طرف کافی توجہہ نہیں کر سکی۔ ان ۱۲ سالوں میں اس نے جو کچھہ بھی کیا وہ "ه" کے برابر هے ۔ یہہ سابقہ

تقریروں سے صاف ظاہر ہوتا ہے۔ اب میں آپ کی توجہہ ایک خاص مسئلہ کی طرف لیجانا چاہتا ہوں۔ وہ یہہ کہ ہمیں جو کچھہ بھی کرنا ہے وہ یہیں کے عوام کیلئے یہیں کے بسنے والوں کے لئے کرنا ہے۔ لکن ہم یہہ دیکھتے ہیں کہ آبکاری کے معاملہ میں لاکھوں لوگ جو اس پیشہ سے صدیوں سے اپنا تعلق رکھتے ہیں اور اسی کے سہارے اپنی زندگی گزار رہے ہیں انکے متعلق حکومت یا سوچ رہی ہے۔ اور دیکھنا یہہ ہے کہ سوچا بھی جارہا ہے تو کس ڈھنگ سے سوچا جا رہا ہے۔ ہم دیکھتے ہیں کہ کلال محنت کرتے ہیں انکی محنت کا لاکھوں کروڑوں روپیہ دوسرے لوگوں کی جیب میں چلا جاتا ہے اور حکومت بھی انکی محنت سے کروڑوں روپیہ آمدنی حاصل کرتی ہے۔ لیکن واقعہ یہہ ہے کہ جو لوگ اس پیشہ سے تعلق رکھتے ہیں انکی حالت دن بدن ابتر ہوتی جا رہی ہے انکی حالت نا گفتہ بہہ ہے کیونکہ بیچ میں جو دلال اور مستاجر ہوتے ہیں وہ انکو اور گورنمنٹ کو دونوں کو دھوکا دیتے ہیں۔ اس کو گورنمنٹ نے محسوس نہیں کیا ہے یہہ تو نہیں کہا جا سکتا۔ گورنمنٹ نے محسوس کیا ہے۔ اور کوآپریٹیو اسکیم لا کر انکی مدد کے لئے گورنمنٹ نے ایک قدم آگے بڑھایا ہے۔ لیکن یہہ دیکھا جا رہا ہے کہ کوآپریٹیوز کے جو بائی لاز بنائے جاتے ہیں وہ کچھہ اس قسم کے ہوتے ہیں کہ یہہ محنت کش عوام جو اسی پیشے سے اپنی زندگی بسر کر رہے ہیں وہ ان کوآپریٹیوز میں نہیں آسکتے۔ وہی لوگ جو پہلے مستاجر تھے کسی نہ طریقہ سے ان کوآپریٹیوز میں آکر ان کوآپریٹیوز کو ناکام اور بدنام بنانے کی کوشش کرتے ہیں۔ مثال کے طور پر میں یہہ کہونگا کہ سب سے پہلی کوآپریٹیو کریم نگر کو دی گئی جو سرسلہ میں قائم ہوئی۔ اس سرسلہ کوآپریٹیو کو آپ دیکھئے وہاں ۳۵ لاکھہ روپیہ کا غبن ہوتا ہے۔ اور کئی طرح سے کمیونسٹ پارٹی، کانگریس پارٹی، ہر پارٹی ......

شری لکشمن باپو جی کونڈا ـــ ۳۵ لاکھہ یا ۳۵ ہزار کتنا غبن ہوا ؟

شری امرت لال شکلا ـــ معاف فرمائیے میرا مطلب ۳۵ ہزار ہے۔ ۳۵ ہزار کا غبن ہوا۔ دو کھاتے رکھے جاتے ہیں۔ ایک تو چور کھاتا اور ایک آفیشل کھاتہ۔ وہ چور کھاتا بھی کچھہ دنوں کے بعد پکڑا جاتا ہے۔ اس کی طرف گورنمنٹ توجہہ نہیں کرتی۔ آج بھی وہ چور کھاتہ سی۔ آئی۔ ڈی۔ کے ہاتھہ میں ہے۔ ایسی باتیں عام طور پر ہوتی رہتی ہیں اور یہہ روز مرہ کی چیز بن گیا ہے۔ اس کا نتیجہ یہہ ہوتا ہے کہ وہ لوگ جو اس پیشے میں اپنی زندگیاں گزارتے ہیں انہیں نہ صرف اپنی زندگی بسر کرنا مشکل ہوجاتا ہے بلکہ انکا اثاثہ گھر دار زمین سب ہراج ہوتے ہیں اور آج ۱۴ ـــ ۱۵ لاکھہ خاندانوں کا یہہ حال ہے۔ جب یہہ عالم ہو تو آپ اندازہ لگاسکتے ہیں کہ ہماری

قوم کیا ترقی کر سکتی ہے۔ ہمارا ملک کیا آگے بڑھ سکتا ہے۔ اور ہمارے عوام کیا خوشحال ہو سکتے ہیں۔ یہہ غور کرنے کا مسئلہ ہے۔ ایک طرف تو اسطرح بربادی ہو رہی ہے اور دوسری طرف ہم یہہ دیکھتے ہیں کہ ٹیکس کے بچنے کیلئے اور اپنی لوٹ کو چھپانے کیلئے آئے دن تاڑ اور سیندھی کے درخت کاٹے جاتے ہیں اور برباد کئے جاتے ہیں۔ دن دھاڑے یہہ عمل ہوتا ہے۔ گورنمنٹ اور گورنمنٹ کی وہ مشنری جو ان کی حفاظت کی ذمہ دار ہے ان حرکتوں کو چھپانے کی کوشش کرتی ہے۔ یہہ مشہور بات ہے کہ آبکاری میں سال ۱۲ ماہ کی بجائے ۱۴ ماہ کا ہوتا ہے۔ یہہ عام لوگوں کا جو خیال ہے وہ دن بدن واضع اور صحیح ہوتا جا رہا ہے۔ لیکن اسکی طرف کوئی توجہہ نہیں کیجاتی۔ ایسا معلوم ہوتا ہے جیسے آپ ایک بھوک اور پیاس سے مرنے والے کو تھوڑا سا کھانا پانی دیکر اوسکی بھوک اور پیاس کو اور بڑھا دینا چاھتے ہیں تاکہ اسکی تکلیف اور زیادہ ہو جائے۔ اسکی بجائے آپ سارے گاؤں کو ایک خاص اسکیم کے تحت ایک یونٹ بنا کر کیوں منظم نہیں کرتے۔ تاکہ اس سے گورنمنٹ کو بھی آمدنی ہو اور وہ ناجائز استحصال کرنے والوں کی لوٹ سے بھی بچیں۔ سمجھہ میں نہیں آتا کہ سوسائٹیاں ایک ساتھہ دینے میں کونسی چیز حارج ہے۔ اگر اس طرح کا انتظام ہو جائے تو اس سے نہ صرف گورنمنٹ کو نقصان نہ ہوگا بلکہ اس پیشہ سے تعلق رکھنے والوں کو روزگار بھی ملیگا۔ اور کام بھی ٹھیک چلیگا۔ لیکن سمجھہ میں نہیں آتا کہ اسطرح کے عمل کرنے میں گورنمنٹ کے سامنے کونسی چیز حارج ہے۔ اگر کوئی چیز حارج ہے تو وہ یہی ہو سکتی ہے کہ اسکی وجہہ سے بیچ میں جو کئی لوگ اپنا پیٹ بھرتے ہیں انکا نقصان ضرور ہوگا۔ یہہ دیکھا جا رہا ہے اور رپورٹ سے بھی ظاہر ہے کہ نشہ بندی کا جو عمل کیا گیا ہے وہ اتنا ناقص، غیر سائنٹیفک اور غیر انسانی ہے کہ کچھہ کہا نہیں جا سکتا۔ خود رپورٹ تسلیم کرتی ہے کہ جب شراب اور الکوحل پر ٹیکس زیادہ ڈالا گیا پابندیاں زیادہ عائد کیگئیں تو چور بازاروں میں یہہ چیز بڑھتی چلی گئی۔ اسکی روک تھام کی جو بھی کوششیں کیگئیں وہ سب ناکام رہیں رپورٹ خود یہہ بتلاتی ہے کہ جب اس پر سختیاں کم کیگئیں جب ٹیکس کو روکا گیا تو آمدنی میں اضافہ ہوا۔ اور جو خرابیاں پیدا ہو گئی تھیں وہ درست ہوئیں۔ یہہ تو تلنگانہ کی حالت ہے۔ دوسری طرف بہت سی چیزوں کیلئے کہا جاتا ہے۔ ہونا یہہ چاھئے تھا کہ لوگوں کو آہستہ آہستہ سمجھا کر انکے دل پگھلا کر اس مسئلہ کو حل کیا جاتا۔ جن چیزوں کو فوری کرنا ہے انکو تو فوری نہیں کیا جاتا۔ لیکن جو چیزیں آہستہ آہستہ ہو سکتی ہیں جو کام سمجھا بجھا کر عوام کو اپنے موافق بنا کر ان کے شعور کو بیدار کر کے کیا جا سکتا تھا اس کو کرنے میں کانگریس گورنمنٹ اور رولنگ پارٹی نے بہت عجلت سے کام لیا۔ اور اس معاملہ میں اس نے اپنے

اصولوں کو اس حد تک ٹھکرایا کہ اسکے برے اثرات ظاہر ہیں۔ آندھرا میں نشہ بازی بند کیگئی۔ نہ صرف آندھرا بلکہ جہاں کہیں بھی نشہ بازی بند کی گئی ہے سب کو معلوم ہے کہ وہاں چوری تراشیاں ہو رہی ہیں چوری بھٹیاں تیار ہو رہی ہیں۔ کیسے کیسے طریقوں سے شراب بنائی جا رہی ہے اور یہہ بات ملک کے عوام کے اخلاق پر کس حد تک اثر انداز ہے یہہ گورنمنٹ کیلئے ایک مسئلہ بنی ہوئی ہے۔ ایک طرف تو ہمارے ملک کی ترقی کیلئے کافی روپیے کی ضرورت۔ اور دوسری طرف ہم ایک کافی بڑی آمدنی کو ۔ جو آندھرا اور تلنگانہ کی ملائی جائے تو ۱۴ - ۱۵ کروڑ روپے سے کم نہ ہوگی محض لوگوں کے اخلاق کے نام پر اور صحت کے نام پر انکے اخلاق اور صحتوں کو بگاڑتے کھو دے رہے ہیں۔ اس کی طرف توجہہ نہیں کرنا اور ضد پر رہنا کہ چاہے کچھہ بھی ہو ہم یہی کرینگے اور اسکو آگے بڑھائینگے آج کے عوام اسکو برداشت کرنے کے موقف میں نہیں ہیں ۔

**Sri K. Vema Reddy* (*Kadiri*) *:* Mr. Speaker Sir, in supporting the Demand, I wish to make a few observations. I do not touch the compass of the entire demand because the time alloted is very limited. We are in the process of social and economic evolution and the economic development depends upon the industrialisation of our country. We are on the threshold of the Third Five Year Plan which envisages a great future for the industrial development. Rightly we have begun industrialisation in an undeveloped country like ours. The pace of progress is slow and the Government is trying its best and is very sincere to industrialise our country. As a matter of fact, industrialisation is a long process which cannot be achieved overnight. Our industries have to be developed for solving the problems of poverty and unemployment. The Second Five Year Plan marks no appreciable progress in the development and it marks no progress in the industrial development. And further, as a matter of fact, if the barriers of poverty and the liquidation of unemployment is to be broken, industrial development is the panacea for our country.

There is a need for increased productivity. Increased productivity does not mean production. Increased productivity is not synonymous with production. It means proper utilisation of man power and efficient operation of the machinery. Today our industries are not functioning properly because of the inefficiency on

the part of the labour. Mal-nutrition and ill-health of labour are responsible and stand in the way of industrial progress. The condition of labour-class must be improved. Fair wages must be assured to the labourer. He must have a share in the profits of the industries. Till then increased productivity cannot be assured. So far as our industries are concerned, we have a very few industries as already observed in the note of the hon. Minister for Industries. Our industrial units are very small in number under private sector. The sugar factory and the cement factory envisaged an increase in the production. Apart from it, at the State level there are only two industries. They are the paper mill industry at Rajahmundry and the Ceramic Industry at Gudur about which I hear since 1952 ever since I became a member of the Assembly. They are the only two industries which have a chequered history. At last, inspite of foreign exchange difficulties, the Government have proposed to augment the rate of production in the Andhra Paper Mills at Rajahmundry.

Regarding our mineral wealth, as observed by our hon. Minister, we have larger mineral potentialities in our State. Specially, Rayalaseema presents a good picture of mineral resources and wealth. We have barytes and asbestos. Iron ore is found in Kurnool, Ananatapur and other places in Bellary district. We have coal deposits. Even diamonds are found in Vajrakarur. Though Rayalaseema is an agriculturl place, its mineral wealth will serve the purpose and acts as a second line of defence against its recurring famines, if we develop these industries by tapping the mineral resources to the best advantage. Rayalaseema, though an a gricultural place, as every body knows is susceptible to famines. Nature always frowns at it by the denial of rains. We have no river projects there except lift irrigation here and there. So that will be a good place— I think it will be the best place for development of industries. Our industries, as a matter of fact, had a set back since a very long time. Our dynamic Minister in charge of Industries and another Minister in charge of Small Scale Industries, will use their good offices and see that more industries are established in Andhra Pradesh. It is a matter of gratification that the Central Government have agreed to locate the newsprint factory

and another drug plant in Andhra Pradesh. The Fertilizer Factory proposed really contributes to step up our agricultural production and the dificiency of our soil in phosphorus and nitrogen will be remedied to a larger extent. As a matter of fact, the Industrial Development Corporation which is to be instituted very soon will play a vital part in our industrial development. It promotes many industries. It is a great aid to Andhra Pradesh in getting aid to several industries from other parts of India. Capital resources are available in the country and there are many other industrialists who are prepared to locate small scale industries and medium industries in private sector. Private sector should be encouraged and the Government should even try to help, as far as possible, in the shape of giving funds to see that atleast under private sector, our industries are developed.

I want to divert the attention of the House to small scale industries which play a vital part in the rural economy. Village is a symbol of India—not Delhi or Hyderabad—and villages have to be rejuvenated. Now, there is much pressure upon land and the land cannot be increased. As the population increases, industries have to be developed. Agriculturists as a matter of fact, throughout the year will not have work. Most of the time they will have no work. Only 5 or 6 months in a year will they work. Their leisure time must be diverted to the other occupations as in China and Japan. The small scale industries serve as units of production. They also resolve unemployment to a certain extent. We have a catalogue of industries under small scale which I do not propose to enumerate. But the most important industries are the hand loom industry which has a chequered career and today it could solve unemployment among the weavers because of the Government aid. You have some other industries; beeds industry, glass industry, kambli weaving industries. These are the small scale industries which give greater employment to the people. Our village economy will be very much developed and so better impetus must be given to these industries. In Rayalseema bamboo is available every where. Basket making industry is an industry which caters to the needs of poor people and this industry can be developed by improved

bamboo articles, because many people live on basket making.

I would like to invite the attention of the hon. Minister to sericulture as suggested by the hon. Speaker. Sericulture depends upon the growth of mulbery trees. As a matter of growth of mulbery trees should be encouraged. Specially we have got certain places like Hindupur in Anantapur district where sericulture can be developed to its utmost. There are several industries like Kambliweaving industry in Anantapur district. Funds must be provided for the development of this industry. Apart from major industries, if these industries are developed, if these industries are properly managed and if they are properly manned, I am sure the rural economy will be improved and the villages will be improved to a good lot.

***శ్రీ మంద రాయిలు : (పార్కర్ రిజర్వుడ్)** అధ్యక్షా, పరిశ్రమలశాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును నేను బలపరుస్తున్నాను. కాని కొన్ని సూచనలు మాత్రము చేయవలసినవి ఉన్నవి. ఇప్పటికి పది సంవత్సరములుగా. చిన్నతరహా పరిశ్రమలను గురించి ప్రచారము పారిశ్రామికుల వల్ల సాగుతూ వచ్చింది. ప్రభుత్వము కూడా సహాయము చేస్తున్నను, ఫలితములు మాత్రము శూన్యముగా ఉన్నవి. ఉదాహరణకు మన ఆంధ్రప్రదేశ్‌లో చర్మపరిశ్రమద్వారా తోళ్ళను పదునుచేసే ఫ్యాక్టరీల ద్వారా తయారుచేసిన వస్తువులు చాలా పెరుగాంచినవి. మంత్రివర్గము కొత్తగా ఎర్పడినది. చర్మ పరిశ్రమకు సంబంధించిన కమిటీని ఒకదానిని ఏర్పాటుచేసినట్లుగా ఈ దినమున table మీద పెట్టినందుకు ఈ చిన్నతరహా పరిశ్రమల మంత్రిగారిని అభినందిస్తున్నాను.

చర్మ పరిశ్రమ అభివృద్ధిని గురించి, ఉదాహరణకు మా వరంగల్లుజిల్లాలో అయిదువేలో అంతకంటె ఎక్కువగానే ఈ పరిశ్రమలో పనిచేసేవారు ఉన్నారు. అంటె కేవలము ఈ తోలు పనిచేసేవాళ్లు మాత్రమే అయిదువేలకు పైగా ఉన్నారు. మద్రాసుయొక్క లబ్బి తురకవాళ్ల చేతులలో కొన్ని సంవత్సరాల నుంచి వాళ్ల జీవితాలు గడుస్తున్నాయి. అయినప్పటికిని వారు జవించేదానికి ఒక రూపము అనేటటువంటిది ఏర్పడలేదు. వారికొక limit గా నెలకు ఇంత జీతము లభిస్తుందని దాంట్లో తమపిల్లలు జీవిస్తున్నారు అనేటటువంటిది గాని, ఏ ఆధారము వారికి లేకుండాపోయింది. చివరికి మనకు స్వాతంత్ర్యము లభించిన పది సంవత్సరాలనుంచి బీదవాళ్లకు, చేతివృత్తులు చేసుకొనే వాళ్లకు, సొసైటీలు పెట్టుకొన్నట్లయితే, వారికి ప్రభుత్వము సహాయం చేస్తుంది అనే

ప్రచారము ఉండినది. ఆ విధంగా చాలా సొసైటీలు registration చేయబడి నవి. అయినప్పటికినీ, వీటిపైన సరియైన supervision లేకనో లేక ఆ Department లో అనుభవము తక్కువనో ఆ సొసైటీలుకూడా successful కావడం లేదు. వాటికి సరియైన amount కూడా లభించడం లేదు. ఉదాహరణకు నేను ఒక సొసైటీ పెట్టాను. నాకు ఇంతో అంతో అనుభవము ఉన్నది. నా అనుభవముబట్టి చూస్తే, వీటికి డబ్బులిస్తే ఏమి చేయాలో అది ఎట్లా ఇస్తున్నారు. ఈ విషయాలు Department లో ఎవరికి తెలుపరు. క్రిందివాళ్లను అడిగినా చెప్పరు, పైవాళ్లను అడిగినా చెప్పలేరు, కనుక దీనియొక్క difficulty ఈ విధంగా ఉన్నది. అందుకని ఈ విషయంలో ఈ కమిటీయొక్క రిపోర్టును ప్రభుత్వము అది తొందరగనే స్వీకరించి దానికొక సరియైన పునాది వేసి, ఈ చేతివృత్తులు, ఈ చర్మ పరిశ్రమలమీద ఆధారపడి బ్రతికే బీదప్రజలకు సాధ్యమైనంత త్వరలో సహాయం చేయవలెనని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

తరువాత tappers ఉన్నారు. సాధారణంగా గ్రామాదులలో కల్లు త్రాగేవాళ్లు చాలమంది హరిజనులు, ఇతర బీదవాళ్లే. ఏ మాత్రం చదువుకొన్నవాళ్లు కల్లు త్రాగరు, ఎవరో కొద్దిమందితప్ప, అయినప్పటికిని, ఈ కల్లు దుకాణాలు తీసుకుపోయి ఆబీదవాళ్లిళ్ళదగ్గరనే పెడతారు. ఇప్పుడు తెలంగాణాలో కల్లుమీద ఏడుకోట్ల రూపాయలు వసూలు అవుతుందంటే, అదంతా ఈ బీదప్రజలనుంచే వసూలు అవుతున్నదన్నమాట. ఎట్లూ వాళ్లు డబ్బులుఇచ్చి త్రాగుతున్నారు కాబట్టి, ఆ డబ్బు వాళ్ల అభివృద్ధికొరకైన ఉపయోగించి, వాళ్లకు సహాయం చేసినట్లయితే, వాళ్లు చాలా పైకివస్తారని మనవి చేస్తున్నాను. కల్లు తీసివేయమని నేను అనను. త్రాగేవాళ్లను బంద్ చేయలేము. అయినప్పటికిని ఈ దుకాణాలు actual గా వాళ్ల ఇళ్లదగ్గరనే పెడతారు. సిటీలలో చూచినాగాని, హరిజన బస్తీలదగ్గర బీదవాళ్ళ బస్తీలదగ్గరనే పెడతారు. ఆ విధంగా కాకుండా ఎక్కడో దూరముగా బహిరంగ స్థలములలో పెట్టమనండి, ఎవరు వద్దన్నారు. కనుక ఈ విషయంలో మంత్రిగారు శ్రద్ధ తీసుకొని ఆ విధంగా ఏర్పాటు చేస్తారని మనవి చేస్తున్నాను. ఇంకొకటి ఈ కల్లులో చాలామందులు కలుపుతున్నారు. దీనివల్ల చాలా బీమార్లకు గురిఅవుతున్నారు. అక్కడక్కడ దీనివల్ల కొంతమంది చచ్చినట్లుకూడా వార్తలు వింటున్నాం. కనుక కల్లులో మందులు కలపకుండా జాగ్రత్తగా చూడవలెనని మనవిచేస్తున్నాను. తరువాత పెద్దపెద్ద బస్తీలలో small scale industries పెడుతున్నామని పత్రికలలో చూశాం. మావరంగల్ జిల్లాలో చాలా పేదవాళ్లు ఉన్నారు. అక్కడకూడా బీదవాళ్ళకి సంబంధించి చిన్న పరిశ్రమలను స్థాపించవలెనని మనవి చేస్తున్నాను. పరిశ్రమలలో చేనేత పరిశ్రమమాత్రం మన ఆంధ్ర

ప్రదేశ్‌లో బాగా పైకివచ్చింది. దానివల్ల చాలా బీదవాళ్లుకూడా బాగుపడ తారు. ఈ చేనేత పరిశ్రమస్థాయిలోనే చర్మ పరిశ్రమకూడా తీసుకురావాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇంతకంటెను నేను చెప్పగలిగింది లేదు ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి ధన్యవాదాలు అర్పిస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ బి. ధర్మభిక్షం (నక్రకల్): అధ్యక్షా, నేను ఎక్కువ **excise Department** మీద మాట్లాడాలనే ఉద్దేశంతో నిలబడినాను. కాని సమయం చాలా తక్కువగా ఉన్నది. విషయాలేమో చాలా ఉన్నాయి. గత 4, 5 రోజులనుంచి జరిగిన చర్చలలోకూడా, అటు అధికార పక్షమువారుగాని, ఇటు ప్రతిపక్షము వారుగాని, ఇరుపక్షాలవారు **prohibition utterly failure** అని తెలిపారు. ఉభయ శాసనసభలలో కూడా అదే అభిప్రాయం వచ్చింది. ఈ విధంగా **prohibition fail** అయినప్పుడు, దానివలన ప్రభుత్వము ఆదాయము దెబ్బతింటునప్పుడు, సొసైటీ అలవాట్లు రెండోమార్గాన **divert** అవుతున్నప్పుడు మరి ఈ **prohibition** ను ఎందుకు ఎత్తివేయకూడదో, దీనిని పునరాలోచించా లనే విషయము ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మా తెలంగాణలో వదిలిపెట్టి మరాట్‌వాడాలో **prohibition** పెట్టారని తెలిసింది. కాని మొన్నటి పత్రిక లలో చూస్తే, ప్రభుత్వానికి దానివల్ల ఆదాయం తక్కువ అవుతుందని మళ్ళీ ఆ **Prohibition** ను అక్కడ ఎత్తివేయాలనే ఉద్దేశంతో ఉన్నారని వార్తలు వచ్చినాయి. దీనితోపాటు మరికొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తేదల్చాను. ఇదివరకు గత హైదరాబాద్ ప్రభుత్వముక్రింద ఉన్న **Revenue Board** వారు కొన్ని స్కీములు 1956-57 మధ్యలో ఆలోచనలో ఉంచుకొన్నారు. వాటిని ప్రభుత్వ దృష్టికి తెచ్చింది లేనిది తెలియదుగాని మొత్తానికి రంగారెడ్డిగారు ఒక విషయంమాత్రం పలుసార్లు తమ ఉపన్యాసములో వివరించారు. తెలంగాణాలో గీయబడుచున్న చెట్లు 25 నుంచి 30 లక్షలవరకు ఉన్నాయి. ఆ చెట్లను కొట్టి వేయకుండా, వాటిని ఇంకా బాగా పెంచుతూ ఉంటే, వాటిని కాపాడుతూ ఉంటే మన ఆదాయము ఒక జాతీయాదాయంగా అభివృద్ధి అయ్యే అవకాశాలు ఉన్నాయి. దానిని ఏమాత్రం మనం నిర్లక్ష్యం చేయకూడదని రెవిన్యూ బోర్డు వారు అభిప్రాయానికి వచ్చినట్లుకూడా బయటపడింది. నేను ఒక విషయము ప్రభుత్వ దృష్టికి తేదల్చాను. ఒక 4 ఎకరాల భూమిలో గనుక, ప్రభుత్వము రెండువేల చెట్లు వేయిస్తేచాలు, చాలా త్వరలో అంటె ఒక ఆరు సంవత్సరాల లోనే 8,40,000 రూపాయలు ఖర్చుపెడితే, 18 లక్షలు చెట్లు పైకివచ్చి ఒక రకంగా ఆదాయం వచ్చేస్థితిలోకి తీసుకొనిరాగలమని అభిప్రాయపడుతున్నాను. ఆ ప్రకారంగా గనుక 6 సంవత్సరాలలో 18 లక్షలు చెట్లు **plantation** చేయ గలిగితే, ఒకకోటి, ఇరవై లక్షల ఆదాయం ప్రతి సంవత్సరం పెరిగే అవకాశం

ఉన్నదన్నమాట. అటువంటప్పుడు ప్రభుత్వము ఎందుకు దీనిని విడనాడుతున్నదో నాకు అర్థంకావడంలేదు. దీనిని అమలులో పెట్టేందుకు ఏమాత్రం ఆలోచించ డములేదు. కొండా లక్ష్మణ్ బాపూజీగారు నూతనంగా మంత్రి అయినారు కాబట్టి వారికి Excise Department లో చాలా అనుభవం కూడా ఉంటుంది కాబట్టి ఈ స్కీమును వారు take-up చేస్తారని ఆశిస్తున్నాను. తరువాత ఈ ఆబ్కారీ డిపార్టుమెంటులో corruption విషయము చెప్పవలసిన అవసరంలేదు. ఆంధ్రప్రదేశ్ వచ్చినతరువాతకూడా నేను ఎన్నోసార్లు lists కూడా ప్రకటించినా నన్నమాట. పిళ్లకుఒక స్కీమ్ ఉన్నది. ఆస్కీమ్ ప్రకారం లంచాలుతీసుకొంటారు. క్రిందినుంచి పైవరకుకూడ ఆఫీసర్సు ఒక స్కీము ప్రకారం లంచాలు తీసు కొంటున్నారనేది - ఇది ప్రభుత్వం ఋజువు కావాలనేది కాకుండా చూస్తే - ప్రతి ఊరిలో ప్రతి ఆఫీసరు తీసుకొంటూనే ఉన్నాడని చెబుతున్నాను. ఒక ఉదాహరణ మీ దృష్టికి తేదలచాను. చుండూరు గ్రామం శ్రీ కొండా లక్ష్మణ్ గారి కాన్‌స్టిట్యూయన్సీలో ఉన్నది. 1959-60 సం. లో ఆ గ్రామంవారు ఇచ్చిన లంచాలవివరాలు చూడండి ! ఆ గ్రామంలో ఆనెల అడ్డ : రు. 1,350 లు, రు. 1,325 లు సర్కిల్‌కు, రు. 1325 లు దారువాకి, రు. 600 లు నెంబర్ అందాజ్‌లకు, రు. 300 లు జవాన్లకు, రు. 400 లు ఖుఫియాదార్లకు, రు. 400 లు మదద్ గార్లకు మొత్తం 4 వేల రూపాయలకు పైగా అధికార్లకు ప్రతి అడ్డావారు చెల్లించాలి.

**శ్రీ కె. లక్ష్మణ్ బాపూజీ :** ఈ వివరాలు ఏ ఆధారంమీద యివ్వబడినవి?

**శ్రీ బి. ధర్మభిక్షం :** ఆ విధంగా డబ్బు యిస్తున్నవారు యిచ్చినలెక్కలు నెమ్మదిగా అడిగితే చెబుతారు. ప్రతి ఊరిలోను దొరుకుతాయి. ఇక excise arrears సమస్య ఉన్నది. ఇది చాలాకాలంనుంచి ఆలోచిస్తున్నాము. Arrears ఏరకంగా పరిష్కారం చేయాలి ? అసలు ఎందుకని బకాయీలు వసూలు చేయడంలేదు ? బకాయీల సమస్య పరిష్కారము అయితే అధికార్లకు, ఉద్యోగులకు అదనంగా డబ్బువచ్చేమార్గము పోతుందని, ఈ బకాయీలు పెండింగ్‌లో పెట్టుట జరుగుతోంది. ఇది ప్రధానకారణము. ప్రభుత్వము కొన్ని G. O. లు ప్రకటించింది. ఫలాని కేటగరీ వారికి మినహాయింపు చేయాలని, ఫలాని కేటగరీ వారినుంచి వసూలు చేయాలసి ఉన్నది. 31-5-1954 లో సర్క్యులర్ నెం. 7 రు. ఒకటి అందచేయబడింది. దానిలో, ఆస్తి లేనివారికి మాఫీ యివ్వాలని ఉన్నది. కాని ఆవిధంగా ఆస్తులు లేనివారికి ఎందుకు మాఫీ చేయలేదు ? మాఫీ యివ్వకుండ అట్లాగే పెండింగులో పెట్టారు. బకాయీ రు. 1000 లు అయితే, వారినుంచి కొన్ని వేలు కాజేస్తున్నారు. పెండింగ్‌గా ఉంచినందున వచ్చే ప్రతిఫలము అది. 1-10-1956 లో ఉన్న పెండింగ్ బాకీ

అయినాసరే, పెనాల్టీస్ అయినాసరే, చట్టవిరుద్ధముగా చెట్లు గీసినందుకు ఫైన్సు వేసినాసరే, అవన్నీ మాఫీ యివ్వాలని, మిగతావి వసూసు చేయాలని, అదైనా అయిదు **instalments** లో వసూలు చేయాలని 2-2-58 న G. O. నెం. 194 విడుదల అయినది. దాని ప్రకారం ప్రభుత్వ అధికారులు ఏమీ ఆలోచించుట లేదు. అదే G. O. ను రెవిన్యూబోర్డువారు 13628 **memorandum** ద్వారా 4-2-1958 న విడుదలచేశారు. దానిలోని విషయములు ప్రభుత్వదృష్టికి ఎన్నీ మెమోరాండములద్వారా తెచ్చినా దానిని **suppress** చేస్తూ ఒకవిషయం తెలియజేశారు.

**Now that the arrears due have to be re-assessed in the light of the concessions referred to above, the Government direct that the sales already held, but not confirmed, should not be confirmed, pending such re-assessments.**

అని దానిలో **important point** ఉన్నది. ఈ **reassessment** ఏ ఒక్క కేసులో అయినాసరే ప్రభుత్వ అధికారులు చేశారా అనేది ఆలోచించవలెనని కోరుతున్నాను. ఫలాని బకాయిలు, ఫలాని **item** మీద రావలెనని వారు ఏమైనా నిర్ధారణ చేశారు అంటే, 1946 నుంచి ఏ విధంగా నోటీసులు యిస్తున్నారో అని **repeat** చేస్తున్నారు తప్ప **reassessment** ఎక్కడా లేదు. ఒక ఉదాహరణ మీ దృష్టికి తెస్తున్నాను. చెరుకు రోశయ్య, బి. యల్లయ్య, 1361 ఫసలీబాపతు బకాయిలు ఉన్నారు. రామన్నపేట ముస్తాజరు అతనికి కలెక్టరు ఆఫీసు నుంచి నోటీసు వచ్చినది. 16—1—1956 సం. నెం. 5117 రు నోటీసు ద్వారా రు 6078—0—3 లు బకాయి ఉన్నదని వచ్చినది. తాశీల్దారు ఆఫీసునుంచి వచ్చిన 27 ఆగస్టు 1957 తేదీన నోటీసులో 11200—2—6 బకాయి ఉన్నట్లు చెబుతారు. ఇదంతా ఏమిటి అని జిల్లా ఆబ్కారీ అధికారివద్దకు పోతే 14 సెప్టెంబరు 1957 తేదీకి 378/10 నిశానుద్వారా రు 3038/- లు బకాయి ఉన్నదని అన్నారు. ఈ లెక్కలు తేల్చాలనే ఉద్దేశంతో నిజామత్‌కు పోయి రు 410/- లు కట్టి **instalments** ప్రకారం యిస్తాం అంటే వారు క్రింది జిల్లా ఆఫీసరుకు వ్రాస్తారు. వ్రాస్తే 30-5-'58 తేదీకి రు 10716/- లు బకాయి ఉన్నట్లు నోటీసు వస్తుంది. ఈ లెక్కలు తాశీల్దారు కచేరికి పంపితే వారు యిక బకాయి చూపిస్తే బాగుండదు అని **instalment** కడతావా లేదా, అని నోటీసు యిస్తారు. ఈ విధంగా ప్రతి పద్దులోను చూపిస్తాను. నలగొండలో, జిల్లా బకాయిదార్ల సమావేశము జరిపినప్పుడు, అన్ని గ్రామాల నుంచి వచ్చి చెప్పారు. ప్రతిఒక్క కేసు ఫైలుచేసి పెట్టాను. ఇవన్నీ ఆలోచిస్తే మనకు స్పష్టంగా విషయాలన్నీ తెలుస్తాయి. నోటీసు యివ్వడం విషయములో

కూడ ఏ విధముగా చేస్తున్నారో చెబుతాను. పుట్టా దుర్గయ్య అనే శాయన్న, కేసారం, నలగొండ తాలూకా, అతనికి నోటీసు 1909, మే 1958 లో విడుదల చేశారు. ఆ G. O. ఫిబ్రవరిని అయినా, మే నెలలో నోటీసు విడుదలజేసి, విడుదలచేసిన 7 రోజులలో సొమ్ము చెల్లించాలని అడుగుతారు. నోటీసులో వేసిన తేదీకి 15 రోజుల తరువాత నోటీసు అందజేసి నోటీసుమీద వేసిన తేదీనుంచి 7 రోజులలో సొమ్ము చెల్లించమని అంటే ఎట్లా చెల్లిస్తారు. 7 రోజులు అయిపోయినది కాబట్టి **instalments** కు అవకాశం లేదు అని ఇండ్లు జప్తుచేస్తామని చెబుతారు. ఇది అర్థము లేకుండ ఉన్నది. అందువల్ల ప్రతిఒక్కరి కేసు **reassessment** చేసి ఎంతబాకీ ఉన్నది తేల్చాలి. రెవిన్యూ డిపార్టుమెంటులో చూస్తే తక్కావీల బాపతు మినహాయింపులు అన్నీచేసి మిగతా రెవిన్యూ బాకీకి స్టేటుమెంటు తయారుచేస్తారు. ఆబ్కారీ డిపార్టుమెంటులో ఆ విధముగా చేయరు. తాశీలు నుంచి ఒక తీరుగా, కలెక్టరు అఫీసునుంచి ఒక తీరుగా, నిజామతునుంచి ఒక తీరుగా నోటీసులు వస్తాయి. ఇటువంటి పరిస్థితులు ఉన్నవి. ఈ బకాయిలన్నీ పునఃపరిశీలించవలెనని కోరుతున్నాను. 1946 నుంచి 56 వరకు ఒక రకముగా మాఫీ యివ్వాలని ప్రభుత్వం ఆలోచించింది. ఆ G. O. ప్రకారం దానిని ఎట్లా అమలులో పెట్టవలెనో ఒక ఎంక్వైరీ కమిటీని వేసి, వారి రిపోర్టు వచ్చిన తరువాత ఈ బకాయిలు వసూలు చేయుటకు పూనుకొనవలెనని కోరుతున్నాను. వేలు, లక్షలు, బాకీ ఉన్నవారిని గురించి ఏమి మాట్లాడుటలేదు. గత సెషన్‌లో కూడ వివరించాను. పట్టణాలలో ఉన్నవారు, D. D. ఇటాలి యా 1 లక్ష, బంకట్‌లాల్ 2 లక్షల 29 వేలు, ఈ విధముగా 1953 నుంచి బాకీ ఉన్నవారు ఉన్నారు. 12 లక్షలు వసూలు అయినట్లు లెక్క చెబుతారు. ఈ 12 లక్షలు ఎవరినుంచి వసూలు చేశారు? గ్రామాలలో పేదవారి నుంచి బెదరగొట్టి వసూలు చేశారు. ఈ బకాయిలు **reassessment** చేయాలని, ఈ సందర్భంలో జరుగుతున్న కరప్షన్‌ను కూడ దృష్టిలో పెట్టుకొని, ఒక ఎంక్వైరీ కమిటీ వేసి ఇవన్నీ పరిశీలించాలని కోరుతూ ముగిస్తున్నాను.

شری ای - بسپا (مکتهل - محفوظ) — جناب صدر — آج دیسی صنعتوں اور میجر صنعتوں کی نسبت منسٹر صاحب نے جو ڈیمانڈ پیش کیا ہے میں اسکی تائید کرتا ہوں - اس سلسلے میں چند ضروری معلومات دینا چاهتا ہوں - حکومت دیسی صنعتوں پر آج تك بہت کم توجه دی ہے - اور وہ انکی ترقی کی طرف

جتنا کہ چاہئے متوجہہ نہیں ہے۔ اسکے خاص اسباب منسٹر صاحب کے علم میں لانا چاہتا ہوں۔ ہر سال مڈیکل اینڈ ہلتھہ کیلئے کروڑوں روپیہ منظور کیا جاتا ہے۔ اسکی ضرورت کیوں ہو رہی ہے اس پر غور کیا جائے تو معلوم ہوگا کہ ملک کے اور ریاست کے عوام کو کمزور بنانے کے موقع ہم فراہم کر رہے ہیں کیونکہ اکثر لوگ دیہاتوں میں بستے ہیں اور دیہاتوں کے لوگ چھوٹی چھوٹی صنعتوں سے اپنی زندگی گزارتے ہیں لیکن ان چھوٹی صنعتوں کی ترقی کے لئے کوئی خاص توجہہ نہیں کیجاتی ہے نتیجہ یہہ ہوتا ہے کہ وہ معاشی حیثیت سے کمزور ہو جاتے ہیں اس لئے وہ دیہات کی زندگی ترک کرکے شہروں میں یا بڑے بڑے اضلاع میں آکر بس جاتے ہیں۔ ہوٹلوں میں ملازمت کر لیتے ہیں یا چھوٹے چھوٹے ٹھیلوں بنڈیوں میں سامان رکھکر بیچ لیتے ہیں انکو ایسی زندگی بسر کرنے کے مواقع ہم نے فراہم کئے ہیں۔ انکو کھانے کیلئے اچھی غذا نہیں ملتی ہے۔ بیڑی، سگریٹ وغیرہ پی کر یا اپنی معمولی آمدنی میں سے سیندھی شراب پی کر ٹی۔ بی۔ یا کیاسر جیسی بیماریوں میں مبتلا ہو جاتے ہیں یہہ اس لئے ہوتا ہے کہ ہم نے چھوٹی صنعتوں کی جانب توجہہ نہیں دی ہے اور انکے تعلق سے بجٹ میں کافی گنجائش فراہم نہیں کیگئی ہے۔ تاہم اس مرتبہ مین منسٹر صاحب کو مبارکاد دینا چاہتا ہوں کہ سنہ ۵۸-۵۹ء کے موازنہ کے مقابلہ میں سنہ ۶۰-۶۱ء کے موازنہ میں (۳۰) لاکھہ روپیہ زائد حاصل کئے گئے ہیں۔ اس پر مین منسٹر صاحب کو خاص طور پر مبارکباد دیتا ہوں۔ چونکہ آپ خود صنعتوں پر توجہہ دینے والے خاندان کے ایک فرد ہیں اور ہینڈ لوم ویورس کی کافی ترقی کیلئے آپ نے کوشش کی ہے اسلئے توقع ہے کہ دوسری انڈسٹریز کی ترقی کیلئے بھی آپ کوشش کرینگے۔ آپ منسٹر ہونے سے اس بات کی توقع ہوگئی ہے کہ آپ ہریجنوں کی طرف توجہہ دیکر خاص طور پر ٹیانری اور لیدر گڈس کی ترقی کیلئے کوشش کرینگے۔ آپ نے اسکی ترقی کے لئے جو ایک بورڈ قائم کیا ہے وہ نہایت قابل مبارکباد اقدام ہے۔ اسکے ساتھہ ساتھہ مین اور چند باتیں آپکے علم میں لانا چاہتا ہوں وہ یہہ کہ دیہاتوں میں جو سوسائیٹیاں قائم ہیں وہاں کافی انتظامات نہ ہونے سے خود غرض لوگوں کو اسکا صدر یا سیکریٹری بننے کا موقع ملا ہے اسکی وجہہ سے جو رقومات منظور ہوتے ہیں وہ لوگ اپنے ذاتی اغراض پر صرف کرلیتے ہیں۔ مین نے بھی دو چار سوسائیٹیاں قائم کرائے ہیں لیکن صرف سوسائیٹیاں قائم کرلینا مناسب طریقہ کار نہیں ہے لوگ اسکے مقاصد کو نہیں سمجھہ رہے ہیں۔ ممبروں

کو بھٹکایا جاتا ہے صدر یا سکریٹری اچھے ہوں تو ان کو ہٹانے پر غور کیا جاتا ہے جہاں ممبر اچھے رہتے ہیں وہاں صدر یا سکریٹری اپنے اغراض کے بہت رقومات خرچ کرلیتے ہیں۔ یہہ کوئی نئی باتیں نہیں ہیں۔ یہہ ساری باتیں آپکے علم میں ہیں اسلئے میری خواہش یہہ ہے کہ جو بھی سوسائیٹیاں دیہاتوں میں قائم ہوں اون سوسائیٹیوں پر گورنمنٹ کی طرف سے انسپکٹر کی نگرانی ضروری ہے۔ اس پر اکثر ممبروں کو اعتراض ہو سکتا ہے کہ جمہوری حکومت مین عوام کے ہاتھہ میں اختیار کیوں نہیں دیا جاتا۔ لیکن ہم دیکھتے ہیں کہ گورنمنٹ کی طرف سے مقرر کئے ہوئے عہدہ دار اگر کسی قسم کی غلطی کریں یا رقومات میں تغلب و تصرف کریں یا اسکی کوشش کریں تو سوسائیٹی کے ممبروں کو اسکا اختیار ہے کہ ان کے خلاف حکومت تك اپنی آواز پہنچاتیں کہ فلاں عہدہ دار نے ایسی ایسی خلاف ضابطگی کی ہے ایسی صورت میں گورنمنٹ کو اس عہدہدار کے خلاف ڈسپلینری ایکشن لینیے اس کا تدارك کرنے سسپنڈ کرنے کا موقع رہتا ہے اس ڈر سے عہدہ دار کوئی برا قدم نہیں اٹھاتے ہیں اور سوسائیٹی کو بھلائی کی طرف لیجانے کی کوشش کیجاتی ہے۔ لیکن ممبروں کو چونکہ کوئی ایسا ڈر نہیں رہتا ہے اسلئے سوسائیٹیز کی بھلائی کی کوشش نہیں کرتے ہیں دیکھا جا رہا ہے کہ اگر وہ عوام کی طرف سے چنے گئے صدر ہیں تو انکے خلاف کتنی مرتبہ شکایات کی جائیں کوئی توجہہ نہیں کیجاتی بلکہ یہہ کہا جاتا ہے کہ ان کو آپ ہی لوگوں نے چن لیا ہے ہم کیا کریں۔ ایسے کتنے کیسس ہیں۔ لہذا یہہ ضروری ہے کہ اسکا مناسب انتظام ہونا چاہئیے۔ اسکے ساتھہ ساتھہ میں یہہ عرض کرنا چاہتا ہوں کہ یہہ جو سوسائیٹیاں ہیں کسی مصدقہ پلان کے تحت نہیں ہیں اسلئے منسٹر صاحب سے مین یہہ کہنا چاہتا ہوں کہ جو پنچایت سمیتیاں ہیں انکے تحت بلاك بنا کر ہر بلاك میں مصدقہ پلان بنا کر ایسی سوسائیٹیاں چلائی جائیں اور دو چار سوسائیٹیوں کیلئے ایك ایك انسپکٹر کو مقرر کر کے ان سوسائیٹیوں کی نگرانی کیجانی چاہئیے۔ اس طرح کا انتظام ہونا چاہئیے۔ مین سمجھتا ہوں کہ ہر بلاك ایریا میں یا سمیتی ایریا میں دو۔ چار سوسائیٹیاں اسطرح قائم کر کے وہاں کے لوگوں کی ترقی کی کوشش کریں تو مفید ہوگا۔ اتنا کہتے ہوئے مین اپنی تقریر ختم کرتا ہوں۔

(*The Bell was rung*)

**I request two more minutes, Sir, because I am dealing with Excise about which I have not yet finished.**

*శ్రీ కె. సుదర్శనరావు (పాల్వంచ): అధ్యక్షా, Industries demandను బలపరుస్తూ కొన్ని విషయాలు చెపుతాను. మన ఆంధ్రప్రదేశం వ్యవసాయికంగా బాగా అభివృద్ధి చెందిందనే ఖ్యాతిఉన్నది. కొంతమంది కేంద్రమంత్రులు అన్నారట. "ఆంధ్రప్రదేశ్ అంటే కేవలం ఈ సరిహద్దులు కలిగినటువంటి తెలుగుమాట్లాడే ప్రాంతం అని ఎందుకు అనుకోవాలి. ఒకవైపు Bay of Bengal, ఒకవైపు Arabian Sea, యింకొకవైపు హిమాలయాపర్వతాల వరకు భావించి Industries ఉత్తరప్రదేశ్‌లో ఉంటే సరిపోదా, పంజాబ్‌లో ఉంటేసరిపోదా, మద్రాసులో ఉంటే సరిపోదా, ఇక్కడ వ్యవసాయం అభివృద్ధి చేస్తున్నారు. అమెరికాలో యింకా బాగా ఉత్పత్తి చేస్తున్నారు. రష్యాలో యింకా బాగా ఉత్పత్తి చేస్తున్నారు. మీరు వ్యవసాయాన్ని బాగా అభివృద్ధి చేసుకోండి. మేము యింకెక్కడో పరిశ్రమలుపెట్టి అభివృద్ధి చేస్తూఉంటాము. అనే ధోరణిలో మాట్లాడుతున్నట్లు కనబడుతున్నది. అది సరైన అభిప్రాయం కాదేమో ననుకుంటాను. ఇతరరాష్ట్రాలతో పోల్చిచూస్తే భారతదేశంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం వ్యవసాయికంగా బాగా అభివృద్ధి అయినది. ఇంకా ఎక్కువ ఉత్పత్తి చేయాల్సిన అవసరంఉంటే ఉండవచ్చు. Industries ను develop చేసి employment potentialities ను పెంచడానికి, యితర problems ను solve చేయడానికి ఆంధ్రప్రదేశ్‌కు చాల అవకాశాలు ఉన్నాయి. ఆ అవకాశాలను వినియోగించుకోకుండా ఆంధ్రప్రదేశ్ కేవలం agricultural state గానే ఉండాలనడం సరియైన పద్ధతికాదు. Agriculture లో surplus state అయినంత మాత్రాన, ఆవిధంగానే ముందుకు పోవాలని కాకుండా balanced view తీసుకుని ఒక వైపు industries ను develop చేసి, యింకొకవైపు agriculture ను కూడ అభివృద్ధి చేయడానికి పూనుకోవాలి. సమర్థులు, ఉత్సాహవంతులు అయినటువంటి Industries మంత్రిగారు మనకు ఉన్నారు. వారు చాల గట్టిగా ప్రయత్నం చేసి కేంద్ర ప్రభుత్వంవారు Basic industries ను, ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పాటు చేసేటట్లు చేయాలి. అవసరమయితే దెబ్బలాడిఅయినా సరే Basic industries ను యిక్కడ ఏర్పాటు చేయాలి. "వాటిని యిక్కడ ఏర్పాటు చేసినప్పుడే మీరు నిజంగా ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేసినవాళ్ళు అవుతారు" అనే point కేంద్ర ప్రభుత్వమునకు అర్థమయ్యేటట్లు చేయడం ఉచితం అని నేను అనుకుంటాను. మద్రాసులోనో, లేక యింకెక్కడనో steel industry పెట్టడానికి, లేక వేరే industry ని ఏర్పాటు చేయడానికి ఆలోచనలు జరుగుతాయి. ఆంధ్ర ప్రదేశ్ సమస్య వచ్చేసరికి వాయిదా వేయడం జరుగుతోందని భావింప బడుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై శ్రద్ధ తక్కువ చేస్తున్నదనేభావం ఏ పరిస్థితులలోను రాకుండా ఉండడంకోసం "ఆంధ్రప్రదేశ్ ప్రజలలో ఈ రకమైన భావం ఉన్నది. employ-

**ment position** చాల క్లిష్టంగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లో **industries develop** కావడానికి తగిన అవకాశాలు ఉన్నాయి. **Mineral resourses** ఉన్నాయి. ఇంకా ఎన్నో విధాలుగా అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఉన్నాయి. **Basic industries** ఈ ప్రాంతం లోఏర్పాటు చేయాలని" కేంద్ర ప్రభుత్వంపై **pressure** తీసుకువచ్చి అవి యిక్కడ ఏర్పాటుచేసే ప్రయత్నం పరిశ్రమలశాఖ మంత్రిగారు చేయాలి. ఏదైనాళ్ళ కళ్ళనీళ్ళు తుడవడంకోసం **drug industry** యో, లేక ఏదో ఒక చిన్న **industry** యిక్కడ పెడదాం అనే ఆలోచన చేయకుండా **basic industries** ను యిక్కడ **develop** చేయడంకోసం పూనుకుంటారని నేను ఆశిస్తున్నాను.

మారుతున్న యీసివిలిజేషన్‌లో కేవలం భూమిని దున్నుకుంటూ అభివృద్ధినిసాధించాలనే గాకుండా మన అవసరాలకొరకు కావలసిన వస్తువులను. కూడా వుత్పత్తి చేసికొనవలసియున్నది. **Scientific development, engineering development** దృష్ట్యా మనదేశమును ఎంతో ముందుకు తీసుకురావలసివుంది. ఈ విషయములో యితర రాష్ట్రాలపై ఏమాత్రం ఆధారపడక ఆంధ్రప్రదేశ్ స్వయంపోషకంగా అభివృద్ధి కావలసివుంది. అటు పరిశ్రమలలో **production** పెంచుట, యిటు నిరుద్యోగాన్ని నిర్మూలించుట యీ రెండు ప్రధానమైన విషయములు మనముందు వున్నవి. దీనికి ఒక సాధనంగా **land reforms** వున్నవి అంటున్నారు. అది మంచిదే. **Employment potentiality** పెంచవలయుననే విషయాన్ని దృష్టియందుంచుకుని భారీపరిశ్రమలు ఎక్కువగా రాష్ట్రంలో నెలకొల్పబడాలని కోరడం జరుగుతున్నది. ఇప్పుడు **Industrial Financial Corporation, Samll scale industries** కు సహాయం చేయడానికి ఏర్పాటయిందని నేను ఆశిస్తున్నాను. అందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇప్పటికైనా దాని విషయంలో ప్రభుత్వం శ్రద్ధవహించడం చాలా ముదావహమైన విషయం. ఆ విధంగా **Small Scale industries** కు మేలు కలుగుతుందని ఆశిస్తున్నాను.

ఇదివరకు 500 వరకు **Industrial Co-operatives** వున్నట్లు ఇప్పుడవి 1200 కు ఎక్కువ అయినట్లుగా కనబడుతున్నది. **Smal scale and Cottage Industries** మంత్రిగారికి వీటి విషయంలో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. వారికి చక్కని అనుభవంవుంది. వారు తెలంగాణాలో ఎంతోసేవ చేసి వున్నారు. ఈనాడు **Industrial Co-operatives** కు చాలా యిబ్బందులు వున్నవి. ప్రభుత్వం ఏమి కావలయునన్న టెండర్లుపిలిచి ప్రైవేటు వ్యక్తులనుండి వచ్చే సరుకులకు **encouragement** యిస్తున్నారే గాని **Co-operatives** ను ఏమాత్రం **encourage** చేయడంలేదు. మంత్రిగారు యీ విషయాన్ని ఆలోచిస్తారని నమ్ముతున్నాను. **Central Stores Purchase Department**

యొక్క వైఖరి యీ విషయంలో స్పష్టంగా కనబడుతుంది. **Prescribed quality** దెబ్బ తినవలయునని నేను అనడంలేదు. ఒక **prescribed quality maintain** చేస్తున్నప్పుడు **preference** మాత్రం **industrial co-operatives** కు యివ్వవలయునని, మే మేదో **loans** యిస్తున్నాముగదా అనకుండా వీటిని **encourage** చేయవలసి వున్నదని మనవి చేస్తున్నాను. వారు ప్రొడ్యూస్ చేస్తున్నప్పటికి మార్కెట్ లేకపోవడంవలన కాంపిటీషన్‌లోకి వచ్చేటప్పటికి ఎంతో అవస్థ కలుగతున్నది, ఇంతకుముందు యీ విషయాన్ని శ్రీ నాయక్ గారు చెప్పారు. ఇంకా చెప్పవలసిన విషయాలు చాలావున్నాయి, కాని సమయం అయిపోయింది. యింకొకటి రెండు విషయములు మనవిజేసి అధ్యక్షా, ముగిస్తాను.

ఇంతకుముందు **Excise Department** గురించి ధర్మభిక్షంగారు మాట్లాడుతూ నాలుగైదువేలు నెలకు లంచమిచ్చినట్లుగా చెబుతున్నారు. వారికి కనీసం పదివేల రూపాయలైనా లాభంలేకపోతే యింతమొత్తం లంచంగా యిస్తారా? ఇంత లాభకరమైన వ్యాపారాన్ని ప్రభుత్వంవారు యింకెవరికో యిచ్చి, లంచాలు ప్రోత్సహించడం మంచిదికాదు. అందువలన యీ **outlook** తో పభుత్వం మొత్తం **toddy produce** చేసేబాధ్యత అంతా తానేతీసుకుని, కాస్త కష్టమైనప్పటికి **tappers** కు **wages** నిర్ణయించి, వారిచే యీ పని చేయించి, దానికొక **rate fix** చేసి **tappers** తో **co-operative society** లను ఏర్పాటు చేసి ఆ సొసైటీలతో అమ్మించినట్లయితే బాగుంటుందేమో **experimental**గా చేయవలసినదిగా మంత్రిగారికి నేను సూచిస్తున్నాను. ఎందుకంటే వేల రూపాయలు నెలకు లంచము యిస్తున్నారంటే మరి, దానివల్ల లాభం ఎంత వస్తుందనేదికూడా ఆలోచించాలిగదా ! ఈ విషయాన్ని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. మంత్రిగారు ప్రభుత్వమునకు మేజర్ షేర్సు ఏ ఏ పరిశ్రమలలో నున్నవో, ఆ పరిశ్రమలలోని **labour representative** ను **Board of Directors** లో వుంచడానికి ప్రయత్నించాలి. ఈ విషయాన్ని మంత్రిగారు ఆజంజాహి మిల్ మీటింగులో అంగీకరించారు. దీనిని **policy statement** గా తమ సమాధానములో మంత్రిగారు చెబుతారని ఆశిస్తూ, నాకీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదము లర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : సభను సాయంత్రము 4-00 గం. లకు వాయిదా వేస్తున్నాను.

*The House then adjourned to meet again at Four of the clock.*

## The House re-assembled at Four of the clock

*(Mr. Speaker in the Chair)*

### ELECTION OF THE DUPTY SPEAKER

*Mr. Speaker*: Under Rule 8 read with Rule 7 of the Andhra Pradesh Legislative Assembly Rules, I have to first read out to the House the names of the members who have been duly nominated for the office of the Deputy Speaker together with those of the proposers and seconders.

ఎవరు **propose** చేశారు; ఎవరు **second** చేశారు ; ఎవరు **nominate** చేశారు అనే విషయాలు తమకు తెలియపరుస్తున్నాను. శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మిగారి ఒక పేరే వచ్చింది. **Propose** చేసినది శ్రీ కె. విజయభాస్కరరెడ్డి గారు. **Second** చేసినది డాక్టర్ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్యగారు, శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి అను ఒకేపేరు **nominate** చేయబడినది. ఎవరూ పోటీలేరు కనుక ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివు అసెంబ్లీ రూల్సులోని **Sub Rule** తో కలిపిన 8 వ రూలు ప్రకారం శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మిగారు డిప్యూటీ స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారని నేను ప్రకటిస్తున్నాను. (చప్పట్లు) ఇంతవరకు డిప్యూటీ స్పీకరుగానున్న వారు మంత్రివర్గంలో చేరినారు, అందువల్ల ఈ పదవికి కాళీ ఏర్పడినది. దానికి విద్యావంతురాలైన ఒక హరిజన యువతియగు శ్రీమతి టి. ఎన్. సదా లక్ష్మి గారిని మీరంతా ఎన్నుకున్నారు. నాకు చాల సంతోషంగా ఉన్నది. నేను ఆమెను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఇకనుంచి ఆమెయొక్క విధ్యుక్త ధర్మమును జాగ్రతగాను, ధైర్యముగాను నిర్వహించవలెనని ఆమెకు నేను సలహా ఇస్తూ నా సంతోషమును, అభినందనములను తెలుపుచున్నాను.

***ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య)**: అధ్యక్షా, ఈ రోజున సభ ఉపాధ్యక్ష పదవికి పోటీ లేకుండ శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మిగారు ఎన్నుకోబడడం చాల సంతోషం. ఆమెను నేనభినందిస్తున్నాను. తమరు సెలవిచ్చినట్లు ఆమెవిద్యావంతురాలు, యువతీమణి. అంతేకాకుండ కాంగ్రెసుయందు విశేషముగ భక్తి కలిగిదేశసేవచేసేవారు. నేను గత 2, 3 సంవత్సరాలనుంచి చూస్తున్నాను. చాల సరైన సక్రమమైన పద్ధతిలో క్రమశిక్షణతో, వినయ విధేయతలతో ఆమెకు వప్ప చెప్పిన కార్యక్రమాన్ని చేస్తూ వచ్చారు. అటువంటివారికి యీ పదవి లభించడం చాల సంతోషదాయకమైన విషయం. మహిళలకు ప్రధానమైనబాధ్యతలను వప్పచెప్పాలనేది పెద్దలయొక్క ఆసక్తి. నూటికి 50 మందిగా వుండే మహిళలకు సరైన ప్రాతినిధ్యం, ప్రాధాన్యత, స్థానం లభించలేదనేది కూడ దేశంలో ఉన్నది. అదికూడ ఒక కారణంగా ఈనాడు ఇది జరిగినందుకు అందరు కూడ సంతోషిస్తారని నా నమ్మకము. ఆమె హరిజన కుటుంబమునకు చెందిన

యువతీమణి. ఆమెకు నిజంగా, మంచి అవకాశం లభించింది. ఈ అవకాశాన్ని పురస్కరించుకొని తనకు వప్పజెప్పిన కార్యక్రమాలను సక్రమంగా నడిపించ గలరని నేను ఆశిస్తున్నాను. తమవంటి పెద్దల ఆశీర్వచనము ఉన్నప్పుడు, భగవంతుని ఆశీర్వచనాలు కూడ ఉన్నప్పుడు ఆమె తప్పకుండ ఆమె కార్యక్రమాలను సఫలీకృతంగా నిర్వహించగలరని నేను ఆశిస్తున్నాను, మరొకసారి ఆమె నభినందిస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి) : అధ్యక్షా, శ్రీమతి సదాలక్ష్మిగారు మన అసెంబ్లీకి ఉపాధ్యక్షులుగా ఎన్నుకోబడి నందుకు మా పార్టీతరపున కూడ హృదయ పూర్వకంగా నేను అభినందిస్తున్నాను. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు సెలవిచ్చినట్లు వారికి రెండు ప్రధానమైన అర్హతలున్నాయి. అనేక సంవత్సరాలనుంచి అణచబడిన ఒక హరిజన కుటుంబమునకు చెందిన యువతి కావడం ఒకటి. నూటికి 50 మందెగానున్న స్త్రీలు వెనుకబడివుండడం మరొక కారణం. ఈరెండు కారణాలవల్ల వారు ప్రత్యేకంగా అభినందనీయులని నేను మనవి చేస్తున్నాను. అయితే, యీ రెండు విషయాలుకూడ ఎన్నుకోబడునంతవరకే గమనించ దగినవి. ఈ అవకాశం తమకు లభించినతరువాత, లభించిన సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిన బాధ్యత వారిమీద ఉన్నదని నేను వేరుగ మనవి చేయవలసిన అవసరం లేదు. డిప్యూటీస్పీకరు అనగానే స్పీకరు విషయంకూడ వస్తుంది. స్పీకరుగారు పెద్దలు; అనుభవజ్ఞులు. ఈ **House** లో అనేక సందర్భాలలో ధైర్యంతో కొన్ని కొత్తకొత్త **conventions** ఏర్పాటు చేస్తున్నారు. వారియొక్క ఆశీర్వచనంవల్ల, **able guidance** వల్ల డిప్యూటీ స్పీకరుగారు తన కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించడానికి మంచి అవకాశాలున్నాయి. తమరు మొట్టమొదటనే సెలవిచ్చినట్లు స్పీకరుగారుగాని, డిప్యూటీ స్పీకరుగారుగాని ఆకుర్చీలో కూర్చోవడంతోనే తాము ఏపార్టీకి సంబంధించినవారమనే విషయం మరచిపోయి చాల ధైర్యంగా ప్రవర్తిస్తేతప్ప ఆస్థానానికి న్యాయం జేకూర్చడం కష్టమని నేను వేరుగ చెప్పవలసిన అవసరం లేదు. ప్రతిపక్షంలో మేము, ముఖ్యమంత్రిగారు, సభానాయకులు, మంత్రులు అంతా ఉన్నప్పుడు ఆస్థానంలో కూర్చుని న్యాయం చెప్పవలసి వుంటుంది. ధైర్యంగా ఉండవలసి వుంటుంది. ఆకుర్చీకి ప్రతిష్టను చేకూర్చవలసిన విధి స్పీకరుగారికి, డిప్యూటీ స్పీకరుగారికి ఉన్నదని నేను ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. శ్రీమతి సదాలక్ష్మిగారు యీ సదవకాశాన్ని, అనుభవాన్ని పురస్కరించుకొని తమకు వప్పజెప్పిన బాధ్యతను నెరవేర్చుటలో అందులోని లోట్లు తెలుసుకొని న్యాయం చేకూర్చగలరని ఇంకా అభివృద్ధిలోకి రాగలరని ఆశిస్తూ మరొకసారి మా పార్టీతరపున అభినందిస్తూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ మల్లిపూడి రాజేశ్వరరావు (దివి - రిజర్వుడ్) : అధ్యక్షా, శ్రీమతి సదాలక్ష్మిగారి ఎన్నిక నాకు ప్రత్యేకంగా సంతోషం కలిగించింది. శివషణ్ముఖం పిళ్ళేగారు స్పీకరు చేసిన తరువాత మరల హరిజను లెవరైనా అధ్యక్షస్థానాన్ని అలంకరించే అవకాశం కలుగుతుందా అనే సందేహం ఉండేది. అమ్మన్నరాజా గారు డిప్యూటీ స్పీకర్ చేసిన తరువాత మరల ఎవరైనా స్త్రీ ఆ స్థానం అలంక రిస్తారా అనుకునే వారము. ఈ ఎన్నికతో రెండూ తీరాయి అని అనుకుం టున్నాము. పేపరులో ఈ వార్త చూచినపుడు వారు ఈ స్థానానికి ఎన్నిక కావడంతో చాల సమస్యలు పరిష్కారం అయినాయని అన్నాను. తెలంగాణా నుంచి హరిజను లెవరికి ప్రాతినిధ్యం లేదనే సమస్య తీరిపోయింది. భారత దేశంలో ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్‌కు హరిజనుడైన సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా అయారని అనుకున్నాము, ఆంధ్రప్రదేశ్ అవతరించిన తరువాత ప్రప్రథమంగా హరిజన స్త్రీ ఉపాధ్యక్ష పదవికి ఎన్నుకోబడడం కూడా కాలానుగుణ్యంగా ఉందేమో అనుకుంటున్నాను. సంజీవయ్యగారిని ప్రత్యే కంగా అభినందించవలసిన అవసరం మరొకటి ఉంది. హరిజనులలో భేదాభి ప్రాయాలు లేవు. అందరమూ అన్నదమ్ములుగా ఉండవలసినవారమే. హరిజ నులలో ఎన్నో తెగలున్నా సోదరభావంతో మేము జీవించగలము. వారి మనోనిగ్రహం, ఉదారత సదాలక్ష్మిగారిని ఎన్నుకోవడంలో చూపించారు. అందుకు ప్రత్యేకంగా హరిజను లందరి తరఫునా సంజీవయ్యగారిని అభినం దిస్తున్నాను. ముఖ్యంగా సంతోషిస్తున్నానని చెప్పడంలో నా ఉద్దేశం— సదాలక్ష్మిగారికి మాకు ఎన్నో ఆర్గనైజేషన్సులో సంబంధం ఉంది. భారతీయ చర్మకార సంఘం అని All India సంఘం ఉంది; నాలుగు రాష్ట్రాలకు సంబం ధించిన జోనల్ సంఘం ఆఫీసు ఇక్కడ ఉంది. ఆమెను జోనల్ సంఘానికి అధ్యక్షులుగా కూడ ఎన్నుకున్నారు. వారిని నేను తరచుగా కలుసుకుంటు న్నపుడు ఎపుడూ ఆర్గనైజేషన్ గురించి ఎంతో ఉత్సాహంతో పని చేస్తూ ఉండేవారు. మేము తిరుగలేని పనులలోకూడ వారు కలిగించుకొని మొత్తం మీద హరిజనులకు గణనీయమైన సేవ చేస్తున్నారు. అందుచేత కాంగ్రెసు పక్షంవారిని ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా ఈ ఎన్నిక సందర్భంలో అభినం దిస్తున్నాను. శివషణ్ముఖం పిళ్ళేగారు అధ్యక్షులుగా వున్నపుడు అశేషమైన కీర్తిని ఆ స్థానానికి సంపాదించి పెట్టారు. ఈనాటికి భారతదేశంలో అనేక ప్రాంతాలలో వారిచ్చిన రూలింగ్సు పాటిస్తున్నారు. అలాంటి గౌరవం కీర్తి వీరుకూడ తీసుకువస్తారని ఆశిస్తున్నాను. ఈ పదవిని వారు సక్రమంగా నిర్వ హించి హరిజనులు తమకు అవకాశా లిచ్చినపుడు ఏ పదవులలోనైనా ఇతరుల కేమాత్రం తీసిపోరనే కీర్తిని తీసుకువస్తారని ఆశిస్తున్నాను. వారు కాంగ్రెసు

పక్షమునుంచే ఎన్నుకోబడినప్పటికి ఉపాధ్యక్షులుగా ఎన్నికైన తరువాత కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలనే సంబంధం లేకుండా వ్యవహరించవలసి ఉంది. ఆ కోరలను తీర్చి హరిజనులయొక్క కాంగ్రెసుపక్షం యొక్క శాసన సభ యొక్క గౌరవాన్ని నిలుపుతారని నమ్ముతూ భగవంతుడు వారికి ఆయు రారోగ్యములు ఇవ్వాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

***శ్రీమతి కమలాదేవి (ఆలేర్)**: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ శాసనసభకు ఈనాడు ఒక స్త్రీని ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకోవడం కాంగ్రెసు పక్షానికి శాసనసభకే కాక మా స్త్రీలందరికి ఎంతో ఆనందదాయకమైన విషయమని నేను అనుకుంటున్నాను. నేడు స్త్రీలు ఎంతో వెనుకబడివున్నా సదాలక్ష్మిగారు వెనుకబడ్డ స్త్రీ లోకానికేకాక హరిజనకులానికి కూడ చెందినవారు కాబట్టి ఈ రెండువర్గాలకు- ఏ విధంగా మసూమా బేగంగారు మంత్రి కావడంవల్ల స్త్రీలకు ముస్లిం ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించారో- అదే విధంగా డిప్యూటీ స్పీకర్ కావడంవల్ల ప్రాతినిధ్యం వహించవలసి ఉంటుంది. వారిని పార్టీ తరఫున ఇదివరకే అభినందించారు. మా మహిళల తరఫున వారిని అభి నందిస్తూ, వారు తమ విధులను స్పీకరుగారి ఆశీర్వచనాలతో సక్రమంగా నిర్వ హిస్తారని ఆశిస్తూ నేను ప్రత్యేకంగా వారిని అభినందిస్తున్నాను.

***శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి)**: అధ్యక్షా, హరిజనోద్య మంలో వీరేశలింగం పంతులుగారు ప్రప్రథమంగా అస్పృశ్యతా నివారణ ప్రారంభించారు, ఆనాటినుంచి ఆంధ్రచరిత్రను వెదికితే ఒక **elected post** కు అందరుకలిసి ఏకగ్రీవంగా ఒక హరిజనుణ్ణి ఎన్నిక చేయడం ప్రథమంగా సదా లక్ష్మిగారిని ఎన్నుకోవడమే అనిపిస్తుంది. ముఖ్యమంత్రిగా సంజీవయ్యగారు ఎన్నుకొబడినారనుకోండి. అది కాంగ్రెసు పార్టీ చేసిన నిర్ణయం, ఇది ఆంధ్ర దేశంలోని ప్రజాప్రతినిధులందరు కలిసి ఏకగ్రీవంగా చేసిన ఎన్నిక కాబట్టి ఇది చాల ముఖ్యమైనది. మనం వీరేశలింగం పంతులుగారి అడుగుజాడలలో నడు స్తున్నాము. తరువాత గాంధీగారి ఉద్యమం మనలనందరిని ఒకదారిలోపెట్టింది. నేను సదాలక్ష్మిగారిని అభినందిస్తున్నాను, వారు శాసనసభకు వచ్చిన తరువాత అప్పుడప్పుడు వారిని కలవడం ఉంది. వారికి ఆసక్తి ఉంది చదవాలని, సేవ చేయాలని, ఆమెగారికి చాల బాధ్యతలు వచ్చినట్లు తోస్తుంది. ఆంధ్రోద్యమం తోను ఆంధ్రచరిత్రతోను మిళితమైపోయిన చరిత్రమీది. వారుకూడ మీ దగ్గర అనుయాయులుగా రాబోతున్నారు కాబట్టి మీరు ఏ **traditions highest traditions** గా భావిస్తున్నారోఅటువంటి త్యాగం, శీలం మొదలైనవానిని నిలు బెట్టి, మీరు అన్ని గ్రూపులను ఏవిధంగా ఉత్సాహపరుస్తున్నారో అట్లానే వారు నిర్వహించగలరని ఆశిస్తున్నాను. వారిది చిన్నప్రాయం ; భవిష్యత్తు చాల

ఉన్నది. అందుకు కావలసిన పునాదులను మీ మూలంగా నేర్చుకోవలసి ఉన్నది. వారు నీతి నిజాయితీలతో ఇంకా ఉన్నతస్థానానికి పోవాలని హరిజనులు ఇంకా ఉన్నత స్థానానికి పోవడానికి అర్హత ఉందని చూపాలని కోరుతున్నాను. సంజీవయ్యగారిని కూడ అభినందించవలసిన అవసరం ఉంది. సదాలక్ష్మిగారిని డిప్యూటీ స్పీకర్‌గా చేయాలని ప్రయత్నం చేసారనే అభిప్రాయంతో కాదు, గాంధీగారు ఒకసారి చెప్పారు—హరిజనుడు ఎప్పటికైనా రాష్ట్రపతిగా అవుతాడా అని. రాష్ట్రపతి **elected post** కాబట్టి దానికి కాకపోయినా, ఒక రాష్ట్రానికి హరిజనుడు ముఖ్యమంత్రిగా రావడానికి అవకాశం దొరికింది. అదికూడా ఆంధ్రప్రదేశ్‌లో జరిగింది. దానివెనకాల ఎన్నివున్నా లెక్కలేదు. ఏదో కారణం లేనిదే ఏపని జరుగదు. కారణాలు ఏమైనప్పటికి ఆ కారణాల ఫలితంగా వచ్చినది సుఖవంతము, ఆనందవంతము అయినపుడు మనం అందరమూ గర్వంగా అందులో భాగస్వాములుగా ఉండడానికి అవకాశం ఉంది. కమలాదేవిగారు చెప్పినట్లు, ఒక హరిజనస్త్రీని ఈ పదవికి ఎన్నుకోవడంవల్ల స్త్రీలకు హరిజనులకు కూడా ప్రాతినిధ్యం ఇచ్చినట్లైనది. హరిజనస్త్రీలు చాలా వెనుకబడి వున్నారు. వారిలో విజ్ఞానవికాసాలు పెంచవలసి ఉంది. సంస్కృతి స్థాయి పెంచవలసిన అవసరం ఉంది. వారికి తెలంగాణా జీవితమే కాకుండా మద్రాసు మధ్యతరగతి జీవితంకూడ తెలుసును. వారు క్వీన్స్ మేరీ కాలేజీలో చదువుకున్నారని తెలుస్తున్నది, ఆంధ్రజీవితంలోని మెళుకువలు వారికి తెలిసినాయి కనుక నూతనమైన పద్ధతిలో ఉన్నతమైన ఆశయంతో, శాసనసభ హోదాను తమరు పవిత్రంగా ఉన్నతంగా కాపాడుతున్నారో, అదేవిధంగా మీ **absence** లో కూడ వారు నిర్వహించడానికి కావలసిన గంభీరతను ధైర్యాన్ని తెచ్చుకుని ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా చేయగలరని ఆశిస్తూ వారికి మరొకసారి అభినందనలు తెలుపుతున్నాను.

*శ్రీ జె. బి. ముత్యాలరావు (గజ్వేల్ రిజర్వ్‌డ్): **Mr. Speaker, Sir,** సదాలక్ష్మిగారి విషయము చాలమందికి తెలియదు. చిన్నప్పటినుంచి చదువు, రాజకీయాలలోనే కాకుండా స్పోర్ట్సులో కూడ ఆమెకు చాలా **activities** ఉండేవి. 1952 లో ఆమె రాజకీయ రంగంలోనికి దిగింది. పార్లమెంటు సీటుకై ఆమె పోటీ చేసినది. దురదృష్టం వల్ల ఆమె ఓడిపోయింది. మరల కామారెడ్డి నియోజకవర్గం నుంచి శాసనసభకు ఎన్నుకోబడింది. ఎప్పుడున్నా కాంగ్రెసు పట్ల భక్తి, శ్రద్ధ కలిగి, సంజీవయ్యగారు చెప్పినట్లు, చాల డిసిప్లిన్‌తో ఆమె పనిచేసేవారు. వారిని అభినందించడమేకాకుండా ముఖ్యమంత్రిసంజీవయ్యగారికి అల్లూరి సత్యనారాయణరాజుగారిని ఈ ఎన్నికకు తోడ్పడిన నాయకులందరికి అభినందనలు అర్పిస్తున్నాను. రాజేశ్వరరావుగారు అన్నారు — సదాలక్ష్మిగారి ఎన్నికవల్ల ఎన్నో సమస్యలు పరిష్కారమైనాయని, అయినా మేము సంతోష

పడుతున్నాము. మా కోరికలు మాత్రం తీరలేదు. సహృదయిత చూపుతున్నారు. హరిజనులను **encourage** చేస్తున్నారు. దానికి మేము కృతజ్ఞులము. తరువాత కూడ అవకాశం వచ్చినపుడు హరిజనులను **encourage** చేస్తారని నమ్ముతూ సదాలక్ష్మిగారికి హృదయపూర్వకమైన అభినందనలు అర్పిస్తున్నాను.

شریمتی شاہجہان بیگم (شاد نگر) — مجھے آج بڑی خوشی ہو رہی ہے اور مہاتما جی کے الفاظ میرے کانوں میں گونجتے ہیں کہ ”ایک روز ایسا آئیگا جبکہ ہندوستان کا جھنڈا ہریجن عورت کے ہاتھ میں لہرائیگا“۔ ہندوستان کا جھنڈا تو خیر ایک روز ہریجن عورت کے ہاتھ میں لہرائیگا لیکن آج حیدرآباد میں آندھرا پردیش میں جو ہندوستان کا ایک ٹکڑا ہے وہاں ایک ہریجن عورت نے جھنڈا لہرایا ہے۔ یہہ ایک اصول بات ہے کہ آج ہریجنوں میں جو سب سے کم طبقہ کی عورت ہے اسکو ڈپٹی اسپیکر کی جگہہ دی گئی ہے۔ شاباش ہے ایسے مردوں کو جنہوں نے عورتوں کو اوپر اٹھایا ہے ورنہ ترقی کا دار و مدار تو خطابوں پر، اعلی خاندانوں پر، کتابوں میں اور زبانی طور پر ہوا کرتا تھا۔ عورتوں کی تعریف تو کیجاتی تھی لیکن انکی زندگی کا اصل مقصد چولہا سنبھالنا سمجھا جاتا تھا۔ آج ہم دیکھہ رہے ہیں کہ سنجیویا راج نے عورتوں کو اوپر اٹھایا ہے۔ ایک عورت کو منسٹری دی اور دوسری عورت کو ڈپٹی اسپیکری۔ مجھے امید ہے کہ وہ اسطرح عورتوں کو آگے بڑھانے کی کوشش کرینگے۔ بہادر ماں کے بہادر بچے ہوتے ہیں۔ اگر آپ ماں کو اونچا اٹھائینگے تو اس کے بچے بھی اونچے اٹھینگے کیونکہ جیسی ماں ہوتی ہے ویسے بچے ہوا کرتے ہیں۔ اگر ماں اچھی نہ ہو تو بچے بھی اچھے نہ ہونگے۔ بہر حال آج حیدرآباد میں ایک ”ہریجن ماں“ کو اوپر اٹھاکر یہاں کے بچوں کو بھی نہ صرف سارے ہندستان میں بلکہ ساری دنیا میں انکا مقام اونچا کیا گیا ہے۔

*శ్రీ ఎన్. శ్రీనివాసరావు(తాడేపల్లిగూడెం రిజర్వుడు): అధ్యక్షా, ఈ రోజు శ్రీమతి సదాలక్ష్మిగారిని మనయొక్క శాసనసభకు ఉపాధ్యక్షురాలిగా ఎన్నుకోడంలో చేసిన ఉత్తమ నిర్ణయంగురించి పలువురు విజ్ఞులు, పెద్దవారు మాటలాడారు. వారందరితో నేను ఏకీభవిస్తున్నాను. ఇప్పుడు అధ్యక్ష స్థానంలో ఉన్న తమరు, ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ వేమవరపు రామదాసు పంతులుగారు. పూజ్యులైన నాగేశ్వరరావుపంతులుగారు, శ్రీ చెరుకువాడ నరసింహం పంతులుగారు హరిజనుల అభివృద్ధికి కృషి చేసినారు. బ్రాహ్మణోత్తములైనవారు మొట్టమొదట "నడువదగినట్టి వీధుల నడువనైన తాను నడుచుచున్నప్పుడు 'నేనుమాల, నేను మాల' అనుచు చనగవలయు ఊరకే చనగరాదు" అని నిర్దేశించారు. వారు

అన్ని వీధులలో నడువడానికి వీలులేదు. ఏదో ఒక వీధిలో హరిజనులు నడవాలి. ఆ ఒక్క వీధిలో నడిచేటప్పుడు కూడ మైకైతే లేదుగాని వాడే మైకులాగ "ఏమండోయ్, నేను మాలవాడిని వస్తున్నాను, తప్పుకోండి" అని **self-annoucement** చేసుకుంటూ వెళ్ళవలసిన పరిస్థితులలో ఉన్న హరిజనుడికి యీనాడు జరుగుతున్న గౌరవాన్ని మీ శిష్యకోటి పరమాణువులమైన మేము కూడ బ్రతికిఉండి చూచి సంతోషించగలుగు తున్నందుకు చాల సంతోషిస్తున్నాము అని మీద్వారా మనవిచేస్తున్నాను. అంతేకాదు. ఆంధ్రదేశములో అస్పృశ్యతా నివారణకోసము మహాత్మాగాంధీ 1931-32 సంవత్సరములో హైత్రయాత్ర సాగించినప్పుడు తూర్పుగోదావరిజిల్లా, ఇతరప్రాంతాలలో నల్ల జండాలు చూపించి గాంధీమహాత్ముడు భారతసంస్కృతికి, హిందూ మతానికి తీరని అపచారం చేస్తున్నాడు అనే బ్రహ్మాండమైన సభలు జరిగినరోజులు స్మృతికి వచ్చినపుడు అటువంటి బ్రహ్మాండమైన మేధావంతులులను వేదాంతులను తత్వశాస్త్రవేత్తలను ఎదుర్కొని యావత్ భారతదేశముగా హరిజన సమస్యకు ఇంత ప్రాముఖ్యత తీసుకురాగలుగుతారనే ఆశ మాకు చాల తక్కువగా ఉండినది. అయినప్పటికి మీబోటి వారు, మేధావంతులు విద్యావంతులు ఆనాడు త్యాగంచేసి అస్పృశ్యతా నివారణకు నడుంకట్టుకున్నదాని ఫలితముగా ఇవాళ ఇలాంటి అవకాశాలు మాకు లభిస్తున్నాయనే విషయం జ్ఞప్తికి తీసుకువస్తున్నాను. అయితే దేశంలో ఏలాటిరాజ్యంస్థాపనచేయాలి అనే ప్రధానమైన విషయాలలో అభిప్రాయభేదాలు ఉన్నప్పటికి అటుసోషలిస్టుసోదరులుగాని కమ్యూనిస్టుమిత్రులు గాని అస్పృశ్యత అంతరించాలని అంగీకరిస్తారు. ఎందుచేతనంటే మొట్టమొదట మా అల్లూరి సత్యనారాయణరాజుగారు, శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారు, వీరి గోత్రాలన్నీ ఒకటే. ఒకే గోత్రంలోఉండి అస్పృశ్యత పోవాలని మాబోటి యువకులకు ప్రోత్సాహం ఇచ్చి జైలులో ఉన్నప్పటి మంచి శిక్షణ, రాజకీయ అభ్యాసాలు చెప్పించారు. అందుచేత నాకు చాల సంతోషంగా ఉంది. ఏదైనా ఒక సందర్భంలో ఏకగ్రీవమైన నిర్ణయం యీ శాసనసభలో పూర్వం ఒకే గోత్రీకులుగా ఉన్నవారంతా చేస్తారేమోనని చూస్తున్నాను. ఈనాటికి అలాంటి నిర్ణయాన్ని అఖిలపక్ష గోత్రాలవారు కలిసి చేసినందుకు అన్నిపక్షాలవారిని అభినందిస్తున్నాను. ఒక విషయం మనవిచేసి ముగిస్తున్నాను. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిలాంటివారు **Cabinet** లోనికి వచ్చిన తరువాత మాబోటి పొట్టివాళ్ళమొర వినేవారు అసలు ఉంటారా అనే సందేహం చాలావరకు వచ్చింది. నాకంటె పొట్టి సదాలక్ష్మిగారు. మేము ఇద్దరమూ కూడ శ్రీ సంజీవరెడ్డిగారిని పొట్టివాళ్ళ **joint representation** అని చాల విషయాలలో చూస్తూవచ్చాము. చివరకు మాలాంటి పొట్టివాళ్ళకు కూడ సాంఘిక న్యాయం చేకూర్చారు. అందుచేత మా అభినందనములు చెల్లిస్తూ విరమిస్తున్నాను.

**శ్రీమతి శాంతాబాయి (కల్వకుర్తి-జనరల్)** : అధ్యక్షా, ఈ నాడు సుదినం. మా సౌభాగ్యం. మా సదాలక్ష్మిగారు డిప్యూటీ స్పీకరుగా పోటీలేకుండా ఏకగ్రీవంగా వచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు చెబుతున్నాను. ఎందుకంటే ఈ నాడు కొంత భయంఉండె, ఏమో, మా షుకూర్ బేగు, ఎం. ఎల్. ఏ గారు కొంత భయం చూపించి ఉండిరి. పోటి మూడు, నాలుగు, ఏడువరకు పోటీ పెడతాము అన్నారు. వారికి ప్రతేకంగా ధన్యవాదాలు. ఎందుకంటే ఇంతకు ముందు మన విద్యామంత్రిగారు చెప్పినారు "అటువంటి సమయమువస్తే నేను ధైర్యంగా మీ వెంట ఉంటాను." ఆ ధైర్యము ఈ నాడు నా ఎదుట కనబడుతున్నది. విద్యామంత్రిగారికి నా దన్యవాదాలు. షుకూరుబేగుగారి వెంట ఉండకుండా అన్నట్లు చేసి చూపించారు. ఈ సభలోని నాయకులకు, పూర్తి సభవారికి కూడ ధన్యవాదాలు యిస్తున్నాను. ప్రత్యేకముగా స్పీకరుగారి ఆశీర్వాదము మా సదాలక్ష్మిమీద ఎల్లకాలం ఉండవలె. ఎందుకంటె ఆమె ఆడమనిషి. ఎట్లా భయము పడకుండా ధైర్యంగా చేయగలరో! నేను ఆమె ఈ నాటికి తొమ్మిది ఏండ్లుగా శక్రటరిగా ప్రెసిడెంటుగా పని చేస్తున్నాము. ఆమె చాల ధైర్యశాలి అని మీకు నేను విశ్వాసముగా చెబుతున్నాను. తమ ఆశీర్వాదము ఆమెమీద ఉండవలె. ఆమె ధైర్యంగా పనిచేస్తుందని ఆమె తరపున విశ్వాసం ఇస్తున్నాను. అందరి ఆశీర్వాదము మరొకనారి పొందాలి. ఆమెపేరు సదాలక్ష్మి. సదా అనగా ఎల్లప్పుడు ఆమె **Chair** లో ఉండగా అవకాశము యిస్తారనుకుంటూ శలవు తీసుకుంటున్నాను.

***శ్రీ వి. రామారావు (షాహదాద్-రిజర్వ్‌డ్)** : అధ్యక్షా, నేడు మన ఆంధ్ర రాష్ట్రానికి హరిజనజాతినుండి డిప్యూటీ స్పీకరుగా ఎన్నుకోవడం గొప్ప కీర్తి అని నేను యీ ప్రకారంగా భావిస్తున్నాను. అందులో శ్రీమతి సదాలక్ష్మిగారితో ఆమె స్కూలుకు పోయే నాటినుండి నాకు పరిచయము ఉండెను. శ్రీమతి సదాలక్ష్మి, మేము కొంతమందిమి 1941-42 లో మాజాతిగురువైన శ్రీ అరిగె రామస్వామియొక్క శిష్యవర్గములో ఉంటిమి. అయితే వారియొక్క మండలిలో మేము నేర్చుకున్న జాతివిద్య, దేశవిద్య అనేటటువంటిది కూడ నేడు నిజముగా యీ దేశములో ఋజువు అవుతున్నదని యీ ప్రకారంగా చాల సంతోషిస్తున్నాను. హరిజన జాతిలోకూడ ఎన్నోకులాలు ఉన్నాయి. అయితే హరిజనజాతిలో అన్నిటికన్న వెనుకబడినకులం బంగికులం అని మనకందరకును తెలుసును. అయితే ఆమె బంగికులంలోపుట్టి యీనాడు రాష్ట్రి అసెంబ్లీకి ఉపాధ్యక్షురాలు అయినది. ఇది చాల గొప్పవిషయము. ఆమెయొక్క పెండ్లి కాలంలో జగడా అనేకంగావచ్చి ఆమెపెండ్లి భంగం కావడానికి ఒకమార్గం ఉండినది. ఈనాడు సంతోషించవలసిన విషయం, ఆమెభర్తకూడ ఒక గెజెటెడు ఆఫీసరు. ఆయన మాదిగ కులంలోపుట్టి ఆమె బంగికులంలోపుట్టి inter

**caste marriage** అయినది, మాదిగవారందరు ఆపెండ్లి చేయకూడదని దండెత్తినపుడు మేము ఒక పెద్ద **voluntary corps** తయారుచేసి మాదిగ యువకుల సంఘం తయారుచేసి ఆమెకు మంచి మార్గంపైసి మంచి బలంపైన పెండ్లి పేరంటాలు చేసినవారిలో నేను ఒకడను. పూర్వం కవులు "రారాజునై స్వప్న రాజ్యమేలిన భంగి హైందవుల్ పూజించు నావురీతి" కన్న కలలు కలలుగానే ఉండినవి. ఇది గాంధియుగం గాంధీరాజ్యం. గాంధీజీ అన్నమాటలు యీనాడు మనకు త్రికరణశుద్ధిగా తయారవుతున్నవి. ఇప్పుడు తెలంగాణాహరిజనుల పక్షాన డిప్యూటీస్పీకరు మన సదాలక్ష్మిగారు ఎన్నికయినంత మాత్రాన తెలంగాణా హరిజన సమస్య పూర్తి అయినదంటే అది సరియైన జవాబుకాదని నేను ఈ ప్రకారంగా మనవి చేస్తున్నాను తెలంగాణాలో హరిజనులు అధమాధమ స్థితిలో ఉన్నారు. తెలంగాణా హరిజనులకు ప్రాతినిధ్యము లేదు. అందుకొరకు మన రాష్ట్రమంత్రులు, ముఖ్యమంత్రి తెలంగాణా హరిజనులకు ప్రాతినిధ్యము సరిగ్గా ఇచ్చి వారిని ఆంధ్ర హరిజనులతో సమానంగా చేయగలుగుతారని యీ ప్రకారంగా ఆశించుతున్నాను. డిప్యూటీ స్పీకరుగా ఎన్నికయిన శ్రీమతి సదాలక్ష్మిగారికి భగవంతుడు దీర్ఘ ఆరోగ్యమును ప్రసాదించి ఆమెకు బుద్ధి బలము, భుజబలము కలుగజేయవలెనని యీ ప్రకారంగా ప్రార్థిస్తూ నా ఉపన్యాసమును ముగిస్తున్నాను.

شری مرزا شکور بیگ (ورنگل) — مسٹر اسپیکر سر — آج کے دن سب بولے ہیں سب نے مبارکباد دی ہے میں بھی اسکی تائید کرتا ہوں۔ میرے متعلق یہہ کہا جاتا ہے کہ میں عورتوں کا مخالف ہوں۔ میں عورتوں کا کیسے مخالف ہو سکتا ہوں جب کہ میری ماں عورت ہے۔ میری نانی عورت ہے۔ میری بیوی عورت ہے (Loud laughter) تو میں عرض کر رہا تھا میں عورتوں کا مخالف کیسے ہو سکتا ہوں۔ لیکن ایک بات ہے۔ میں یہہ دیکھتا ہوں کہ ہماری بہنوں کے ساتھہ کتنا ہی سلوک کیا جائے وہ خوش نہیں ہوتیں۔ ایک چیز مل جانے کے بعد دوسری چیز کے لئے کوشش کرتی ہیں۔ اب تو وہ چاہتی ہیں کہ جناب والا جس کرسی پر بیٹھے ہیں وہاں بھی ایک عورت ہی ہو۔ چیف منسٹر بھی عورت ہی ہو تمام منسٹرس بھی عورتیں ہوں۔ یہاں کے تمام ایم- ایل- ایز- بھی عورتیں ہوں۔ اگر وہ چاہتی ہیں کہ مرد گھروں میں بیٹھہ کر بچوں کو سنبھالا کریں ----

شریمتی شاہ جہاں بیگم — ضرور سنبھالنا چاہئیے۔ ہم نے آج تک سنبھالا ہے —

شری مرزا شکور بیگ — میں اس کا مخالف نہیں ہوں۔ وہ دن اگر آنے والا ہے تو آئے لیکن میری گذارش یہہ ہے کہ میری زندگی میں نہ آئے تو

اچھا ہے - میں عورتوں کا مخالف نہیں ہو سکتا - مجھے بڑی خوشی ہوئی کہ متفقہ طور پر یہہ انتخاب عمل میں آیا ہے - وہ تلنگانہ کی ہیں - ہریجن ہیں - اور سب سے بڑھکر یہہ کہ وہ عورت ہیں - میں سمجھتا ہوں کہ یہہ خوشی کا دن ہے - مجھے امید ہے کہ ایوان کے وقار کو اور اوس کرسی کے اقتدار کو آپ نے جسطرح قائم رکھا ہے وہ بھی قائم رکھینگی - اس کے ساتھہ میں دعاء کرتا ہوں کہ اون کی بچی آئندہ آندھرا پردیش کی اسپیکر بنے اور اپنی ماں سے بھی آگے بڑھ جائے -

***శ్రీమతి సి. హెచ్. అమ్మన్నరాజా (అత్తిలి)** : అధ్యక్షా ! ఈరోజు మరల స్త్రీలు సంతోషించవలసిన అవకాశం దొరికింది. మహాత్మాగాంధీ తరువాత అనేకులు మీతోసహా ఎంతోమంది హరిజనోద్ధరణకు, స్త్రీజనోద్ధరణకు ఎంతో కాలంనుండి పాటుపడుతున్న విషయం అందరకూ తెలుసు. ఈనాడు ఇటువంటి అవకాశములు స్త్రీలకు, హరిజనులకు కల్గుతున్నవి. స్త్రీల కాన్ఫరెన్సులు పెట్టి ముత్తులక్ష్మిరెడ్డి మిసెస్ కజిన్స్ లాంటివారు ఎంతోకాలం చాలా దీక్షతో పని చేయబట్టి ఈ విషయములో చలనం కల్గింది. అదీగాక రోజులుకూడ మారాయనుకోండి. అందువల్ల మాకు ఇలాంటి అవకాశాలు కల్గుతున్నాయి. నేషనల్ స్ట్రిగుల్ లో ఏవిధంగా పురుషులతోపాటు స్త్రీలుకూడా దేశాన్ని ఉద్ధరించటానికి, దేశాన్ని బానిసత్వంనుండి తప్పించటానికి ఎంత బాధ్యత వహించారో అదేవిధంగా దేశాన్ని పరిపాలించడంలో కూడ పురుషులతోపాటు స్త్రీలకు కూడా బాధ్యత వుంది. అదేదృష్టితో జిల్లాపరిషత్ బిల్లు time లో ఈ బాధ్యత మాకుకూడా కొంత అప్పజెప్పమని మేము గట్టిగా పట్టుబట్టి స్త్రీ ప్రతినిధులను తెచ్చుకొన్నాము. అధికార సూచకంగా మేము సంతోషించి చెప్పటంలేదు కాని మామీద విశ్వాసం వుంచి అన్ని రంగాలలో మాకు బాధ్యత అప్పగిస్తే మాకు సమర్థత వున్నా, లేకపోయినా సిన్సియారిటితో పనిచేసి సమర్థత తెచ్చుకోగల్గుతాము అనే విశ్వాసం మాకు వుంది కనుక పట్టుపట్టామని చెబుతున్నాను. స్త్రీలు ఏ బాధ్యతను స్వీకరిస్తున్నా కొంత త్యాగం చేస్తున్నారన్న మాట. పురుషులవలె కాకుండా అనేక బాధ్యతలను, ఇండ్లలోని బాధ్యతలను, పురుషులు నిర్వహించలేని బాధ్యతలు నిర్వహిస్తూ వుంటారు. అలా నిర్వహించవలసిన బాధ్యత స్త్రీలపై వుంది, అయినా ఈ రంగాలలో కూడ బాధ్యతను నిర్వహించటానికి అవకాశం ఇవ్వమని అడిగాము. అందుచేత ఈ విధంగా అవకాశం ఇచ్చినందుకు ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెల్పుతున్నాను. అంతేకాకుండా మొత్తం శాసనసభ్యులందరూ ఇది గౌరవం అనుకొని పోటీపెట్టకుండా ఏకగ్రీవంగా గెల్పించినందుకు అందరకూ కృతజ్ఞత తెల్పుతున్నాను. ఇటువంటి సమయాలలో అంతా సోదరులముగా వుంటూ, ఒకరిపై ఒకరు విశ్వాసం వుంచుకొంటూ, ఒకరికి ఒకరు సహకరించుకొంటూ ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా ప్రతి కార్యక్రమమును కూడా చక్కగా నిర్వహించుకో

వలసిన అవసరం వుంది. ప్రతిఒక్కరు తమ బాధ్యతను గుర్తించి చక్కగా నిర్వహిస్తే దేశం ప్రతి రంగంలోనూ వృద్ధిలోనికి రావటానికి అవకాశం వుంటుంది. ఈనాడు మా సోదరి ఆయిన సదాలక్ష్మిగారికి ఈ అవకాశం కల్గినందుకు హరిజనులకు, స్త్రీలకు మొత్తంమీద శాసనసభ్యులందరి విశ్వాసాన్ని పొందుతారు. గౌరవాన్ని తెచ్చుకొంటూ ఎవరికి వెనుకబడకుండా ఎవరికంటే తగ్గిపోకుండా, చక్కగా చదువుకొని సిన్సియర్‌గా తమ కార్యాన్ని సక్రమంగా నిర్వహిస్తారనే విశ్వాసం మాకు వుంది. మనమందరం కూడా వారితో సహకరించి, వారికి ఉత్సాహాన్ని, ధైర్యాన్ని ఇచ్చి వారిచే చక్కగా కార్యక్రమాలను నడిపించే బాధ్యత మనమీద వుంది. ఆ విషయంలో ఎవరూ లోపం చేస్తారని నేను అనుకోవటంలేదు. హరిజనులైన శివషణ్ముగం పిళ్ళెగారికి **Speaker** పదవి ఇచ్చారు. అంతవరకు ఆయన సమర్థత ఎవరికి తెలియదు. స్పీకర్‌గా వచ్చిన తరువాత వారిలో వున్న సమర్థత తెలిసింది. అలాగే మరకతం చంద్రశేఖరంగారు పార్లమెంటులో డిప్యూటిస్పీకర్‌గా వున్నప్పుడు చక్కగా నిర్వహిస్తూ మంత్రులు వున్నా, లేకపోయినా ఎంతో సమర్థతతో నడిపేవారు. కర్మంచాలక హరిజనులే వారికి ఏదిమంచో తెలియక వారిని **defeat** చేయించారు. గౌరవం ఇచ్చుకోవలసిన మనిషికి ఇచ్చుకోలేదు. ఎన్నికలలో ఆమెను ఓడించారు. అయినా ఆమెలో వున్న గొప్పతనం గ్రహించి జవహర్‌లాల్ నెహ్రూ వారిని **Pay Committee** లో మెంబర్‌గా చేశారని అనుకొంటాను. ఈనాడు ఇక్కడ స్త్రీకి అవకాశం ఇచ్చినందుకు, నల్గురు ప్రిసైడింగ్ ఆఫీసర్లలో డిప్యూటీ స్పీకర్ స్త్రీ అయినందుకు చాలా సంతోషం. ఈనాడు ఒక **trend** కన్పిస్తున్నది. అది విజృంభిస్తూ పోతూవుంటుందని ఆశిస్తూ ఈ విధంగా స్త్రీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నందుకు అందరకూ నా కృతజ్ఞత తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

***శ్రీ టి. జియ్యర్‌దాసు :** అధ్యక్షా, మీరు వేదప్రియులు. అంతేకాదు. ఉపనిషత్తులకు వ్యాఖ్యానము కూడ వ్రాస్తున్నారు. అందులో ఒక ధర్మము మీ హయాములో బైటికి రావడము ఎంతో గొప్పవిషయము. మొట్టమొదట వేదసంహిత. చేయమని మనకు ధర్మములు ఉన్నవి. తరువాత ప్రభుసంహితాలు చేయమన్నారు. కాని అది రాణించనప్పుడు కాంతా సంహితము చేయమన్నారు. ఇక్కడ ఈ శాసనసభ యొక్క హయాములోనే మీరు ఒక స్త్రీని ఈ సభకు ఉపాధ్యక్షపదవికి ఎన్నుకుని మనయొక్క సప్తాలన్నింటినీ, అందులో నున్న విధి నిషేధాలు అన్నింటికిని కాంతా సంహితులను ఉపాధ్యక్షులుగ చేసినందుకు మీకు నా ధన్యవాదములు తెలియపరుస్తున్నాను. అంతే కాదు. ఒక మహాకవి తన హృదయములో ఉన్న ఆవేశాన్ని యీ క్రింది విధముగ వెలిబుచ్చాడు.

పాకీపిల్లగ ఆడిపోసుకుని । ఈ పాపిష్టి లోకంబు నీ
బాకీ తీర్చుకొనంగ లేదు । జగదాంబా జన్మజన్మాలకున్.

అన్నాడు ఆ మహాకవి. అలాంటి బాకీని ఈ దినమున యావద్భారతదేశములో మున్ముందుగా మన ఆంధ్రప్రదేశ్ లో తీర్చుకున్నందుకు ఆంధ్రప్రదేశ్ లో నున్న హరిజన నాయకులకు, తరువాత గౌ॥ కాంగ్రెసుసభ్యు లందరికీ మా జాతి తర ఫున ధన్యవాదములు తెలుపుకుంటున్నాను. ఇంతకుపూర్వం మాట్లాడినటు వంటి స్త్రీలలో నొకరు చెప్పింది ఏమిటంటే గాంధీగారు ఒక హరిజన స్త్రీని అధ్యక్ష స్థానమునకు రావలసిఉందని అన్నారని చెప్పారు. అంతవరకే కాదు. మీరు ఇంకొక అడుగు ముందుకువేశారు. మాలో మాకు తక్కువగయున్న భంగీ వారిని ఈ దినము మీరు ఉపాధ్యక్షులుగ ఎన్నుకోబడేటట్లు చేశారు. అందుకు ఆంధ్రప్రదేశ్ గర్వపడుతున్నదని మీకు మనవి చేస్తున్నాను. ఈమధ్య పూజ్య బాపూజీ జగజ్జీవన్ రామ్ గారు ఒక కోరికను కోరారు. భంగీలు ఎక్కడైనాసరే ఉంటే మంత్రిపదవి నలంకరించవలసి ఉన్నదని నెల్లూరులో ఒక బహిరంగసభలో తన ఉపన్యాసములో వెల్లడించారు. ఇదే గనుక మంత్రిపదవి అయినట్లయితే ఈ గౌరవము మాకు దక్కేది కాదు. ఎందుకంటే పూజ్యబాపూజీ కోరింది అది కాదు, భారతదేశము యొక్క అధ్యక్షస్థానము కోరమని అంటే, రాజేంద్ర ప్రసాదుగారి స్థానములో కూర్చోపెట్టమని అన్నారు. 1905వ సంవత్సరములో మీరు, మీ అనుయాయులు అయిన గూడూరు రామచంద్రరావుగారు హరిజనో ద్ధరణ కోసము మొట్టమొదటిసారిగ ప్రాతిపదిక వేసినటువంటివారు. కాబట్టి అనాడు మీరు కోరినటువంటి కోరిక ఈనాడు మీ హయాములోనే నెరవేరి నందులకు మేము, మా జాతివారము అందరము ఉబ్బితబ్బిబ్బులౌతున్నా మని మనవి చేస్తున్నాము. మనకు ఈ దినము ఉపాధ్యక్షులుగ ఎన్నుకోబడిన శ్రీమతి సదాలక్ష్మిగారు చాలా చిన్నవయస్సులో ఉన్నదనుకోవచ్చు. కాని ఆమె అగర్భ శ్రీమంతురాలు. ఆమె అగర్భ సంపన్నములో ఉన్న కుటుంబములో జన్మించి నది. వారి కుటుంబములోని వారందరు సంపన్నవంతులు. అయితే అందులో ఈమెకు లక్ష్మి పదవి నిచ్చారు. అందువల్లనే ఆమెకు సదాలక్ష్మి అని పేరు పెట్టారు. కాని ఆమె భర్తగారు **D. E. O.** పని చేస్తున్నారు. ఆయన సరస్వతీ సంపన్నుడు. మన శాస్త్రములలో సరస్వతిన్నీ, లక్ష్మిన్నీ ఎన్నడును కాపురము చేసినట్లు మనము వినలేదు. అయితే వారిరువురు మాత్రము ఏలాంటి పొరు పొచ్చములులేకుండా ఒకరి నొకరు కలుపుకునిపోతున్న సహజీవనులు. బహుశః మన శాసనసభకు గౌరవ ప్రతిష్టలు గలది, ఈ పదవికి తగినటువంటిది అని అని పించుకున్నది. ఆమె నాకంటే చిన్న వయస్సుగలది కనుక, ఆమె ఈ పదవి నలంకరిస్తున్నందుకు అభినందిస్తూ, దానితోబాటు ఆశీర్వదిస్తున్నాను.

***శ్రీమతి వై. సీతాకుమారి (ఖాన్ప్వాడా)** : అధ్యక్షా, శ్రీమతి సదాలక్ష్మి మన శాసనసభకు ఉపాధ్యక్ష పదవికి ఎన్నుకోబడినందుకు ఆమెను నేను

అభినందిస్తున్నాను, ఆమె తన విధులను సక్రమముగ నిర్వహించుకుంటూ, ప్రజలకు సేవచేస్తుందని నాకు నమ్మక మున్నది. ముఖ్యంగా మా నిజామాబాదు జిల్లానుంచి ఆమె ఎన్నికై వచ్చిన తరువాత ఆ జిల్లాలోని హరిజను లందరికి ఆమె ఎంతో ఓపికతో సేవచేస్తూ వస్తున్నది. నేను, ఆమె ఇద్దరము కూడ ఆ జిల్లానుంచి వచ్చిన సభ్యులమేగనుక, నా నియోజకవర్గమని, ఆమె నియోజక వర్గమనే, భేదము లేకుండా శాను పర్యటించేది జిల్లాఅంతాకూడా చూచుకోమని చెప్పాను అయితే నాకు కలిగిన భయము ఏమిటంటే, ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక అయిన తరువాత ఆమె ఆ జిల్లాప్రజలను మరచిపోతుందేమోనని నేను అనుకుంటున్నాను. **M. L. A.** కాకముందు మేము ఇద్దరము ఏ విధముగ ప్రజలకు సేవచేస్తూ వచ్చామో, **M L.A.** అయిన తరువాత నేనున్నూ, ఇప్పుడు ఉపాధ్యక్ష పదవికి ఎన్నిక అయినతరువాతకూడ ఆమెయున్నూ, ఇదివరకు మాదిరిగా చిట్టచివరవరకు ప్రజలకు సేవచేస్తూ ఉండాలని నేను అభిప్రాయపడుతున్నాను. మరొక విషయముకూడ చెప్పదలచాను. మాకు ఇద్దరికీ ఎంతో అన్యోన్య స్నేహభావము ఉన్నది. నేను ఖద్దరు ధరించి టీచరు స్థానములో కూర్చొని ఉండెటప్పుడు, సదాలక్ష్మికూడ ఖద్దరు ధరించి విద్యార్థినుల ప్రక్కన కూర్చుని ఉండేది. అప్పటినుంచి మేము ఇద్దరము జాతీయోద్యమములో పాల్గొని ఎంతో ఉత్సాహముతో ఆ ఉద్యమమును నడిపించుకుంటూ వచ్చాము. ఈనాడు ఆమె మన శాసనసభకు ఉపాధ్యక్ష పదవిని అలంకరింపచేయబడినందులకు ఆనందించవలసిన విషయము. అందుకు ఆమెను అభినందిస్తున్నాను.

***శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ: (ఖమ్మం-జనరల్)** అధ్యక్షా, ఏలాంటి పోటీ లేకుండా శ్రీమతి సదాలక్ష్మి మన శాసనసభకు ఉపాధ్యక్షపదవికి ఎన్నుకోబడినందుకు ఆమెను నేను అభినందిస్తున్నాను. దానితోబాటు శాసన సభ్యులందరు ఏకగ్రీవముగ పోటీ లేకుండా ఆమెను ఎన్నుకున్నందుకు సభ్యులనందరినీ కూడ అభినందిస్తున్నాను. ఒక స్త్రీ అందులో హరిజన యువతి శాసనసభకు ఉపాధ్యక్షురాలు కావడము మనము అందరము ఎంతో సంతోషపడుతున్నాము. మీరు స్త్రీ జనాభ్యుదయము కొరకు కృషిచేసిన వ్యక్తి. ఆమె కళాశాలలో విద్యను అభ్యసించింది. అందులో వెనుకబడిన జాతులకు విద్య అభ్యసించడమనేది ఎంతో కష్టతరమైన విషయము. ఎన్నో అవకాశములున్నప్పటికినీ కూడా విద్య రావడడము అంటే ఎంతకష్టమో అది స్త్రీలమైన మాకే తెలుసు. స్త్రీలకు విద్య రాడమంటే ఎంతో గొప్ప విషయము. అందులో ఆమె ఎంతో సమర్థురాలు. చక్కని **social worker.** ఒకసారి ఆమె ఈ సభలో ఉపన్యసించగా నాకెంతో ఆశ్చర్యం వేసింది. ఆమె **problems** 'ను ఎంతో **deep** గా **study** చేసి అర్థముచేసుకోగలిగినట్లుగా ఉపన్యాసమువల్ల నాకు అర్థమైనది. ఆమె ఎంతో ధైర్యముతో, బాగుగ మాట్లాడగలిగింది. ఎంతో అనుభము ఉన్నట్లుగా మాట్లాడింది. అందుకు

మాలోమేము ఎంతో సంతోషపడ్డాము. ఆమె రాజకీయ జీవితము గురించి ఆలోచిస్తే ఆమె భారతీయ హరిజన సంఘాధ్యక్షురాలుగా స్త్రీలను గురించి చెప్పారు. ఈ ఉపాధ్యక్షు పదవినిఆమె ధైర్యముతో సక్రమముగ నిర్వహించగల దని మాకు నమ్మకము ఉన్నది. మరొకసారి ఆమెను అభినందిస్తూ ఆమెకు ఆయురారోగ్య, ధైర్యసాహసములు ప్రసాదించు గాక అని భగవంతుని ప్రార్థిస్తూ ఆమెను ఆశీర్వదిస్తున్నాను.

مسٹر فار سوشیل ولفیر (شریمتی معصومه بیگم) — مسٹر اسپیکر سر — مین صرف ایك هی منٹ لونگی - مجھے فخر هے که شریمتی سدا لکشمی میرے هی حلقے کی رهنے والی هیں - وه میری ووٹر هیں - مین بهی سب کے ساتهه مبارکباد مین شریك هون - مجھے اس سلسله میں دوگنا فخر حاصل هے - اس لئے که وه میرے هی حلقے سے آئی هیں - مین شریمتی سدا لکشمی کو گذشته تین سال سے جانتی هون - مین نے همیشه انکو سنجیده اور خاموش پایا - مین دوسرے ممبرون کو بهی مبارکباد دیتی هون که انهون نے متفقه طور پر ایك ایسی عورت کا انتخاب کیا هے جن کا تعلق هریجن طبقه سے هے -

***శ్రీమతి టి ఎన్.సదాలక్ష్మి:** అధ్యక్షా, ఈ శాసనసభకు నన్ను ఉపాధ్యక్షు రాలుగా గౌ. సభ్యులందరు, మీరు నన్ను ఏకగ్రీవముగ ఎన్నుకున్నందుకు అభినందిస్తున్నందుకు, మీరు ఆ విషయమును గురించి **announce** చేసి ఆశీర్వ దించినందుకు మీకు అందరికీ నా కృతజ్ఞత తెలుపుకుంటున్నాను. ఇది నాకు ఎంతో ఉత్సాహకరముగ నున్నది. మీలో చాలామందికంటే నేను చాలా చిన్న వయస్సు గలదానను. మీ అధ్వర్యయముక్రింద నేను ఈ ఉపాధ్యక్షు పదవికి సంబంధించి నావిధులను నేను సక్రమంగా నడిపించగలుగుతానని నాఆశాభావం. మీ ఆశీర్వాదములన్నీ నాకు ఎంతో బలము, ఉత్సాహము చేకూర్చుతున్నవి. ఇంతవరకు గౌ. సభ్యులు, మంత్రులతో సహా చాలామంది నన్ను గురించి మాట్లాడారు. వారు నా ఎన్నికను గురించి హర్షిస్తూ, అభినందించారు. వారి అభినందనలు, మీ ఆశీర్వాదములు నాకు ఉత్సాహము, బలమునిచ్చి ఉపాధ్యక్షు పదవికి ఉంటున్న గురుతరబాధ్యతలను నేను శక్తివంతముగ నెరవేర్చగలనని నేను విశ్వసిస్తున్నాను. నేను బాధ్యతతో నెరవేర్చవలసిన విధులను నేను క్రమ బద్ధముగ నెరవేర్చుటకు మీరు అందుకు నాకు చేయూతనిచ్చి, నాకు తోడుగా సహాయపడుతారని ఆశిస్తున్నాను. మొట్టమొదట కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ మీటింగులోనే నా పేరు ఉపాధ్యక్షు పదవికి ప్రతిపాదించారు. సభ్యులందరూ ఆమోదించి బలపరచారు. అక్కడ పోటీలేకుండా ఎన్నిక అయ్యాను. తిరిగి ఇక్కడ సభలో అన్నిపార్టీలవారు కూడ ఆమోదించి ఎన్నుకున్నారు. అందుకు

నాకు చాలా సంతోషముగ నున్నది. నేను చిన్న వయస్సుగల స్త్రీని. ఐనప్పటికినీ మీ అభినందనలన్నీ నేను నాకు ఆశీర్వాదములుగ స్వీకరించుచున్నాను. మీ అందరి సహాయముతో నేను నా బాధ్యతలను సక్రమముగ నెరవేర్చగలనని మీ కందరికీ అభయమిస్తూ నేను ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

మిష్టర్ స్పీకర్ : ఇప్పుడు తామందరు ఈమెను డిప్యూటీ స్పీకరుగా ఎన్నుకొన్నందుకు అభినందించారు. ఆమె తగినవిధంగా జవాబు చెప్పారు. డిప్యూటీ స్పీకర్ అనేది ముఖ్యమైనపని. ఎందువల్లనంటే స్పీకర్ లేనప్పుడు అంతా ఆమె చేయవలెను. స్పీకరు ఎంతో డిప్యూటీస్పీకర్ కూడా అంతే. డిప్యూటీస్పీకర్ ఎప్పుడూ House లో ఉంటే కావలసినన్ని అవకాశాలు వస్తూ ఉంటాయి. స్పీకరుకు ఎంతబాధ్యత ఉన్నదో డిప్యూటీ స్పీకరుకు కూడా అంతే బాధ్యత ఉన్నది. ఇప్పుడు హరిజన కుటుంబానికి చెందినటువంటివారిని, అందులోను స్త్రీ, విద్యావతి అయినటువంటివారిని మీరందరు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అది మన ఆంధ్రదేశానికి చాలా గౌరవమైనటువంటి సంగతి. మన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో అందరు, అన్నిపార్టీలవారు సహకారం నల్పుతూ మనం చాలా శాంతియుతంగా, అభివృద్ధికరంగా, చక్కగా పోతున్నాము అనే టటువంటి ఒక tradition, ఒక convention మనకు ఇక్కడ ఏర్పడి ఉన్నది. ఒకటేమో stable government, రెండవది peaceful Legislature. అందువల్ల మనము అన్నివిషయాలలో బాగా మంచిపేరుతో ఉన్నాము. తప్పకుండా ఆపేరును ఆమె నిలబెట్టుతుందని నాకు నమ్మకం ఉన్నది. ముఖ్యంగా ఇక్కడ తెలంగాణా regional minority ఉన్నది. అట్లాగే communal minority, political minority ఉన్నాయి. వీళ్ళందరి హక్కులను రక్షించవలసిన బాధ్యత స్పీకరుయందు ఉన్నది. అందులో ఏమీ సందేహములేదు. కాబట్టి అటువంటివన్నీ ఆమె చేస్తుంది. ఆమె అన్నివిషయాలలో కూడా యోగ్యురాలు, విద్యావంతురాలు. ఇదివరకంటే కూడా చాలా చురుకుగా పనిచేస్తున్నదని తెలుసుకోడానికి చాలా సంతోషిస్తున్నాను. మీ అందరితో పాటు నేను కూడ నా హృదయపూర్వకమైన అభినందనలు, ఆశీర్వచనములు ఆమెకు ఇస్తున్నాను. తక్కిన procedure అదంతాకూడా పుస్తకాలు చదవడం వల్లను, అనుభవంవల్లను తెలుసుకొని చేస్తుంది. కనుక అదంతా సక్రమంగా జరుగుతుందని విశ్వసిస్తూ ఈపూట ఈ సభను చాలించి, రేపు మళ్ళీ 8-30 గంటలకు సమావేశమవుదామని ప్రకటిస్తున్నాను.

*The House then adjourned till Half Past Eight of the clock on Wednesday, the 16th March, 1960.*